

సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com


visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 21 ఆగస్టు 2017 | విజయవాడ

సంపుటి 10 | సంచిక 292

| పేజీలు 12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష రుతువు, శ్రావణ మాసం, బహుళ, తిథి : అమావాస్య రా. 12.17, నక్షత్రం : ఆశ్లేష సా. 4.57, వర్జ్యం ఉ. 6.15 నుంచి 7.47 వరకు, తిరిగి తె. 4.35 నుంచి రాహుకాలం: ఉ. 7.30 నుంచి 9.00 వరకు; దుర్ముహూర్తం: మ. 12.37 నుంచి 1.22 వరకు, తిరిగి మ.3.04 నుంచి 3.55 వరకు సూర్యోదయం: ఉ. 6.04 గం; సూర్యాస్తమయం: సా. 6.35 గం.



లంకపై విజయంతో బోణి

- క్రికెట్ చరిత్రలో మిగిలిన బాల్స్ పరంగా భారత్ రికార్డు
- 30 ఓవర్లలోపే 200కు పైగా పరుగుల ఛేదన
- ఐదు మ్యాచ్‌ల సీరీస్‌లో తొలి మ్యాచ్‌లోనే ఘన విజయం
- తొలుత బ్యాటింగ్ చేసి 216 పరుగులకే ఆలౌటైన లంకేయులు
- 50 ఓవర్లు పూర్తిగా ఆడలేకపోయిన జట్టు
- ఆపై దంబుల్లా మైదానంలో తేలిపోయిన లంక బౌలింగ్
- చెలరేగిన శిఖర్ ధావన్
- 9 వికెట్ల తేడాతో గెలుపు
- లంకపై 1-0 ఆధిక్యం
- మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ శిఖర్ ధావన్

మిగతా 6లో



నంద్యాల ఉప ఎన్నికలు

నేటితో మైకులు మూగ

- నేటి సాయంత్రంతో హోరా హోరీ ప్రచారానికి తెర
- మాటల తూటాలకు ఫుల్‌స్టాప్
- 23న నంద్యాల ఉప ఎన్నిక
- ఇక ఓటరు తీర్పుపైనే పార్టీల ఆశలు
- సాయంత్రం 5 తరువాత బయటి వారు ఉండేందుకు వీలులేదు
- ఎవరైనా పట్టుబడితే కఠిన చర్యలు
- మద్యం షాపులు బంద్
- నియోజకవర్గమంతా 144 సెక్షన్ : ఈసీ

6 లో

మండలి చైర్మన్ పదవి ముస్లింలకే

- ఆత్మీయ సమ్మేళనంలో సీఎం చంద్రబాబు హామీ
- ముస్లింల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- అధిక బడ్జెట్ మేమే కేటాయించాం
- మిమ్మల్ని విద్యా, ఆర్థిక, రాజకీయ రంగాలలో పైకి
- తీసుకొస్తా-ముస్లిం మత పెద్దలతో సీఎం



నంద్యాల, మేజర్‌న్యూస్: శాసన మండలి చైర్మన్ పదవిని ముస్లింలకు కేటాయిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా రెండో రోజైన ఆదివారం ఆయన నంద్యాలలో ఓ ఫంక్షన్‌హాల్‌లో ముస్లిం మత పెద్దలతో సమావేశం అయ్యారు. ముస్లింల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లింలను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు. ముస్లింల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అభివృద్ధి పనులు చేసేవారికి ప్రజలు సహకరిస్తున్నారని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. కులం, మతం పేరుతో కుట్రలు పన్నాలని చూస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. ముస్లింలను అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని, బడ్జెట్‌లో ముస్లింలకు అధిక నిధులు కేటాయించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ముస్లింలను విద్య, ఆర్థిక, రాజకీయ రంగాల్లో పైకి తీసుకొచ్చే బాధ్యత తననని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. నంద్యాలలో శిల్పా మోహన్‌రెడ్డి కుటుంబం అనేక అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. పేదలపై అరాచకాలకు పాల్పడేవారిని తమ ప్రభుత్వం వదిలి పెట్టదని హెచ్చరించారు. కొందరు పేదవాళ్ల భూములు కాజేసి ఇబ్బందిపెడుతున్నారని తన దృష్టికి వచ్చిందని తెలిపారు. కులం, మతం పేరుతో వేధించాలని చూస్తే వూరుకునేది లేదన్నారు. రాజకీయాల్లో ఉన్నవారు పేద వాళ్లకు అండగా ఉండాల్సింది పోయి అరాచకాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. మైనారిటీల్లో పేదరికాన్ని పారద్రోలేందుకు తాను కృత నిశ్చయంతో ఉన్నానని తెలిపారు. నియోజకవర్గంలోని ముస్లింలంతా తన వెంటే ఉన్నారన్న విషయం తనకు తెలుసునని, ప్రతి ఒక్క సమస్యనూ పరిష్కరిస్తానని, ఏ వర్గాన్నీ వదులుకోబోనని ఈ సందర్భంగా చంద్రబాబు వ్యాఖ్యానించారు. తవ్వేకొద్దీ వైసీపీ నేతల అక్రమాలు వెలుగు

మిగతా 6లో



పళని స్వామి, పన్నీర్ సెల్వం

ఇక విలీనం

- చర్చలు పూర్తయ్యాయి
- మీడియాకు వెల్లడించిన పన్నీర్ సెల్వం
- మంగళవారం నాడు చెన్నైకి రానున్న బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా
- ఈలోగానే విలీన ప్రకటన వెలువడే అవకాశం
- ఇప్పటికే తన డిమాండ్లను నెరవేర్చుకున్న పన్నీర్ సెల్వం
- పార్టీకి నేతృత్వం, ఉప ముఖ్యమంత్రి పదవులకు పన్నీర్ ఓకే
- సీఎంగా కొనసాగనున్న పళనిస్వామి
- పార్టీలో ఆధిపత్యం కోసం శత్రుసంహార దీక్ష ప్రారంభించిన టీటీకే దినకరన్
- వేగంగా మారుతున్న తమిళ రాజకీయాలు
- సర్వత్ర ఆసక్తి

6 లో



రూ. 4 కోట్ల విలువైన

సిగరెట్ల దోపిడీ

- హైదరాబాద్‌లో కలకలం
- ఏపీకి వెళుతున్న సిగరెట్ల లోడ్
- డ్రైవర్‌ను కొట్టి ట్రక్‌ను ఎత్తుకెళ్లిన దుండగులు
- ఆపై సరుకు తీసుకుని లారీ వదిలి పరారీ

6 లో



ఎన్ఐఏ పేరు చెబితే ఉగ్రవాదులకు వణుకు

- కాశ్మీర్‌లో రాళ్లు రువ్వే ఘటనలు తగ్గాయి
- అది జాతీయ దర్యాప్తు సంస్థ పుణ్యమే
- నక్సలిజం, ఉగ్రవాదం తగ్గుముఖం
- నక్సలిజం 35-40 శాతం తగ్గింది
- నగదు అందించే మూలాలను అరికట్టాలి: రాజ్‌నాథ్

వివరాలు 6లో

కృష్ణమ్మ వెలవెల

గోదావరి గలగల





- నిండుకుండల్లా ఉత్తర తెలంగాణ సాగు ప్రాజెక్టులు
- శ్రీరాంసాగర్, నిజాంసాగర్‌కు కొనసాగుతున్న వరద ఉద్ధృతి
- పొచ్చెర, కుంటాల జలపాతాలకు పెరిగిన నీటి ప్రవాహం
- పోచారం, కల్యాణి, కౌలాస్ ప్రాజెక్టులకు కొనసాగుతున్న ఇన్‌ఫ్లో
- ఆల్‌మట్టిలో జలకళ
- చుక్కనీరు లేని కృష్ణానది

హైదరాబాద్, ప్రధానప్రతినిధి: రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఉత్తర తెలంగాణ లోని సాగునీటి ప్రాజెక్టులన్నీ నిండు కుండను తలపిస్తున్నాయి. అయితే దక్షిణ తెలంగాణాలోని కృష్ణానదిలో చుక్కనీరు కూడా రాలేదు. దీంతో శ్రీశైలం, సాగర్‌లో నీటిమట్టం ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. కర్నాటకలోని ఆల్‌మట్టి ప్రాజెక్టు సైతం నిండు కుండలా మారింది. గత మూడు రోజులుగా దక్షిణ తెలంగాణాపై వరుణ దేవుడు మోహం చాటేశారు. దీంతో చెర్వులు, కుంటలు, ప్రాజెక్టులు వెలవెలబోతున్నాయి. ఉత్తర తెలంగాణాపై వరుణదేవుడు కరుణించడంతో పొచ్చెర, కుంటాల జలపాతాలకు నీటి ప్రవాహం పెరిగింది. స్వర్ణ ప్రాజెక్టులోకి భారీ వరద నీరు వచ్చి చేరుతోంది. గడ్డెన్న వాగు ప్రాజెక్టుకు వరద నీరు క్రమేపీ పెరుగుతున్నది. శ్రీరాం సాగర్, నిజాం సాగర్ ప్రాజెక్టుల్లోకి వరద నీరు భారీగా వచ్చి చేరుతున్నది. నిజాం సాగర్ లోకి 2974 క్యూసెక్కుల వరద నీరు చేరింది. నిజాం సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 1405 అడుగులు కాగా, ప్రస్తుత నీటి మట్టం 1381 అడుగులుగా

మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

మీ ఓటే బ్రహ్మాస్త్రం



- బాబు మోసపూరిత పాలనకు వ్యతిరేకంగా ఓటు వేద్దాం
- నంద్యాల ఓటర్లకు జగన్ పిలుపు
- బెల్టు షాపులు రద్దు కాకపోగా ఇంటికి మద్యం తెచ్చిఇచ్చే పరిస్థితి దాపురించింది
- బాబు ఒక్క హామీ నెరవేర్చలేదు...కానీ దివంగత నేత వై.ఎస్.పేదలను డాక్టర్లు, ఇంజనీర్లుగా తయారు చేశారు
- నేడు పేదోడికి వైద్యమే కరువైంది
- వై.ఎస్. తన పాలనలో కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు ఉచితం చేశారు
- నంద్యాల రోడ్‌షోలో టీడీపీ సర్కార్‌పై జగన్ ధ్వజం

నంద్యాల, మేజర్‌న్యూస్: మూడున్నరేళ్ల చంద్రబాబునాయుడు అవినీతి, మోసపూరితమైన పాలనకు వ్యతిరేకంగా నంద్యాల ఉప ఎన్నికలో ఓటు వేద్దామని ఓటర్లకు పిలుపునిచ్చారు. "నంద్యాలలో ఉప ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఎవరో ఒక వ్యక్తిని ఎమ్మెల్యే చేసుకోవడానికో ఈ ఉప ఎన్నిక జరగడం లేదు. మూడున్నరేళ్ల చంద్రబాబు పరిపాలనపై ఇవాళ ఉప ఎన్నిక జరుగుతోంది. చంద్రబాబు ప్రజలకు చేసిన మోసాలకు వ్యతిరేకంగా ఇవాళ మనం ఓటువేద్దాం. చంద్రబాబు పరిపాలనలోని అవినీతికి వ్యతిరేకంగా ఇవాళ ఓటు వేద్దాం' అని ఆయన పేర్కొన్నారు. నంద్యాలలో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్ జగన్ ఆదివారం సాయంత్రం పట్టణంలోని వైఎస్ఆర్ నగర్‌లో నిర్వహించిన రోడ్‌షోలో ప్రసంగించారు. జోరు వర్షంలోనూ కొనసాగిన ఈ రోడ్‌షోకు పెద్ద ఎత్తున జనం తరలిరావడం

మిగతా 6లో

అంతే ఇంతే!



కొన్నాళ్లపాటు తెలుగు రాష్ట్రాల మధ్య నీటి తగాదాలు ఉండావు సార్



తీవ్ర ఆందోళనలో బడుగులు

- సంక్షేమాన్ని విస్మరిస్తోందని ప్రభుత్వంపై ఆగ్రహం
- గత 2 ఏళ్లుగా బీసీ కార్పొరేషన్‌కు నిధులు విడుదల చేయని సర్కార్
- వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్
- 12 ఫెడరేషన్లలో రజక, నాయీ ఫెడరేషన్లకు రూ. 500 కోట్లు
- విశ్వకర్మ, వడ్డెర్లకు రూ.200కోట్ల చొప్పున విడుదల చేస్తామని ప్రకటన
- మిగిలిన 8 ఫెడరేషన్లను పట్టించుకోని ప్రభుత్వం
- ఎంబీసీలకు రూ.1000 కోట్లు కేటాయించినా... స్పష్టత లేని వైనం ఫెడరేషన్లను ఎత్తివేస్తే ఖబడ్దార్
- హెచ్చరిస్తున్న బలహీన వర్గాల సంఘాలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: తెలంగాణ ప్రభుత్వం తమ సామాజిక వర్గం సంక్షేమాన్ని విస్మరిస్తోందని బడుగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత 2ఏళ్లుగా బీసీ కార్పొరేషన్‌కు బడ్జెట్‌లో నిధులు కేటాయించినా, ఒక్క పైసా విడుదల చేయకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఎస్సీ, మైనారిటీ కార్పొరేషన్లకు కేటాయించిన నిధులను వెంటనే విడుదల చేసిన ప్రభుత్వం... తమ సామాజిక వర్గానికి కేటాయించిన నిధులను విడుదల చేయడంలో ఎందుకు వివక్షత చూపుతోందని పాలకులపై మండిపడుతున్నారు. రాష్ట్రంలో బీసీ ఫెడరేషన్లను ఎత్తివేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ర్యాగ కృష్ణయ్య ఆరోపిస్తున్నారు. 12 బీసీ ఫెడరేషన్లలో కేవలం రజక, నాయీ ఫెడరేషన్లకు రూ.500 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. ఆయా సామాజిక వర్గాల అభ్యున్నతికి ఖర్చుచేయనున్నట్లు ప్రభుత్వం ఇటీవల రజక, నాయీ కుల సంఘాలతో సమీక్షలు సైతం నిర్వహించింది. ఈ నేపథ్యంలో విశ్వబ్రాహ్మణ, వడ్డెర ఫెడరేషన్లకు రూ.200కోట్ల చొప్పున కేటాయించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఆచరణలో మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. గత బడ్జెట్‌లో ఎంబీసీలకు ప్రభుత్వం రూ.1000 కోట్లు కేటాయించింది. ఎంబీసీ చైర్మన్‌ను సైతం ప్రకటించింది. కానీ ఇంత వరకు ఆ నిధులు ఏ ఏ సామాజిక వర్గాలకు ఎంత..? ఎంత..? కేటాయించే దానిపై స్పష్టత లేదని తెలిపారు. దీంతో మిగిలిన ఎనిమిది ఫెడరేషన్లతో పాటు అత్యంత వెనుకబడిన కులాల వర్గాలు ఆందోళన చెందుతున్నారు. గత ప్రభుత్వాలు బీసీ కార్పొరేషన్ ద్వారా లబ్దిదారులకు 50శాతం సబ్సిడీతో రుణాలను అందించేవి. టీఆర్ఎస్ ప్రభుత్వం ఆ సబ్సిడీని

మిగతా 6లో

రెడ్డి హాస్టల్ కోసం రూ. 10 కోట్లు, పదెకరాల భూమి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: రెడ్డి హాస్టల్ నిర్మాణం కోసం రూ.10 కోట్ల నిధులు, పదెకరాల భూమిని సీఎం కేసీఆర్ కేటాయించినట్లు రాష్ట్ర హోం మంత్రి నాయిని నర్సింహా రెడ్డి చెప్పారు. బుద్వేల్, రాజేంద్రనగర్‌లో రెడ్డి హాస్టల్ ఇతర భవనాల నిర్మాణాల కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, మహేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నాయిని మాట్లాడుతూ ... రెడ్డి హాస్టల్ నిర్మాణానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. రెడ్డి హాస్టల్‌కు అబిడ్స్ లో స్థలం సరిపోవడం లేదని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకపోయిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రెడ్డి హాస్టల్ నూతన భవన నిర్మాణానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేస్తారని తెలిపారు. రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి హాస్టల్ నిర్మాణానికి రంగారెడ్డి జిల్లాలో స్థలం కేటాయించడం సంతోషకరం అన్నారు. రెడ్డిలతో పాటు ఇతర కులాల అభ్యున్నతికి రెడ్డి హాస్టల్ ఉపయోగపడనుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల విద్యాభివృద్ధికి వెంకట్రామి రెడ్డి కృషి చేశారని తెలిపారు. అన్ని కులాలకు వసతులు ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలు ఆగస్టు 22న ప్రారంభం కానున్నట్లు తెలిపారు. వెంకట్రామి రెడ్డి గొప్ప సంఘ సంస్కర్త అని ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. వెంకట్రామి రెడ్డి సమాజం మార్పు కోసం చేసిన కృషి మరువలేవమని, ఆయన ఆశయ సాధన కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, తీగల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

'శుక్రవారాన్ని కోర్టు వారంగా మార్చుకున్నాడు'

కాకినాడ, మేజర్‌న్యూస్: చంద్రబాబు సోమవారాన్ని పోలవారంగా మారిస్తే జగన్ ప్రతి శుక్రవారాన్ని కోర్టు వారంగా మార్చుకున్నాడని టీడీపీ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి ఎద్దేవా చేశాడు. కాకినాడలో జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల గురించి ఆయన మీడియాతో మాట్లాడారు. కాకినాడలో అభివృద్ధి జరగలేదని విజయసాయి, ధర్మాన ప్రసాదరావు విమర్శించడం విడ్డూరమని ఆయన అన్నారు. కాకినాడలో గత మూడేళ్ళలో రూ. 1200 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు.

ఇరిగేషన్ శాఖలో హై అలర్ట్

- నిరంతరం అప్రమత్తం
- చెరువులకు గండ్లు పడకుండా చర్యలు
- గండ్లు పడిన చోట యుద్ధప్రాతిపదికన మరమ్మతులు
- ఇంజనీర్లు ఫీల్డ్ లోనే ఉండాలి
- హెడ్ క్వార్టర్స్‌లో లేని వారిపై చర్యలు
- రెవెన్యూ శాఖతో సమన్వయం
- మంత్రి హరీష్ రావు ఆదేశం

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఇరిగేషన్ శాఖను మంత్రి హరీశ్‌రావు అప్రమత్తం చేశారు. ఇంజనీర్లు, అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మంత్రి హరీష్ రావు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ప్రాజెక్టులపై పరిస్థితిని ఎప్పటికప్పుడు ఆన్ లైన్లో, వాట్స్ అప్ లో సమీక్షిస్తున్నారు. మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ విభాగాల సి.ఇ లకు పలు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. అత్యవసర పరిస్థితులను దృాష్టిలో పెట్టుకొని ఇరిగేషన్ శాఖ యంత్రాంగం అప్రమత్తంగా వుండాలని మంత్రి అన్నారు. జిల్లాల లో వర్షాలు కురుస్తున్నందున చెరువులు తెగిపోయే ప్రమాదం వుందని ఆ జిల్లాల సిఇలు, ఎస్.ఇలను అప్రమత్తం చేశారు. ఇంజనీర్లంతా వారి హెడ్ క్వార్టర్లోనే ఉండాలని అన్నారు. ప్రతి గంటకు వర్షపాతం నమోదు చేయాలని మంత్రి ఆదేశించారు. భారీ వర్షలకు చెరువులు, తూములు తెగిపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. సిమెంటు సంచులు, ఇసుక బస్తాలు నిల్వ ఉంచుకోవాలని అన్ని ఇరిగేషన్ సబ్ డివిజన్లను మంత్రి హరీష్ రావు ఆదేశించారు. భారీ వర్షాలు, వరదల వల్ల ముంపునకు గుర య్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని అధికార యంత్రాంగాన్ని కోరారు. చెరువులు , రిజర్వాయర్లలో ఏ మేరకు నీళ్ళు చేరాయో వాటిని నమోదు చేసి జిల్లా అధికారులకు వెంటనే పంపించాలని మంత్రి కోరారు.

భారీ వర్షాలకు కొన్ని చోట్ల చెరువులు పొంగిపొర్లనున్నందున చెరువుల రక్షణ చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని మంత్రి హరీష్ రావు కోరారు. కిందిస్థాయి నుంచి సి.ఇ వరకు అప్రమత్తంగా ఉండి పరిస్థితిని నిరంతరం సమీక్షించాలని కోరారు. రెవిన్యూ సిబ్బందితో సమన్వయంతో పని చేసుకొని భారీ వర్షాల సమయంలో సమయంలో చెరువులను కాపాడుకోవాలని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగినా క్షమించేది లేదని మంత్రి అన్నారు. పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తు అత్యవసర పరిస్థితులు తలెత్తగానే జిల్లా కలెక్టర్లకు, ఉన్నతస్థాయి రెవిన్యూ అధికారులకు సమాచారమందించాలని



మంత్రి హరీష్ రావు ఇంజనీర్లను కోరారు. అలసత్వాన్ని సహించబోనన్నారు. ఒకవేళ ముంపు పరిస్థితి తలెత్తితే ఆయా ప్రాంతాలలో రెవిన్యూ యంత్రాంగంతో కలిసి సహాయక చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

పేద పిల్లలందరికీ అండగా ఉంటా : ఈటల



కరీంనగర్ : చదువుకునే పేద పిల్లలందరికీ అండగా ఉంటానని మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో ఉత్తీర్ణత శాతం పెరగటం సంతోషంగా ఉందని మంత్రి ఈటల అన్నారు. జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో ఈ విషయమై మంత్రి ఈటల మాట్లాడుతూ పదోతరగతిలో 10 పాయింట్స్ సాధించి నవారు 16 మంది ఉన్నారన్నారు. మెరిట్ సాధించిన విద్యార్థులకు మంత్రి ఈటల శుభా కాంక్షలు తెలియజేశారు. మెరిట్ సాధించేందుకు తోడ్పడిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బడి బాగు కోసం ఒక్కో నియోజకవర్గానికి రూ.5 కోట్ల నిధులిచ్చినట్లు మంత్రి ఈటల వెల్లడించారు. రూ.3 కోట్లతో ఒక్కో స్కూల్ కట్టిస్తున్నామన్నారు. కమలాపూర్ స్కూల్‌కు రూ.18 లక్షలతో సొంతంగా బస్‌ను కొనిచ్చామని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అన్ని స్కూళ్లకు బెంచీలు అందిస్తున్నట్లు చెప్పారు. రెసిడెన్షియల్ స్కూళ్లు ఎన్ని వచ్చినా ప్రభుత్వ పాఠశాలలు యథావిధిగా ఉంటాయన్నారు. విద్యార్థులు కేవలం నౌకరి కోసమే కాకుండా సమాజాన్ని బాగు చేయడానికి చదవాలని సూచించారు. గతంలో సోషల్ వెల్ఫేర్ స్కూళ్లలో పడిన ఇబ్బందులు అనుభవం నుంచి వచ్చిందే సన్నబియ్యం పథకమని ఈటల స్పష్టం చేశారు.

సాగునీటి ప్రాజెక్టులడ్డుకునేందుకు కాంగ్రెస్ కుట్రలు : ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ నీచబుద్ధితో ప్రాజెక్టులను అడ్డుకునేందుకు కుట్ర చేస్తోందని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కర్నెప్రభాకర్ విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకునేందుకు పర్యావరణ కార్యదర్శి అజయ్ నారాయణ్‌కు కాంగ్రెస్ సీనియర్ నేత మర్రి శశిధర్‌రెడ్డి ఫిర్యాదు చేయడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. 22న కాళేశ్వరంపై ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకునేందుకు కుట్ర జరుగుతోందన్నారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఉక్కు సంకల్పంతో రాష్ట్రంలోని ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ఆయన అన్నారు. కోటి ఎకరాల మాగణంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పమని కర్నె ప్రభాకర్ తెలిపారు. కాంగ్రెస్ నేతల తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని, సాగునీటి ప్రాజెక్టులను అడ్డుకుంటున్న కాంగ్రెస్ నేతలపై రాష్ట్ర ప్రజలే తిరగబడతారని చెప్పారు. కోటి ఎకరాలకు సాగు నీరిచ్చే లక్ష్యంతోనే ప్రాజెక్టుల రీడిజైనింగ్ చేయడం జరిగిందని కర్నె ప్రభాకర్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

సీఎం రారు... మంత్రులు కనిపించరు!

- నెలలతరబడి సచివాలయానికి డుమ్మా
- సెక్రటేరియట్‌లో కనిపించేది గ్రేటర్ మంత్రులే
- నియోజకవర్గాల్లోనే తిష్ట వేస్తున్న అమాత్యులు
- మంత్రుల తీరుతో సచివాలయాకి తగ్గిన సందర్శకుల తాకిడి

వస్తుండగా, మంత్రివర్గంలోని ఓ కీలక మంత్రి గత మూడు నెలల నుంచి సచివాలయంలో అడుగే పెట్టలేదని తెలుస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రులు మాత్రమే ప్రతిరోజూ సెక్రటేరియట్‌లో కనిపిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, తలసాని శ్రీనివాసయాదవ్ విధిగా సచివాలయానికొచ్చి, ప్రజల్ని కలుసుకుంటున్నారు.



హైదరాబాద్,మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి కేసీఆర్‌ని ఆయన మంత్రివర్గ సహచరులు అనుసరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనకు కేంద్రమైన, సచివాలయానికి ముఖ్యమంత్రి వచ్చి 500 రోజులకుపైచిలుకుగానే అయింది. ముఖ్యమంత్రే సచివాలయానికి రావడం లేదని, తామెందుకు రావాలని భావిస్తున్నారో ఏమోకానీ చాలమంది మంత్రులు కూడా సెక్రటేరియట్‌వైపు కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర మంత్రివర్గంలోని మంత్రులంతా నిత్యం సచివాలయానికొచ్చి, పాలనాపరమైన విధులను నిర్వహించడంతోపాటు ప్రజల నుంచి వచ్చే విజ్ఞప్తులను స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సి ఉండగా, కొంతమంది మంత్రులు పూర్తిగా దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో 17 మంది మంత్రులుండగా, సగానికి పైగా మంత్రులు ఎప్పుడో ఒకసారి మాత్రమే సచివాలయానికి ఇతర మంత్రులంతా ఎక్కువగా సొంత నియోజకవర్గాల్లోనే ఉంటున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తరచూ సర్వేలు చేయిస్తూ, గెలుపోటములపై హెచ్చరికలు చేస్తుండడం వల్లే వారు నియోజకవర్గాలకు పరిమితమవు తున్నారని, అందుకే సచివాలయానికి రావడం లేదని తెలుస్తోంది. మంత్రులే సెక్రటేరియట్‌కు దూరంగా ఉంటుండడంతో వార్ని కలుసుకు నేందుకు వచ్చే సందర్శలకు తాకిడి తగ్గి పోయింది. కేవలం గ్రేటర్ హైదరాబాద్ పరిధి లోని 24 నియోజకవర్గాలకు చెందిన సందర్శ కులు మాత్రమే సచివాలయంలో అధికంగా కనిపిస్తున్నారు. ఇతర జిల్లాలకు చెందిన వారు తమ జిల్లా మంత్రిని జిల్లా హెడ్ క్వార్టర్‌లోనో ఆయన సొంత నియోజకవర్గానికో వెళ్లి కలుసు కుని తమ సమస్యలను విన్నవించుకుని పరిష్క రించాల్సిందిగా కోరుతున్నారు. దీంతో సెక్రటేరి యట్‌కు గతంలో మాదిరిగా పెద్దగా ప్రాధాన్యత లేకుండాపోయింది.

మీ తీర్పుతో ప్రతిపక్షానికి దిమ్మతిరగాలి

- నంద్యాల అభివృద్ధి బాధ్యత నాది... నాకు అండగా ఉండే బాధ్యత మీరు తీసుకోండి
- రోడ్‌షోలో నంద్యాల ఓటర్లకు చంద్రబాబు పిలుపు
- త్వరలో యువతకు నిరుద్యోగ భృతి
- నంద్యాలను సీడ్ కేంద్రంగా మార్చుతాం
- నా రాజకీయ అనుభవం అంతా వయస్సు లేదు జగన్‌కు
- నన్నే కాల్చుతా... ఉరితీస్తా అంటాడు.... ఇది ప్రజలు గమనించాలి



నంద్యాల, మేజర్‌న్యూస్: ఉప ఎన్నికల్లో మీ తీర్పుతో ప్రతిపక్షానికి దిమ్మతిరిగేలా చేయాలని నంద్యాల ఓటర్లకు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఈ నెల 23న నంద్యాలకు పవిత్రమైన రోజు అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా ప్రతిఒక్కరూ ఉదయం 7 గంటల వరకే పోలింగ్ కేంద్రాలకు చేరుకొని మధ్యాహ్నం వరకే తమ ఓటుహక్కును వినియోగించుకొని దేశమంతా ఆశ్చర్యపోయేలా చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు తమ ఓటు ద్వారా ప్రతిపక్షానికి దిమ్మతిరిగేలా తీర్పు ఇవ్వాలని కోరారు. నెలల్లో నిరుద్యోగ భృతికి శ్రీకారం చుట్టి యువతకు చేయూతగా నిలుస్తానని వెల్లడించారు. ఈ రోజు ముఖ్యమంత్రి నంద్యాలలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు నంద్యాల గెలుపు. ఈ గెలుపు నాకు శక్తినిస్తుంది. అవసరమైతే అప్పుడు పదిసార్లు వచ్చి అనుకున్న విధంగా సుందర నంద్యాలను అభివృద్ధి చేస్తానని ఆయన వెల్లడించారు. ఎక్కడాలేని విధంగా మోడల్ నియోజకవర్గంగా తయారుచేస్తా. కోచింగ్ సెంటర్లకు కేంద్రంగా ఉన్న నంద్యాలలో ఎక్కడకు వెళ్లినా యువత వీరోచితంగా ముందుకొస్తున్నారన్నారు. నంద్యాలను సీడ్ క్యాపిటల్‌గా తయారుచేసేందుకు అమెరికా యూనివర్సిటీతో కలిసి పనిచేస్తున్నామన్నారు. ప్రపంచానికి విత్తనాలను ఎగుమతి చేసే ప్రాంతంగా నంద్యాలను తీర్చిదిద్దుతాం అని హామీ ఇచ్చారు. హీరో, కియా మోటర్ కంపెనీలు రాయలసీమకు వచ్చాయన్నారు. మూడేళ్ల తమ ప్రభుత్వ పాలనలో అవినీతిని నియంత్రించామని పేర్కొన్నారు.

ఇప్పటివరకు నేను ఇచ్చిన హామీలన్నీ ఒకదాని తర్వాత మరికొటి చేసే బాధ్యత నాది అని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రతి హామీని అమలుచేస్తామని స్పష్టంచేశారు. ఈ ఉప ఎన్నికల్లో తమ పార్టీని 50 వేల మెజార్టీతో గెలిపిస్తారని ఆశిస్తున్నానన్నారు. అలాగైతే ఇంటికొక ఏజెంట్ తయారు కావాలని. రాబోయే నాలుగు రోజులు ప్రతి ఇంటిలో ఒక టీడీపీ కార్యకర్త కావాలన్నారు. నంద్యాల అభివృద్ధిచేసే బాధ్యత నాది. నాకు అండగా నిలబడే బాధ్యత మీరు తీసుకోండి అని సీఎం చంద్రబాబు అన్నారు వైసీపీ నేతల అరాచకాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయన్నారు. చట్టవ్యతిరేక పనులు చేసేవారిని వదలబోమని సీఎం స్పష్టం చేశారు. నా రాజకీయ అనుభవమంత లేదు జగన్ వయసు ఆయనకు నేను భయపడటమా అని వ్యాఖ్యానించారు. సీఎంను పట్టుకొని జగన్ కాలుస్తాను ఉరేస్తానంటున్నారని ఉన్మాదిలా ఆయన చేస్తున్న వ్యాఖ్యలను ప్రజలు గమనించాలన్నారు. అభివృద్ధి చేసే వారినే ప్రజలు ఆదరిస్తారని, ఫ్యాక్షన్ రాజకీయాలు చేసేవారిని రాజకీయంగా సమాధి చేయాలని నంద్యాల ఓటర్లకు పిలుపునిచ్చారు.

'రైతులపాలిట దేవుడు కేసీఆర్'



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పాలిట దేవుడని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రికి అరుదైన వ్యవసాయ నాయకత్వ అవార్డు రావడం అభినందనీయమన్నారు. సమైక్య రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి ఈతరహా గౌరవం దక్కలేదని మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి గుర్తు చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ కేబినెట్‌లో వ్యవసాయ మంత్రిగా ఉన్నందుకు గర్విస్తున్నానని చెప్పారు. రైతులకు ప్రభుత్వమే పెట్టుబడి సమకూర్చాలన్న ఆలోచన, దేశంలోని ఏ ముఖ్యమంత్రికి రాలేదన్న పోచారం, వచ్చే ఏడాది నుంచి రైతులకు పెట్టుబడి సమకూర్చేందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు తీసుకోనుందని చెప్పారు. కాంగ్రెస్ పాలిత పంజాబ్‌లో రుణమాఫీకి తెలంగాణే ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలను ప్రజలు చీదరించుకుంటున్నారని, ఇకనైనా ప్రాజెక్టులపై కోర్టుల కెళ్ళడం మానుకోవాలని సూచించారు.

'సాంకేతిక విప్లవానికి నాంది పలికిన రాజీవ్'



హైదరాబాద్, మేజర్‌న్యూస్: దేశంలో విప్లవాత్మక మార్పులకు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ శ్రీకారం చుట్టారని టీ-పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లురవి అన్నారు. ప్రధానిగా రాజీవ్ చేపట్టిన అనేక సంస్కరణలను దేశాన్ని అభివృద్ధిపథంలో నడిపించాయన్నారు. పంచాయతీరాజ్ రాజ్యంగ సవరణ, ఓటు హక్కు, రాజకీయ రిజర్వేషన్ల ద్వారా దేశాన్ని ఏకతాటిపై తెచ్చేందుకు కృషి చేశారని మల్లు రవి అన్నారు. నేడు దేశంలో ప్రతి పౌరుడు చేతిలో సెల్ ఫోన్ పట్టుకుంటున్నా, కంప్యూటర్ ద్వారా ఆన్‌లైన్ సేవలు వినియోగించుకుంటున్నా ఇదంతా రాజీవ్ గాంధీ చేపట్టిన సాంకేతిక విప్లవం చలువ వల్లే సాధ్యమయిందన్నారు. దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన గాంధీ, నెహ్రూ కుటుంబాల ప్రాధాన్యతలను తగ్గించేందుకు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కార్ ప్రయత్నిస్తోందన్నారు. కానీ దేశ ప్రజలకు గాంధీ, నెహ్రూల కుటుంబాలు చేసిన త్యాగాలను ఎప్పటికీ మరిచిపోరన్నారు.

విత్తన కంపెనీలకు కేసీఆర్ దాసోహం

- ఫలితమే వ్యవసాయ అవార్డు
- వ్యవసాయ అవార్డు ఒక ప్రైవేట్ కంపెనీది
- ఆ సంస్థ చైర్మన్ ఎం.జె. ఖాన్ ఓ బ్రోకర్
- రైతుకు ఏం ఒరిగిందని కేసీఆర్‌కు అవార్డు
- ప్రైవేట్ బ్రోకర్ ఇచ్చే అవార్డుకు గవర్నర్ అభినందిస్తారా ?
- స్వామినాథన్‌కు లేఖ రాస్తాం
- తెలంగాణలో పర్యటించి రైతుల పరిస్థితి చూడమంటాం
- కాంగ్రెస్ నేతలు దాసోజు శ్రవన్.. బిక్షమయ్య గౌడ్

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్‌కు వ్యవసాయ నాయకత్వ అవార్డు ఇస్తున్నట్టు భారతీయ ఆహార వ్యవసాయ మండలి ప్రకటించడం ఒక పెద్ద కుట్ర అని కాంగ్రెస్‌పార్టీ అధికారప్రతినిధి దాసోజు శ్రావణ్‌కుమార్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ మండలి ఒక కేంద్ర ప్రభుత్వ సంస్థగా భ్రమింపజేసి, ప్రజలను తప్పుదోవ పట్టించిందని దుయ్యబట్టారు. ఈ సంస్థ ఒక ప్రైవేట్ సంస్థ అని, సంస్థకు ఎం.జె ఖాన్ చైర్మన్‌గా ఉంటూ విత్తన కంపెనీల బ్రోకర్ అని ఆయన తెలిపారు. ఆదివారంనాడు గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నల్గొండ జిల్లా డీసీసీ అధ్యక్షుడు బిక్షమయ్యగౌడ్‌తో కలిసి మాట్లాడుతూ తెలంగాణను సీడ్ బోల్ గా చేస్తామనే కుట్రలో ప్రైవేట్ విత్తన కంపెనీలను దోచి పెట్టేందుకు ముఖ్యమంత్రికి అవార్డు ప్రకటించారన్నారు. ఇది పనికిరాని అవార్డు, ఇచ్చే వానికి ఇంగితం లేకున్నా.. తీసుకునే వారికి బుద్ధి ఉండాలి కదా? అని దాసోజు శ్రవన్‌మండిపడ్డారు. దున్నపోతు ఈనింది అంటే దొడ్డిలో కట్టేయమన్న చందంగా రాష్ట్ర గవర్నర్ ఒక రాజ్యంగ బద్ధమైన పదవిలో ఉండి అవార్డు గురించి తెలుసుకోకుండా ముఖ్యమంత్రిని అభినందించడాన్ని ప్రశ్నించారు. గవర్నర్‌కు నైతికత ఉంటే ఒక ప్రైవేట్ కంపెనీ ఇచ్చిన అవార్డును తెలుసుకోకుండా అభినందనలు తెలిపానని వాటిని విరమించుకుంటున్నట్టు మీడియాకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసలు తెలంగాణ ముఖ్యమంత్రికి వ్యవసాయ నాయకత్వ అవార్డు ఇవ్వడమంటే ఒక మిలినియం జోక్ అని, తెలంగాణలో వ్యవసాయం తీవ్రమైన సంక్షోభంలో ఉండి, రైతులు పెద్ద ఎత్తున ఆత్మహత్యలు చేసుకుంటుంటే, దేశంలో తెలంగాణ వ్యవసాయంలో వెనుకబడి ఉంటే, అందుకు ముఖ్యమంత్రి కేసిఆర్ తీసుకుంటున్న రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నందుకు ఈ అవార్డు ప్రకటించారా? వారు ప్రశ్నించారు.

భారతీయ ఆహార వ్యవసాయ మండలి ఒక ప్రైవేట్ సంస్థ అని, దానికి చైర్మన్ ఎం.జె ఖాన్ ఒక విత్తన కంపెనీల బ్రోకర్ అని ఆరోపించారు. తెలంగాణలో విత్తనాల కంపెనీలను దించడానికి, నకిలీ విత్తనాలతో రైతులను ముంచడానికి, జన్యు విత్తనాలను తెలంగాణలో సరఫరా చేయడానికి చేస్తున్న కుట్రలో భాగంగా ఖాన్ ఈ అవార్డు కేసీఆర్‌కు ప్రకటించారని, తెలంగాణలో కేసిఆర్ ఏదో వ్యవసాయానికి చేసిన కృషితో వచ్చింది కాదన్నారు. దేశంలోనే తెలంగాణ రైతు ఆత్మహత్యలలో నెంబర్ 2 గా ఉందని, తెలంగాణలో 3500 మంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటే ముఖ్యమంత్రి స్వంత జిల్లా సిద్దిపేట రెండో స్థానంలో ఉందని ఎద్దేవాచేశారు. ఒక రైతు కుటుంబాన్ని కూడా పరామర్శించి ప్రభుత్వ జి.ఓల ప్రకారం వారికి నషపరిహారం ఇవ్వలేదని, వేలాది రైతు కుటుంబాలు వీదిన పడ్డాయని వారు అన్నారు. కేసిఆర్ రుణమాఫీలో నాలుగు విడతలుగా విడుదల చేసిన నిధులు కేవలం వడ్డీ మాఫీగా మారిందని వారు అన్నారు.

36లక్షల పాస్‌బుక్‌లు బ్యాంకుల్లోనే

36 లక్షల మంది రైతుల పాసు పుస్తకాలు, బంగారు ఆభరణాలు ఇంకా బ్యాంకులలోనే ఉన్నాయని, కొత్తగా ఒక్క రైతుకు వ్యవసాయ రుణం అందక ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద పెట్టుబడుల కోసం అప్పులు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధరలు లేవని, రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేశారని, పత్తి పంటలు వేసుకోవద్దు, మిర్చి, కంది పంటలు వేసకుంటే మంచి గిట్టు బాటు ధరలు వస్తాయని ఇదే కేసిఆర్ చెబితే రైతులు ఆ పంటలు వేసుకున్నారని, తీరా పంటలు వచ్చాక ధరలు తీవ్రంగా పడిపోతే కనీసం రైతులకు భరోసా ఇవ్వలేదని దుయ్యబట్టారు. తెలంగాణను సీడ్ బోల్‌గా మారుస్తామని ఎన్నికల ముందు చెప్పిన కేసిఆర్ నకిలీ విత్తన కంపెనీలకు బార్లుగా తెరవడంతో నకిలీ విత్తన బోల్‌గా మార్చారని ఆరోపించారు. కేంద్రం నుంచి వచ్చిన 790 కోట్ల రూపాయల ఇన్ పుట్ సబ్సిడీ



నిధులను తన మిషన్ భగరథకు తరలించి కమీషన్లు దండుకున్నందుకు అవార్డు ఇవ్వాలా..? చత్తీస్ గడ్‌తో దీర్ఘకాల విద్యుత్ ఒప్పందాలు చేసుకొని ఎక్కువ డబ్బులకు విద్యుత్ కొనుగోలు చేసి కమీషన్లు దండుకకుంటున్నందుకా..? కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో చేపట్టిన విద్యుత్ ప్రాజెక్టుల వల్ల ఇప్పుడు ఉత్పత్తి ప్రారంభమై విద్యుత్ సరఫరా మెరుగుపడితే అది తన ఘనత అని అబద్ధపు ప్రచారం చేసుకొని రాజకీయంగా లబ్ది పొందుతున్నందుకు అవార్డు ఇవ్వాలా.. అని ప్రశ్నించారు. వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్ స్వామినాథన్ అంటే కాంగ్రెస్ పార్టీ అపారమైన గౌరవం ఉందని తెలంగాణలో ఎలాంటి వ్యవసాయం ఉందో, రైతుల పరిస్థతి ఎలా ఉందో, ప్రభుత్వానికి ఆయన చేసిన సిఫారసులు ఇక్కడ ఏమైనా అమలు అవుతున్నాయో లేదో అని తెలుసుకోవడానికి తెలంగాణకు స్వామినాథన్ రావాలని తాము కోరుతున్నామని దాసోజు తెలిపారు. ఈ అంశాలతో ఆయనకు లేఖ రాస్తున్నామన్నారు. ఆయన వచ్చి ఇక్కడ ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను, మద్దతు ధరలు అడిగిన పాపానికి గిరిజన రైతులకు బేడీలు వేసి, కోర్టుల చుట్టు తిప్పిన అంశాలను, మార్కెట్లలో ధరలు లేక వ్యవసాయ ఉత్పత్తులను దగ్దం చేసిన అంశాలను పరిశీలించిన తరువాత ఈ అవార్డు ఇస్తే బాగుంటుందని తాము కోరుతున్నామని వారు అన్నారు.

డబ్బులు పంచడంలో టీడీపీ, వైసీపీ పోటా పోటీ

నంద్యాల, మేజర్‌న్యూస్: నంద్యాల ఉప ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తెలుగుదేశం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయని కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు. నంద్యాలలో మకాం వేసిన కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలకుడు హేమాన్ష్ ను ఈ ఉదయం కలిసిన ఏపిసిసి అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి, మాజీ కేంద్ర మంత్రులు కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి, జేడీ శీలం డబ్బు పంపిణీపై ఆయనకు ఫిర్యాదు చేశారు. ఈ రెండు పార్టీల అభ్యర్థులూ పోటాపోటీగా డబ్బులను పంచుతున్నారని, ఈసీ తరపున చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నంద్యాల ఉప ఎన్నికను నిలిపివేయాలని విజ్ఞప్తి చేస్తూ, ఓ వినతిపత్రాన్ని కూడా సమర్పించారు.

చంద్రబాబుపై వైసీపీ ఫిర్యాదు

నంద్యాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబుపై ఎన్నికల సంఘానికి వైసీపీ ఫిర్యాదు చేసింది. నంద్యాల ఉప ఎన్నికలను వాయిదా వేయించేందుకు కుట్ర పన్నుతున్నారని ఈసీకి ఇచ్చిన ఫిర్యాదులో వైసీపీ నేతలు పేర్కొన్నారు. పశ్చిమగోదావరి జల్లా పాలకొల్లు నియోజకవర్గానికి చెందిన టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడుపైన కూడా ఈసీకి ఫిర్యాదు చేశారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఆయన నంద్యాల కమ్యూనిటీ హాల్‌లో ఓటర్లను ప్రలోభాలకు గురిచేశారని వైఎస్సార్ సీపీ నాయకులు ఆరోపించారు. ఇదిలావుంటే మంత్రులతో సహా నంద్యాలలో తిష్టవేసిన అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఓటర్లను ప్రలోభపెట్టేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. సీఎం చంద్రబాబు వియ్యంకుడు, టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఓటర్లను డబ్బులిస్తూ కెమెరాలకు దొరికిపోయారని గుర్తుచేశారు. ఈ వ్యవహారాన్ని కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించిన విషయాన్ని కూడా వారు ప్రస్తావించారు.



జర్నలిస్టుల కోసం 14 వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఉద్యోగులు, జర్నలిస్టులకు వైద్య సేవలం దించేందుకుగాను రాష్ట్ర వ్యాప్తంగా 14 వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్టు ఈహెచ్‌ఎస్, జేహెచ్‌ఎస్ సీఈవో డాక్టర్ పద్మ తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. స్థానికంగా వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు కోసం ఖాళీగా ఉన్న మాతా శిశు సంరక్షణ భవనాన్ని పరిశీలించారు. అనంతరం పద్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో భవనాలను పరిశీలిస్తున్నట్టు చెప్పారు. తొమ్మిది పాత జిల్లాలతోపాటు హైదరాబాద్‌లో నాలుగు, సిద్దిపేటలో ఒక వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో ఓపీ సేవలతోపాటు అన్ని వ్యాధులకు ఒకే దవాఖానలో చికిత్స అందించేలా ప్రణాళికలు చేపడుతున్నామని చెప్పారు.


జీఎస్టీ కింద 59,660 మంది దరఖాస్తు

వాణిజ్యపన్నులశాఖ ముఖ్యకార్యదర్శి సోమేష్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : జీఎస్టీ చట్టం కింద రాష్ట్రంలో కొత్తగా దాదాపు 59,660 మంది దరఖాస్తు చేసుకున్నట్టు రెవెన్యూ (వాణిజ్య పన్నులు, ఆబ్కారీ) ముఖ్య కార్యదర్శి సోమేశ్‌కుమార్ తెలిపారు. 47వేల మం ది జీఎస్టీ కింద నమోదు చేసుకున్నారని ఆయన చెప్పారు. వ్యాట్ కింద 2.16 లక్షల మంది డీలర్లు నమోదై ఉండగా, ఇప్పటికే జీఎస్టీలోకి 1,96,000 మంది మారారన్నారు. మిగతావారు వార్షిక టర్నోవర్ రూ. 20లక్షల లోపు ఉన్నవారు కావచ్చునని ఆయన పేర్కొన్నారు. వ్యాట్‌లో నమోదైన వారితో పోలిస్తే జీఎస్టీ కింద కొత్తగా 59వేల మంది నమోదయ్యారని చెప్పారు. వస్తు, సేవల పన్ను (జీఎ స్టి) హయాం లో తొలి రిటర్నుల ఫైలి ంగ్‌తోపాటు పన్ను చెల్లించేం దుకు కేంద్ర ప్రభు త్వం మరో ఐదు రోజుల సమయం ఇచ్చిందన్నారు. తొలుత ప్రకటించిన ప్రకారం ఈనెల 20తో ముగియనున్న గడువును 25 వరకు పొడిగించినట్లు చెప్పారు. డెడ్‌లైన్ ముంచుకురావడంతో భారీ సంఖ్యలో పన్ను చెల్లింపుదారులు రిటర్నులు దాఖలు చేసేందుకు ప్రయత్నించారు. ఏకకాలంలో చాలామంది లాగిన్ కావడంతో లోడ్ అనూహ్యంగా పెరిగి శనివారం ఉదయం నుంచి జీఎస్టీ పోర్టల్ మొరాయించింది. ఫలితంగా పన్ను చెల్లింపుదారులు రిటర్నుల ఫైలి ంగ్‌లో తీవ్ర ఇబ్బందులెదు ర్కోవాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో రిటర్నుల ఫై లింగ్‌కు మరింత సమయం కల్పించేందుకు గడువు తేదీని పొడిగించినట్లు తె లుస్తోంది. వరద ప్రభావిత రాష్ర్టాలతోపాటు జమ్ము అండ్ కశ్మీర్ కూడా గడు వు పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన విషయం తెలిసిందే. ట్రాన్స్ 1 ఫామ్ ఫై లింగ్ ద్వారా గతంలో చెల్లించిన పన్నులపై ట్యాక్స్ క్రెడిట్ క్లెయిమ్ చేయదలు చుకున్నవారికి మాత్రం జీఎస్టీ రిటర్నుల దాఖలుకు 28వరకు అవకాశం ఉండనుంది.

కాపులను గుర్తించింది గుర్తించేది టీడీపీయే



నంద్యాల, మేజర్‌న్యూస్ః కాపులు, బలిజలకు రాజకీ యంగా ప్రాధాన్యత ఇచ్చింది టీడీపీనేనని అన్నారు. రాయల సీమలో బలిజలకు ముఖ్య పదవులు ఇచ్చామని సీఎం పే ర్కొన్నారు. నంద్యాలలో బలిజల ఆత్మీయ సమావేశంలో చంద్రబాబు పాల్గొని ప్రసం గించారు. కాపులను టీడీపీకి దూరం చేసేందుకు కొందరు చిచ్చు పెడుతున్నారని మండిప డ్డారు. కాపులకు గుర్తింపు నిచ్చేది టీడీపీ మాత్రమేనని పేర్కొన్నారు. ఎవరూ అడక్కుండానే 2014లో కాపు రిజర్వేషన్ల హామీ ఇచ్చానని వారి ఆర్థిక పరిస్థితి చూశాకే పిఠాపురంలో ప్రకటన చేశానని గుర్తుచేశారు. కాపుల రిజర్వేషన్లు అమలు చేస్తామని 2004, 2009లో మేనిఫెస్టోలో పెట్టారని, అప్పుడు అమలు చేయనివారిపై మాట్లాడని కొందరు ఇప్పుడు మమ్మల్ని విమర్శిస్తున్నారని అన్నారు. చిత్తశుద్ధితో టీడీపీ మంజునాథ కమిషన్ వేసిందని కమిషన్ నివేదిక వచ్చాక రిజర్వేషన్లపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈలోగా కాపు కార్పొరేషన్ ద్వారా వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థిని బలపరచాలని చంద్రబాబు కోరారు. పదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న వైసీపీ అభ్యర్థి వల్ల నంద్యాలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. ఓట్ల కోసం ప్రతిపక్ష నేత నంద్యాలపై ఎక్కడాలేని ప్రేమ చూపిస్తున్నారని అన్నారు. కాల్చండి ఉరితీయండి అంటూ మాట్లాడే నేతను సమర్థిస్తారా అని ప్రశ్నించారు. నంద్యాలలో అవినీతికి పాల్పడిన జగన్ ఓట్లు అడగటం సిగ్గుచేటని అన్నారు

20 వేలకు పై మెజారీటితో గెలవబోతోంది

నంద్యాల, మేజర్‌న్యూస్ః నంద్యాల ఉపఎన్నికలో 20 వేలకు పైగా మెజార్టీతో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలవనున్నారని ఆ పార్టీ నేత అమర్‌నాథ్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఓ న్యూస్ ఛానెల్ కు తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఆ విధంగా చెప్పారు. అంత మెజార్టీతో గెలుస్తారని ఎలా చెప్పగలుగుతున్నారు సర్వే ఏమైనా చేయించారా అని ప్రశ్నించగా, సర్వేలు అవసరం లేదని, ప్రతిరోజూ ప్రజల్లో తిరుగుతున్నామని, తాము తిరగడమే తమ సర్వే అని అన్నారు. దాదాపు రెండు నెలల నుంచి ఈ ప్రాంతంలో అన్ని గ్రామాల్లో తిరిగామని, నంద్యాల నియోజకవర్గ ప్రజల నాడి తమకు తెలిసిపోయిందని, ప్రజల మనస్తత్వాన్ని అర్థం చేసుకునే శక్తి ప్రతి రాజకీయనాయకుడికి ఉండాలని, ఉంటేనే రాజకీయాల్లో ఉండాలని అన్నారు

నిరుద్యోగ భృతిపై పది రోజుల్లో నివేదిక



గుంటూరు, మేజర్‌న్యూస్ : నిరుద్యోగ భృతిపై పది రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక అం దుతుందని ఏపీ మంత్రి పితాని సత్యానా రాయణ అన్నారు. గుంటూరులోని హిందూ కళాశాలలో నిర్వహించిన కౌండిన్య సేవా సమి తి సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఉన్నత విద్యా మండలి చైర్మన్ డాక్టర్ విజయరావును సన్మానించారు. ఈ సంద ర్భంగా పితాని మాట్లాడుతూ నిరుద్యోగ భృతి హామీని త్వరలో నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని, ఈ విషయమై మంత్రి వర్గ ఉప సంఘం చర్చిస్తోందని అన్నారు. నిరుద్యోగ భృతిని నగదుగా ఇవ్వాలా లేక నైపుణ్యాభివృద్ధి రూపంలో ఇవ్వాలా అనే విషయంపైన ఇంకా వయసు, విద్యార్హత అంశాలపైన చర్చ జరుగుతోందని, నిరుద్యోగ భృతి హామీని రూ.500 కోట్లతో తప్పక నెరవేరుస్తామని మరోమారు ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉపాధి కల్పనా కార్యాలయాల గురించి ఆయన ప్రస్తావించారు. ఈ కార్యాలయాలను త్వరలో ఆధునికీకరించనున్నామని, వీటికి పూర్వ వైభవం తీసుకువస్తామని, ఇందుకోసం సాంకేతిక కమిటీని ఏర్పాటు చేస్తామని, ఏపీపీఎస్సీతో ఈ శాఖను అనుసంధానం చేస్తామని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేటు ఉద్యోగాలనూ యువతకు చేరువ చేస్తామని చెప్పారు.

కేసీఆర్‌పై సినిమా



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర ఉద్యమనేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జీవిత చరిత్రను సినిమాగా తీయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. సిల్వర్ స్క్రీన్‌పై కేసీఆర్ సినిమా తీయనున్న వార్త చాలా కాలంగా వి నిపిస్తున్నది. అయితే కొంత గ్యాప్ తర్వాత మళ్లీ కేసీఆర్ మూవీ ముచ్చ ట్లు తెరపైకి వచ్చాయి. కేసీఆర్ పాత్ర పోషించగల నటుడు వేటలో చిత్ర యూనిట్ ఇన్నాళ్లు వెతికిందని తెలుస్తున్నది. ఈ క్రమంలో నవా జుద్దీన్ సిద్దిఖీను కేసీఆర్‌పాత్రకు అ ర్హుడని యూనిట్ నిర్ణయించినట్లు స మాచారం. ఇలాంటి తరుణంలో సినిమా ఎలా ఉండబోతుందన్న చర్చ తెలంగాణ వ్యాప్తంగా జోరుగా సాగు తోంది.

కేసీఆర్ పాత్రలో నవాజుద్దీన్ సిద్ధిఖీ? తెరపైకి సినిమా ముచ్చట్లు

తెలంగాణ సీఎం కేసీఆర్ జీవితాన్నితెరపై ఆవిష్కరిస్తానని దర్శకుడు మధుర శ్రీధర్ గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే!. ఈ చిత్రానికి నిర్మాత రాజ్ కందుకూరి అని కూడా గతంలో మీడియా సమావేశంలో పేర్కొన్న విషయం తెలిసిందే మరీ..!. కేసీఆర్ జీవితంపై సినిమా అన్నప్పట నుంచే ఆయన పాత్ర ఎవరు పోషిస్తారని సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ క్రమంలో బాలీవుడ్ నటుడు రాజ్‌కుమార్ రావు, కేసీఆర్ పాత్రకు సరిపోతారని దర్శక, నిర్మాతలకు రకరకాల సూచనలు వచ్చాయి. అయితే ఇప్పుడు రాజ్‌కుమార్ పేరు పోయి వైవిధ్య నటుడు నవాజుద్దీన్ పేరు తెరపైకి వచ్చింది. సిద్దిఖీతోపాటు నలుగురు, ఐదుగురు పేర్లను దర్శక, నిర్మాతలు పరిశీలిస్తున్నా నవాజుద్దీన్‌కే అవకాశం రావచ్చని సమాచారం. ఈ మేరకు నవాజుద్దీన్‌ను కూడా సంప్రదించినట్లు తెలియవచ్చింది. ఈ ప్రాజెక్టుపై ఎంతో ఆసక్తిగా ఉన్న నవాజుద్దీన్, కేసీఆర్ హావభావాలు, మేనరిజంపై ప్రస్తుతం అధ్యాయనం చేస్తున్నారు. పక్కా స్క్రిప్ట్ సిద్ధం చేసిన తర్వాతే నటీనటులను ఫైనల్ చేయాలని దర్శకుడు భావిస్తున్నట్లు సమాచారం. కేసీఆర్ మూవీ ఎలా ఉండబోతోందన్న అంశంపై రకరకాల ఊహాగానాలు వస్తున్నాయి.

డిసెంబర్ 31 నాటికి ఎంఎంటీఎస్ రెండో దశ పూర్తి



- వచ్చే ఏడాదిలో పట్టాలెక్కనున్న రైళ్లు
- యాదాద్రికి పొడిగింపు పనులకు మూడున్నరేళ్లు
- చర్లపల్లి టెర్మినల్ ఐదేళ్లలో సిద్ధం
- నగర ట్రాఫిక్‌కు రైల్వే చెక్

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః నగర ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి దోహదం చేసే ఎంఎంటీఎస్ రెండో దశ పనులు ఈ ఏడాది డిసెంబరులోగా పూర్తి చేసేందుకు దక్షిణమధ్యరైల్వే చర్యలు తీసుకుంటున్నది. వచ్చే ఆర్థిక సంవత్సరంలోపు తెల్లాపూర్-రామచంద్రాపురం మార్గంలో ఎంఎంటీఎస్ రైళ్లు పట్టాలెక్కించేందుకు పనులు వేగవంతం అయ్యాయి. సికింద్రాబాద్- చర్లపల్లి మార్గంలో కొనసాగుతున్న ఎంఎంటీఎస్ రెండోదశపనులను త్వరగా పూర్తి చేసి నగర ట్రాఫిక్‌కు చెక్ పెట్టాలని నిర్ణయించారు.

రైల్వే ట్రాక్ నిర్మాణం, వంతెనల నిర్మాణం, స్టేషన్లలో ప్లాట్‌ఫారాల పెంపు,ఫుట్ ఓవర్ వంతెనల నిర్మాణం తదితర పనులపై దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రత్యేక దృష్టిసారించారు. ఎంఎంటీఎస్ రెండో దశ ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్యంతో పూర్తి చేసేందుకు నడుంభిగించారు. రెండో దశ ప్రాజెక్టుకు 2012-13లో అనుమతి లభించింది. దీనికి రూ.817కోట్లు వ్యయమవుతుందని అధికారులు అంచనా వేశారు. దీనిలో రాష్ట్ర ప్రభుత్వం 2/3వ వంతు, కేంద్ర రైల్వే శాఖ 1/3వ వంతు భరించాల్సి ఉంది. సికింద్రాబాద్-మౌలాలి-ఘట్‌కేసర్, సికింద్రాబాద్-బొల్లారం-మేడ్చల్, ఫలక్‌నుమా-ఉందానగర్-శంషాబాద్ ఎయిర్‌పోర్టు, మౌలాలి- మల్కాజిగిరి -సీతాఫల్‌మండి, తెల్లాపూర్-రామచంద్రాపురం స్టచ్‌లలో రెండో దశ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. డిసెంబరు 31వ తేదీలోపు పనులు పూర్తి చేసే విధంగా గడువును నిర్ణయించారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
అక్షరం
4
సోమవారం 21 ఆగస్టు 2017
editpage@suryaa.com

మద్య 'పానం'



అనలాన్ని అందరి సాక్షిగా చూపి
కట్టుకున్నోడి బాధ్యతా రాహిత్యం
స్వగృహాన్నే మృత్యుగుండం చేసి
ఇల్లాలిని అగ్నికి ఆహుతి చేసింది.

చేతికందని పాదరసంలా
మద్యపాన నిత్యమత్తుడై
హాలాహల మత్తు ఆపాద మస్తకమై
ఆపై ఏ అర్ధరాత్రో అపరాత్రో..
నవమన్మథుడై అర్ధాంగి
కడుపు పండిస్తాడు.

చారాణా రుచిలేని ఫారంకోడికి
బారాణా ఘాటుమసాలా దట్టిస్తూ
కుటుంబ
భారాన్ని మోస్తున్నానంటాడు.
ఎన్నడూ నాల్గు బియ్యంగింజలు
బాధ్యతగా ఇంటికి తేకున్నా..
'దానే దానే పర్ మేరే నామ్
లిఖా హై' అంటాడు.

తనుకన్న, తననికన్న
పేగులు బొగ్గులా మాడినా
నిత్యం తను మాత్రం దినచర్యగా
మధుమాంసాల
మత్తులో హాయిగా
ఆదమరిచి
జీవచ్ఛవంలా నిద్రిస్తుంటాడు.

కుటుంబ పుష్పక విమానాన్ని
పదిమందిలోకూలి పడిపోకుండా
బాధించెటోడి బాధ్యతల్ని
తానే మోస్తూ
గృహ ఇంధనమై
'ఆలి' కాలిబూడిదయింది.

మద్య పానం మనుషులనే కాదు..
కుటుంబాన్నంతటిని
క్రూరంగా దహిస్తుంది.
మత్తు ఒక్క కట్టుకున్న
ఇల్లాలినే కాదు..
ఇంటిల్లిపాదినీ
నల్లత్రాచుపామై కాటేస్తుంది.
(ఒక గృహిణి
ఆత్మహత్యా నేపథ్యంలో..)

అశోక్ అవారి : 9000576581


తక్కువనుకోకు!



మౌనం మాట్లాడటం మొదలెడితే
మాటకే బలమొస్తుంది!
తడబడిన అడుగులు
నడక మొదలెడితే
పరుగుకే అలుపొస్తుంది!
తలదించిన కళ్ళు
చూడటం మొదలెడితే
సూర్యబింబమే చిన్నబోతుంది!
వినయంగా వణికిన
చేతులు పిడికిలెత్తితే
సమాజ గతినే మార్చేస్తుంది!
అణచబడ్డ మనసు ఎదురు తిరిగితే
పోరాటానికే ఊపిరందుతుంది!
చేతగాని తనమని వదిలేస్తే
చేతిరాతలే మార్చేస్తుంది!
ఒక్కోసారి గడ్డిపోచలే
కత్తిలా దూసుకుపోతాయి!
ఒక్కోసారి మిణుగురులే
మెరుపులై వెలుగుతాయి!
ఒక్కోసారి చెమట చుక్కలే
కెరటాలై ఎగిసిపడతాయి!
ఒక్కోసారి నరంలేని నాలుకే
నరాలు తెగదెంచుతుంది!

పుట్టి గిరిధర్ : 9491493170

మంచినీటి సముద్రం



భవసాగరంతో పోరాడుతున్న
నావికుడిలా తోచే..
మనిషి దైనందిన జీవితాన్ని
పరిశీలనగా చూసినపుడు..

సమస్యల ఆటుపోట్లతో కలబడే
సముద్రపు అలల్లా కనిపిస్తాడు

ఎన్నెన్నో మూగ
వేదనలు దాగివున్న
సాగర అగాధంలా కనిపిస్తాడు

విలువైన రత్నాలను దాచుకున్న
కడలి గర్భంలా కనిపిస్తాడు

నిరంతర సంఘర్షణతో
తరంతర మౌన ఘోషతో
అనంతమైన దావాగ్నిని దాచుకొని
అఖండమైన
శిలాద్రవాన్ని తమాయించుకొని
అవేదనల బడబాగ్నిని మింగుకొని

ఒక్కొక్క మనిషీ
ఒక్కొక్క సముద్రంలా
గంభీరంగా కనిపిస్తాడు.
కానీ...
దృష్టి పరిధి పెంచి
స్నేహ హస్తం అందించి
అతని మనసులోకి
మెల్లగా అడుగిడితే..
ప్రేమభావనలను
చల్లగా మేల్కొలిపితే..
ప్రతి మనిషీ...తప్పకుండా
మంచి స్నేహశీలి అవుతాడు

పరిస్థితుల సుడిగుండాలనుండి
తప్పించుకోలేక
అవస్థపడుతుంటాడు కానీ..
నిజానికి...
అనంతమైన ప్రేమతత్వం
అందించడమే అతని స్వభావం

అందుకే...
మనసున్నమనిషి.... ఎప్పుడూ..
'ఒక మంచి నీటి సముద్రం'
అంత ఉన్నతుడు..

గంజాం భ్రమరాంబ
9949932918

ఆంధ్ర వాల్మీకి వాసుదాసు సుందరకాండ ఎందుకు చదవాలి?

పుష్పక విమానాన్ని చూసిన హనుమంతుడు

– వనం జ్వాలా నరసింహారావు, ఫోన్ :8008137012



ఇలా వీళ్లందరి ఇళ్లల్లో వెతికిన హనుమంతుడు, రావణుడి ఇంట్లో ప్రవేశించే ముందర, పాశాలు, చిల్లకోలలు, కత్తులు, కటార్లు, శూలాలు, చేతుల్లో పట్టు కుని కావలికాస్తున్న స్త్రీలను, ఆ దగ్గర్లోనే నిద్దర పోతున్న వారినీ చూస్తాడు. రకరకాల ఆయుధాలను ధరించి యుద్ధ రహస్యాలను ఎరిగిన రాక్షస మూకల్ని, వేగాతి వేగంగా పోగలిగే ఎరుపు, తెలుపు ఉత్తమ జాతి గుర్రాలను కూడా చూస్తాడు హనుమంతుడు. శత్రువుల ఏనుగులను, సైన్యాలను, నాశనం చేయగల శక్తిమంతమైన ఉత్తమ జాతి ఏనుగులనూ చూస్తాడు. చూడడానికవి ఇంద్రుడి ఐరావతంలా ఆకారపుష్టి కలిగి వున్నాయి. వర్షించే మేఘంలా, సెలయేర్లు పారుతున్న కొండల్లా వున్నదా ఏనుగుల మదం. ఉరిమే మేఘంలా గర్జిస్తూ, ఘీంకరిస్తూ, తమని ఎలాంటి ఏనుగులూ జయించలేవన్న ధీమా కనబరుస్తున్నవవి. బంగారు అలంకరణతో, బాలభానుడితో సరితూగే ప్రకాశంతో వుంది రామదూత హనుమంతుడు చూసిన రావణుడి ఇల్లు. రకరకాల పల్లకీలు, చిత్ర-విచిత్రమైన తీగలతో అల్లబడిన ఇళ్లు, క్రీడాగృహాలు, కొయ్యలపై నిర్మించిన మంచెలు (క్రీడించేందుకు), కామాన్ని పురిగొల్పే రతి గృహాలు, పగలు క్రీడించేందుకు అనువైన ఇళ్లు, పెంపుడు నెమళ్లుండేందుకు కట్టే మందిరాలను పోలిన స్థలాలు, ధ్వజదండాలు, నిధుల సమూహాలను కూడా చూస్తాడక్కడ హనుమంతుడు. ధగ-ధగమని ప్రకాశిస్తూ, కైలాసంతో సమానంగా వుందేంది ప్రదేశమనుకున్నాడు మారుతి. కిరణకాంతులతో ప్రకాశించే సూర్యుడి మాదిరిగా, దేవతా విరోధి తేజంతోనూ, జాతిరత్నాల కాంతులతోనూ రావణుడి గృహం ప్రకాశించింది. మేడలు, మిద్దెలు, గుంపులు-గుంపులుగా వున్న ఇళ్లు, ప్రకాశించే రత్నాలతో తయారైన పాత్రలోని సారాయిని సేవిస్తున్న వారితో నిండిందా ప్రదేశం. బంగారు పానువులు, మెరిసే బంగారు పాత్రలు, చిలకల్లాంటి ఉత్తమ స్త్రీలు, వారి అందెల ధ్వనులు సమ్మిళితమై, మనోహరంగా, విశాలంగా వున్న అందమైన రావణాసురుడి గృహాన్ని చూస్తాడు హనుమంతుడు. మనోహర వైడూర్యాలు, బంగారంతో నిర్మించిన ఇళ్లను చూసాడు హనుమంతుడు. ఆప్రక్కనే వున్న, పక్షులు విహరించేలాంటి మెరుపు తీగలను బోలిన ఇళ్ల సమూహాలను, వర్షాకాల మేఘాలను పోలిన వివిధ శాలలను, శంఖాలున్న శాలలను, మేడపైన కట్టిన విశాల భవంతులను కూడా చూసాడు. జాతి రత్నాలతో ప్రకాశిస్తూ, ఇంద్రాదిదేవతలతో పూజించబడుతూ, ఏ విధమైన వాస్తు దోషం లేనటువంటి, భుజబలంతో కుబేరుడిని గెల్చి సంపాదించిన, మయుడనే దానవుడి బుద్ధి చమత్కారాలతో నిర్మించబడిన, రత్న



భూషణాలంకార శోభితమైన ఇళ్లనెన్నో చూసుకుంటూ ముందుకు సాగాడు హనుమ. మేఘంలా, బంగారంతో ప్రకాశిస్తూ, రావణాసురుడి బలానికి తగిన, భూమ్మీదెక్కడ దానికి సమానమైనది లేనట్టి, ఆకాశాన్నుండి జారిపడిన స్వర్గాన్ని బోలిన ఆకారంగల పుష్పక విమానాన్ని చూసాడు హనుమంతుడు. విస్తార కాంతిగల అనేక రత్నాలతో పొదగబడి, మనోహర పుష్పాలతో వ్యాపించి, తేనెవలె పుప్పొడితో నిండి, మెరుపులతో కూడిన మేఘంలా, మెరుపు తీగల్లాంటి దేహాలున్న స్త్రీలతో సమానంగా ప్రకాశిస్తున్నదా పుష్పక విమానం.హంసలు మోసే బ్రహ్మ విమానంతో సరితూగేదిగా వున్నదా విమానం. పర్వతాకారంతో, అనేక గైరిక ధాతువులతో కూడి వుందది.

నానా వర్ణాలుండే మేఘంలా చిత్రమైన రూపంలో వుందది. ఇది ఆకాశమేమోనన్న భ్రమకలిగిస్తూ, సూర్య-చంద్రుల చిత్రాలున్నాయి దానిపైన. రత్న ఖచితమైన ఆ విమానాన్ని ఆశ్చర్యంగా చూసాడు హనుమంతుడు. (భూమి-పర్వతాల వరుసలు, పర్వతాలు, వృక్ష సమూహాలు, వృక్షాలు, పూలరాసులు, పూలు, ఆకులు నిండి వున్నాయంటే, ఇవన్నీ చిత్రాలని అర్ధం చేసుకోవాలి) పూలతో నిండిన నీళ్లు, పక్షుల కిలకిలారావాలతో నిండిన తోటలు, అకరులతోడి కమలాలు, కాంతులు వెదజల్లే గృహాలు, ఆకుపచ్చ పక్షులు, ఉత్తమ జాతి గుర్రాలు, రత్నాలతో తయారైన పాములు, ఒక్కో పక్షి వర్ణనకు తగినట్టు రత్నాలతో చేయబడిన పక్షులు, పుష్పక విమానంలో చిత్రించబడ్డాయి. ఇక చిత్రించబడిన ఆ పక్షులు కామోద్రేకం పెంచేందుకు మన్మథుడికి సహాయపడే విధంగా వున్నాయి. రెక్కల కొనలందు పగడాలతో, బంగారపు కూర్పుతో, ప్రకాశవంతంగా చెక్కబడి వున్నాయి. ఏనుగులు స్వయంగా వాటి తొండాల్లో విచ్చిన కలువ పూలను, నీటినీ తెచ్చి అభిషేకిస్తే, తామరపూలు చేత ధరించిన లక్ష్మీదేవి సౌందర్యంతో సమానంగా పుష్పకవిమాన శిల్పం చేయబడిందట. (ఇలాంటి ఛాయా చిత్రాలు చాలామంది ఇళ్లలో వున్నాయి. ఇవన్నీ ఏనాడో, ఎన్నో ఏళ్ల నాడే, రావణాసుర భవనంలో కూడా అలంకరించబడి వున్నాయని వాల్మీకం చెపుతున్నది)సువాసనలు వెదజల్లేవృక్షమో, వసంత కాలంలో గుహలతో నిండిన పర్వతమో అన్న భావన కలిగే మనోరంజకమైన పుష్పక విమానాన్ని చూసిన హనుమంతుడు దాని రూపకల్పనకు ఆశ్చర్య పడ్డాడు. దాని చుట్టు ఎన్నిసార్లు తిరిగినా హనుమంతుడికి రావణాసురుడు స్త్రీలతో వుండే స్థలం కనిపించ లేదు.

ఆ విమానం పరిమితీ అంతు బట్టలేదు. ఆపట్టణంలో ఎంతసేపు తిరిగినా, సమస్త ప్రదేశాలు వెతికినా, ఎన్నెన్నో వింతలు చూసినా, వెతుకుతున్న సీత జాడ తెలియరానందున ఏంచేయాలన్న విచారంలో పడ్డాడు సునేత్రుడైన హనుమంతుడు. సూర్యుడు సంచరించే మార్గమే తనకు ప్రధాన లక్ష్యంగా తిరిగే, విశేషంగా ఆకాశంలోనే సంచరించే, భూమ్యాకా శాలలో ఎక్కడైన వుండగలిగే, అసమానమైన పుష్పక విమానాన్ని నిశితంగా చూస్తాడు మళ్లా హనుమంతుడు. పరిమాణంలో విస్తారమైందది. పుష్పకాధా రమైన ఇంటి నడిమిభాగంలో దగద్ధగాయమానంగా, బంగారు కాంతిని బోలి ప్రకాశిస్తున్నదది. దేవతల విమానాలలో కొన్ని భూమిపైకి రాలేవు, భూమిపై నున్నవి కొన్ని పైకి పోలేవు. కానీ, ఇది భూమ్యాకాశాలపైన ఎక్కడికైనా పోగలదు. అతిప్రయత్నంతో, అత్యంత నేర్పరితనంతో చేయని భాగమందేదీ లేదు. దేవతా సంబంధమైన మణులు, వజ్రాలు కూర్చబడని భాగమందేదీ లేదు. దాని సౌందర్యం దేవతల విమానాలకు లేనేలేదు. దాంట్లోని ఏ భాగం, ఏ ప్రదేశం చూసినా ఆశ్చర్యం కలుగక మానదు.

ఘోరతపస్సు చేయడం వల్ల సంక్రమించిన పరాక్రమంతో సంపాదించబడిందా విమానం. సమ్మతంగా తిరుగవచ్చా విమానంలో. నివారించనలవి కాని వాయువేగ, మనోవేగం కలదది. స్వర్గాన్ని మైమరిపించే శిఖరాలతో అలరారుతుందది. శరత్కాల చంద్రుడుని పోలివుంది. ఇంపైన కుండలాలతో అలంకరించబడిన ముఖాలున్నాయి దానికి. దేవతల, రాక్షసుల, ఇరువురి ఆకారాలున్నాయి దాని పెద్ద కళ్లల్లో. తిరస్కరించరాని వేలాది భూతసమూహాలు మోస్తున్నారు దానిని. అలాంటి వసంతకాల పుష్పంలాగా వున్న సుందర, పరిమళ, విశ్వకర్మ నిర్మితమైన పుష్పక విమానాన్ని చూసాడు ఆంజనేయుడు తనివితీరా.

పావన కథానిక 'ఎర్రికుక్క'

మరో వంద తప్పక చదవాల్సిన కథానికలు -57

–డా॥ వేదగిరి రాంబాబు, 9391343916



'పావన' ప్రముఖ చిత్రకారులు వడ్డాది పాపయ్యగారి కలంపేరు. వ.పా.గారి కుమారులు రవిరాం, వసంతరాం, పావన రాం. మూడవ కుమారుడి పేరు 'పావన'తోనే కాకుండా 'వ.పా., వ.పాపయ్య' పేర్లతో కూడా ఆయన రచనలు చేసారు. ఆంధ్రపత్రిక, భారతి, చందమామ, యువ పత్రికల్లో ఆయన చిత్రాలు విరివిగా, రచనలు అరుదుగా చోటు చేసుకున్నాయి. తనదైనశైలి ఉన్న చిత్రకారుడు కావడంతో రచనలలో కూడా దృశ్యాన్ని చూపిస్తూ, తమదైన శైలిలో రాసారు. అందుకో ఉదాహరణ యువ మాసపత్రికలో వచ్చిన ఈ 'ఎర్రికుక్క'

పిల్లల మనస్తత్వాల్ని విశ్లేషిస్తూ ప్రారంభమైన ఈ కథానిక క్రమంగా పెద్దలకూ మార్గదర్శనాన్ని చేస్తూ ముగుస్తుంది. పాపయ్య (వ.పా) గారి సునిశిత పరిశీలనా దృష్టికి ఇది మచ్చుతునక.

రాజు, నారాయణ మంచి మిత్రులు. అలాంటిది ఆరోజు హఠాత్తుగా రాజు భుజంమీద నారాయణ చేయిపడడంతో అసహ్యించుకుని ప్రక్కకి జరుగుతాడు. రోజూ కలిసి భోజనంచేసి, చక్కగా మాట్లాడుకునే ఆ మిత్రుల మధ్య అయిష్టతని చూపిస్తూ–రాజు, నారాయణకి దూరంగా జరుగుతుండడంతో కథానిక ప్రారంభ మవుతుంది. రాజు కోణం నుంచి కథానికని చెప్పడం ప్రారంభిస్తారు రచయిత. రాజు, నారాయణని ఎందుకు ద్వేషిస్తున్నాడో నారాయణకే కాదు, పాఠకులకూ తెలుసుకోవాలనే ఉత్సకతని కలిగిస్తుంది ప్రారంభం.

తాము పెంచుకుంటున్న సింగి కుక్కను నారాయణ తండ్రి పట్టుకుపోయి నిర్దాక్షిణ్యంగా చంపేసాడన్న బాధని వ్యక్తపరుస్తాడు రాజు. నారాయణ తండ్రి చేసే ఈ పని తాలూకు కోపం కారణంగా తాను నారాయణతో మాట్లాడ దలచుకోలేదంటాడు రాజు.కారణం తెలుసుకున్న నారాయణ తల్లడిల్లిపోతాడు. ఇంటికి వెళ్ళిన తర్వాత ఏమీ తినలేకపోతాడు. ఎవరితో మాట్లాడాలనిపించదు. ఆ దిగులుతోనే ఆ వృత్తిని మానేయమంటాడు తండ్రితో. ఆ పని మానేస్తే పొట్టగడవడం ఎలా అని కొడుకు మాటని తేలికగా కొట్టిపారేస్తాడు తండ్రి. కానీ ఆ బాధతో జ్వరం పాలిట బడతాడు నారాయణ. కలవరిస్తూ కూడా తండ్రిని ఆ పని మానేయమని దీనంగా అడగడం తండ్రి భీముడిని కలవరపరుస్తుంది.

ఇక్కడ నుంచి కథానిక భీముడు పాత్ర ద్వారా నడుస్తుంది. పిల్లల సున్నిత ఆలోచనా ధోరణుల నుంచి పెద్దల ఆలోచనా ధోరణుల్ని మార్చడంవైపు నడుస్తుంది క్రమంగా కథానిక.

కుమారుడి కోణం నుంచి ఆలోచించిన భీముడు, కుక్కల్ని చంపే అమానుష వృత్తి చేయకూడదనుకుంటాడు. అంతకుముందు అతను కుమారుడు నారాయణని అడిగిన ప్రశ్ననే భార్య లచ్చిమి అడుగుతుంది–రేపటి నుంచి ఎలా గడుస్తుందని! ఈ భూమ్మీద కుక్కలెక్కువై, మానవుల్ని–ముఖ్యంగా కరచి ఇబ్బంది పెడుతున్నాయని భీముడు వాటిని నిర్మూలించే వృత్తితో బతుకుతున్నాడు. కుక్క కన్నా భయంకరంగా పక్కవాడిని కరిచే మనుషూలున్నారనే విషయం గుర్తుకొస్తుంది.

వర్షం వచ్చినప్పుడు వచ్చిన ఎర్రబురద నీరు తాగి కుక్కలు పిచ్చెత్తుతుంటాయి. 'ఈ మనుషూలు ఎర్రటి నెత్తురు తాగి ఎర్రెత్తిపోతున్నారా' అనిపిస్తుంది భీముడుకి. రాజ్జమ్ రాజ్జమే ఎర్రెత్తి ఎగబడుతుంటే దిక్కులేని కుక్కల్నే చంపడం ఎందుకు–అంతవరకూ తను చేస్తున్న పని తనకే అసహ్యమేస్తుంది.

'మరేం చేయాలనుకుంటున్నావ్?' అని భార్య అడిగిన ప్రశ్నకు 'సాటి మనుషూలను ఇక్కట్లపాలు చేస్తున్న యుద్ధోన్మాదులకు తనదేశం తరఫున యుద్ధంలో పాల్గొని బుద్ధి చెబుతానంటాడు భీముడు. పిచ్చికుక్కల్ని వేటాడడం మాని, యుద్ధోన్మాదులను వేటాడి దేశానికి రక్షణ కలిపించాలని నిశ్చయానికి రావడంతో సైన్యంలో చేరడానికి సిద్ధమవుతాడు భీముడు. లోపలి ఎర్రికుక్కలకన్నా రక్తదాహంతో ఎర్రెత్తిపోతున్న మనుషుల భరతం పట్టడం ముఖ్యమన్న సందేశంతో కథానిక ముగుస్తుంది. వయసు పెరుగుతున్నకొద్దీ



మనుషుల ఆలోచనలు పండినట్లే–పిల్లల ఆలోచనతో ప్రారంభమై పెరిగిన ఆలోచనలకూ పరిపక్వం కలిగి పెద్దల ఆలోచనలు ఎలా మారతాయో హృద్యంగా చెప్పారు రచయిత. అందుకు ఆయన అభినందనీయులు.

స్నానం చేసి వచ్చిన భీముడికి భార్య నల్ల నిక్కరు, ఎర్రగీరల బనీను ఇవ్వబోతే భీముడు వాటిని వదలి తెల్లటి దుస్తులు వేసుకుంటాడు– దుస్తుల ద్వారా అతని మానసిక పరివర్తన పాఠకులకు తేటతెల్లమవుతుంది. 'నేను నిజంగా భీముడునవుతాను. దేశ పొలిమేర్లలో జొరబడడానికి పొంచి ఉన్న ఎర్రికుక్కల్ని చంపుతాను'–అంటూ అతనుదయించిన సూర్యుడయ్యాడనే స్ఫూర్తితో కథానికని ముగించి పెద్దవాళ్ళ ధోరణి ఎలా మారాలో చెప్పారు రచయిత. మామూలు ఎర్రికుక్కల నుంచి దేశానికే ముప్పు తెచ్చే ఎర్రికుక్కల వైపు క్రమంగా మన దృష్టిని మరల్చడంలో రచయిత కృతకృత్యుడయ్యాడు – ఎర్రికుక్క అనే కథానికలో. శిల్పం, శైలులతోబాటు మంచి వస్తువునీ కలిగిన ఇలాంటి కథానికల్ని అందరూ తప్పక చదవాలి. చిత్రకారుడుగా తమ గుర్తు తెలియజేసిన వ.పా., రెండు సున్నాల మధ్య పావని పేరుని రచయిత గుర్తుని తెలియజేసారు.

శ్రమ కులం నాది...



శ్రమ కులం నాది
కష్టించే తత్త్వం నాది
దర్జాగా ఒడ్డునుండి
కారుకూతలతో
పనిచేయించుకునే కులం నీది
అదుక్కోవటం దౌర్జన్యంగా
నీ ఆనవాయితీ
పుట్టిన దగ్గర్నుండి
సచ్చే దాకా
పని మా దినచర్య
ప్రతిభ మా నరనరానా
సామాజిక వెలి
ఊరి చివర మా గూడేలు
గుడిశెల్లో అయినా గుట్టుగా
బతికేస్తాం
ఎవడినీ బెదిరించి
దేబరించం
మాకు చదువు రాదన్నోడి
కులపోడు అంగట్లో చదువు కొంటాడు
చదువు రాకనా ? చేతకాకనా?
అరకొర వసతుల మా వాడలు
శుభ్రమో అశుభ్రమో
వాడల్లోకి తొంగి చూడలేని
కండకావరం
తాటిమట్టా ? నాలుకనా ?
నా బిడ్డని
నీ బిడ్డని
పుట్టగానే
ఒకే సామాజికనేపథ్యంలో ఎదగనీ
పరీక్షించుకో
పనిలోనైనా
చదువులోనైనా
బ్రహ్మతత్వమని విర్రవీగే
కులవృత్తిలోనైనా
ఒకతరమేదిగి
సూపరింటెండెంట్ అయితేనే
ఓర్వలేని నిచ్చెనమెట్ల వ్యవస్థ
నా కులంలో
పుట్టాలని కోరుకుంటామా అని ఒకడు
మమ్మల్ని ఊచకోత కోసిన ఏలిక ఒకడు
మా బతుకుల్ని హేళన చేసిందొకడు
మమ్మల్ని వెలి వేసిందొకడు
ఎవ్వడిచ్చాడు అధికారం వీరికి
చతుర్వర్ణ వ్యవస్థ బలీయమై
మతరక్కసి పేట్రేగి
మా ఉసురు పోసుకుంటున్నారు
తరాలు మారినా
అంతరాలు అలాగే
తొలగించండి సామాజికార్థికాంతరాలు
మీరో
మేమో
ప్రతిభకి వారసులమో
తేలుతోంది

గిరిప్రసాద్ చెలమల్లు
9493388201

మనం మనుషులమేగా!

వర్గ కుల మత వర్ణ వివక్షత లేని
స్త్రీ పురుష సమానత్వం అనుకునే
సెక్యులర్ రాజ్యంలో
మహత్తర మానవ సంబంధాల సెగతో
సూర్యుడు మండిపోతూ
గాలిని తోడేసుకుని
కసిదీరా నరనరాల్ని కోసేస్తుంటే
చిరిగిన పీలికలతో వయసుని కప్పుకోలేక
అగ్ని స్నానం చేయిస్తూ
వికఎత చూపుల తెరల్ని కప్పుకుంటూ
మాడిపోతున్న పేగుల్ని కూడదీసుకుంటూ
గూడు చెదిరిన పక్షి
భయం గుప్పిట ప్రమాదాల రోడ్డెక్కింది

అందంగా లేదని
అడిగే వాళ్ళు లేరని
పిచ్చిదని పేరు పెట్టి
వదిలించుకున్న అత్తింటి తంత్రాలకు
కబళించిన కుతంత్రపు మంత్రాలతో
చిరునామా లేని ఉత్తరమైంది

గమ్యంలేని గమనంలో
పొడారిన చూపుల్ని
తడారిన గొంతుని
తడుపుకుంటూ
దిక్కూ మొక్కూలేని జనారణ్యంలో
ఆకలి కడుపు అల్లల్లాడిపోతోంది

సుళ్ళు సుళ్ళుగా దుఃఖం వరదలో
అలిసిపోయిన ఆత్మాభిమానం
ఏ చెట్టు నీడకో చేర్చితే



తెల్లపావురాలన్నీ ఒక్కసారిగా ఎగిరిపోతాయి

వేటాడే కుక్కలు
పీక్కుతినే నక్కలు
ఉంటాయని తెలియని
అమాయకపు పరువం
ఎండుటాకుల్ని కప్పమంటుంది

ఆకాశపు కన్ను చెదిరిందేమో
మెరుపుల్తో
ఉరుములతో
ఎడాపెడా వాన కురుస్తోంది

ఎండిన డొక్కల ఆకలి ఆరువులు ఒక వైపు
నిండిన కడుపు ఆకలి కుదువులు ఇంకోవైపు
హోరు వానలో పెళ పెళ మంటూ
ఎదిరించే సత్తువలేక ఒకరు
పెనుగులాడుతూ వదలలేక మరొకరు
మత్తులో ఊగుతున్న రాబందు మఎత్యువు
రెక్కలతో
చిదిమేసిన చీకటి నీడల్లో
నెత్తుటి చారికలు
కీచురాళ్ళ గురకల్లో
కొడిగట్టింది అలసిన దీపం

భూమి పుట్టింది మొదలు ఇప్పటివరకూ
యిపుడు అల్లకల్లోలపు లోకంలో
అవమాన భారతంలో
పోస్టుమార్టం కథలే అన్నీ
జన్మజన్మల దుఃఖాన్ని
ఫ్రేమ్ కట్టి మరీ చూపిస్తాయి
అంతిమ తీర్పంటూ
అత్యంత నేర్పుగా

లాస్య ప్రియ కుప్పా



భారత ఐటీకి గడ్డుకాలం: ఫారిన్ మీడియా

న్యూఢిల్లీ: భారత ఐటీ ఇండస్ట్రీ గత ఏడేళ్లలో ఎన్నడూ లేనంత గడ్డు పరిస్థితుల్లో ఉందని విదేశీ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ దశాబ్దం ప్రారంభానికి ముందు ఏర్పడిన ప్రపంచ ఆర్థికమాంద్యం నుంచి కోలుకుని శరవేగంగా వృద్ధి దిశగా సాగిన ఐటీ కంపెనీలు, ఇప్పుడు తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయాయని, ఇన్ఫోసిస్‌లో ఎండీ విశాల్ సిక్కా రాజీనామా వ్యవహారం, ఇతర కంపెనీల్లోనూ ప్రకంపనలు సృష్టించిందని ప్రపంచ వార్తా సంస్థ 'బ్లూమ్ బర్గ్' వెల్లడించింది.

ఆసియాలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగం ఉద్యోగ సృష్టి కూడా మందగించిందని పేర్కొంది. కరెంటు ఖాతాల లోటు 2013 తరువాత అత్యధిక స్థాయిలో ఉందని, దీని కారణంగా రూపాయి మారకపు విలువపై ఒత్తిడి పెరుగుతోందని అభిప్రాయపడింది. దీని ప్రభావంతో ఎంతో మంది ఉద్యోగాలను కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని పేర్కొంది.

అందివచ్చిన అవకాశాలతో ఈ దశాబ్దం ప్రారంభం నుంచి విస్తరణ బాటలో దూసుకెళ్లిన భారత కంపెనీలకు అమెరికా అధ్యక్ష ఎన్నికలు, బ్రెగ్జిట్ తదితరాలు ప్రభావాన్ని చూపాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్ వ్యాఖ్యానించారు. 2014లో మోదీ కీలక హామీల్లో ఒకటైన ఉద్యోగ సృష్టి, 2019 ఎన్నికల్లో కీలకాంశం కానుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. కాగా, వరల్డ్ బ్యాంక్ నివేదిక ప్రకారం, ఇండియాలో సాలీనా 1.75 లక్షల నుంచి 2 లక్షల వరకూ ఐటీ సెక్టార్‌లో ఉద్యోగాలు పోనున్నాయని వెల్లడైంది.

నారాయణమూర్తి సారథ్యంలో ఇన్ఫోసిస్‌కు నూతన సీఈవో



ఎంపిక ఓ పెద్ద ప్రహసనమే

- తీవ్రంగా ప్రయత్నిస్తున్న ఐటి దిగ్గజ సంస్థ
- మార్చి 31 నాటికల్లా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని యోచన
- సీఈఓగా సిక్కా రాజీనామాతో ఇన్ఫోసిస్‌లో సంక్షోభం
- సమర్థవంతమైన వ్యక్తి దొరకడం కష్టమంటున్న నిపుణులు

న్యూఢిల్లీ: ఇన్ఫోసిస్ తొలి వ్యవస్థాపకేతర సీఈఓ విశాల్ సిక్కా సంస్థను విడిచిపెట్టిన నేపథ్యంలో నూతన సీఈఓ కోసం సంస్థ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి సారథ్యంలో నూతన సీఈవో కోసం వెతుకుతున్నారు. ఇందుకోసం సంస్థాగతంగా లేదా బయటి సమర్థులైన వ్యక్తుల కోసం చూస్తున్నారు. ఈ ప్రకియ మార్చి 31, 2018 నాటికల్లా పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి వైపు నుంచి ఎడతెగకుండా వచ్చిన వత్తిళ్లే సిక్కా రాజీనామాకు దారి తీశాయని కంపెనీ బోర్డు ఆరోపించింది. దీనికి నారాయణ మూర్తి తీవ్రంగా స్పందించారు. బోర్డు ప్రకటనలోని ఆరోపణలు, వాడిన పదజాలం తనను తీవ్రంగా బాధించాయని ఆయన పేర్కొన్నారు. కాగా మూడేళ్ల క్రితం ఇన్ఫోసిస్ సారథ్య బాధ్యతలు స్వీకరించిన విశాల్ సిక్కా శుక్రవారం హఠాత్తుగా రాజీనామా ప్రకటించారు. తనపై ఎడతెగకుండా సాగుతున్న వ్యక్తిగత దాడుల వల్లనే రాజీనామా చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నారాయణ మూర్తితో కలిపి ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులకు కంపెనీలో ఇంకా 12.75 శాతం వాటా ఉంది. సిక్కాకు గతంలో కంపెనీ డైరక్టర్ల బోర్డు జీతం పెంచడాన్ని వ్యవస్థాపకులు తప్పుబట్టారు. సిక్కా వ్యవహార శైలిపై నారాయణ మూర్తికి ఉన్న అభ్యంతరాలు బహిరంగ రహస్యమే. సిక్కా సిఇఓ పోస్టుకు కాకుండా సిటిఓ పోస్టుకు పనికి వస్తాడని కొందరు స్వతంత్ర డైరక్టర్లు వ్యాఖ్యానించడాన్ని నారాయణ మూర్తి ఖండించారు. సిక్కా రాజీనామా తర్వాత కూడా, కార్పొరేట్ పాలన దిగజారడం పైనే తన ఆందోళన అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంపై ఎక్కువ మాట్లాడడం తన స్థాయికి తగదని నారాయణమూర్తి అన్నారు. కాగా దేశంలోనే అతిపెద్ద ఐటి సంస్థగా పేరొందిన ఇన్ఫోసిస్ దీనిని సమర్థవంతంగా నిర్వహించగలిగిన సీఈవో కోసం ఎదురుచూస్తున్నదని సంస్థ అధికారులు తెలిపారు. ఇటీవలి కాలంలో సంస్థాగతంగా తలెత్తిన ఫైఫల్యాలపై నారాయణ మూర్తి పలు విమర్శలు ఎదుర్కొంటున్నారు. 2015లో ఇజ్రాయిల్ ఆటోమేషన్ టెక్ ఫర్మ్ పన్యాను 200 మిలియన్ డాలర్లకు ఇన్ఫోసిస్ స్వాధీనం చేసుకోవడంపై కూడా నారాయణ మూర్తిపై విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా ఐటీ నిపుణులు ప్రమోద్ భాసిన్ మీడియాతో మాట్లాడుతూ ఇన్ఫోసిస్ సీఈవో కోసం వెతుకుతున్న విషయం వాస్తవమేనన్నారు. ఇందుకోసం బోర్డు మెంబర్లందరకీ సమ్మతమైన, సమర్థవంతమైన వ్యక్తికోసం వెతుకుతున్నట్లు తెలిపారు. మరొక నిపుణులు గణేశ్ నటరాజన్ మాట్లాడుతూ ఇన్ఫోసిస్ కార్యకలాపాలు కుంటుపడకుండా ఉండేందుకు సంస్థ వీలైనంత త్వరలో సీఈవోను ఎంపిక చేయాలని చూస్తున్నదన్నారు. సంస్థ ఇప్పుడున్న పరిస్థితుల్లో సీఈవోగా బాధ్యతలు చేపట్టడం కీలకమైన విషయమన్నారు. మరో నిపుణుడు ఈ విషయమై మాట్లాడుతూ ఇన్ఫోసిసి సీఈవోగా సిక్కా అకస్మాత్తుగా రాజీనామా చేయడం సంస్థపై తీవ్ర ప్రభావం చూపిందన్నారు. ప్రస్తుత పరిస్థితులు సంస్థను ఆర్థికంగా దెబ్బతీసేవిగా ఉన్నాయన్నారు. కాగా ఇన్ఫోసిస్ సీఈవో రేసులో సంస్థకు చెందిన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ప్రవీణ్‌రావు, సిఎఫ్ఓ రంగనాథ్ డి మవింకేరె, డిప్యూటీ సీఈఓ రవి కుమార్ ఎస్, మోహిత్ జోషి తదితరులున్నారు. వీరు బ్యాంకింగ్, ఫైనాన్షియల్, బీమా, హెల్త్ కేర్ రంగాల్లో అపార అనుభవం కలిగినవారిగా పేరుగాంచారు.

కొత్త ఇన్ఫీ సీఈవో ఎంపిక ఓ ప్రహసనం: ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా అనూహ్య రాజీనామా దేశీయ సాఫ్ట్‌వేర్ పరిశ్రమలో అతిపెద్ద చర్చనీయాంశం. ఈ బాధ్యతలను తాత్కాలికంగా యు.బి.ప్రవీణ్‌రావుకు ఇన్ఫోసిస్ బోర్డు అప్పగించినప్పటికీ.. కంపెనీలో కీలక నిర్ణయాలు తీసుకోవడానికి, మార్గ నిర్దేశనం, వ్యూహరచన చేయడానికి శాశ్వత ఎండీ, సీఈవో కీలకం. ఈ



నేపథ్యంలో శాశ్వత ముఖ్య కార్య నిర్వహణాధికారి ఎవరన్న అంశం పరిశ్రమలో ఆసక్తికరంగా మారింది. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఈ అత్యున్నత పదవికి కొత్త వ్యక్తిని ఎంపిక చేయడం సాధారణ విషయం కాదని పరిశ్రమ వర్గాలు, నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

కొత్త సీఈవో ఎంపిక ప్రక్రియను ఇన్ఫోసిస్ వేగవంతం చేయాలని, అదే సమయంలో వ్యాపారాభివృద్ధి కొనసాగించడం అవసరమని మరో నిపుణుడు గణేష్ నటరాజన్ పేర్కొన్నారు. విశాల్ సిక్కా సంస్థను వీడవచ్చుని, ఈ పరిస్థితుల్లో కంపెనీలో నెలకొన్న పరిస్థితులు, సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనగల వ్యక్తిని వెతికి పట్టుకోవాలని అన్నారు. అనుభవం ఉన్న, వాతావరణాన్ని అర్థం చేసుకోగల సీఈవో మాత్రమే పరిస్థితిని అంచనా వేయగలడు. అలాంటి పాత్రను పోషించడానికి భారత్, విదేశాల్లో తగినంత మంది ఉన్నారు. సవాళ్లను స్వీకరించి సీఈవోగా మారడానికి చాలామంది ఉన్నారు అని ఆయన పేర్కొన్నారు.



హైదరాబాద్‌లో జరిగిన ఎయిర్‌టెల్ మారథాన్‌లో భాగంగా 5కే రన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన ఆప్టమ్ ఉద్యోగుల ఆనందం

ఉత్సాహంగా ఎయిర్‌టెల్ మారథాన్



హైదరాబాద్: ఎయిర్‌టెల్ ఆధ్వర్యంలో చేపట్టిన ఫుల్ మారథాన్, హాఫ్ మారథాన్ ఆదివారం ఉదయం నెక్లెస్‌రోడ్డులో సందడిగా సాగింది. ఉదయం 5 గంటలకు నగర పోలీస్ కమిషనర్ మహేందర్‌రెడ్డి ఫుల్ మారథాన్ (42కి.మీ) ప్రారంభించగా.. ఆరు గంటలకు హాఫ్ మారథాన్(21 కి.మీ)ను జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వేలాది మంది ఔత్సాహికులు పీపుల్స్ ప్లాజా నుంచి ఖైరతాబాద్ ఫ్లైఓవర్, రాజ్‌భవన్ రోడ్, రాజీవ్ సర్కిల్, పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ మీదుగా హైటెక్స్ సిటీకి పరుగు తీశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. గ్లోబల్ సిటీగా ఎదుగుతున్న నగరంలో ఇలాంటి వాక్‌లు ఎంతో అవసరమన్నారు. ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడం కోసం ప్రతి ఒక్కరూ నడక, పరుగు అలవరుచుకోవాలని సూచించారు. దేశ విదేశాల నుంచి వచ్చిన సుమారు 20 వేల మందికి పైగా రన్నర్స్ పాల్గొన్నారు. పరుగును హైదరాబాద్ సీపీ మహేందర్ రెడ్డి ప్రారంభించగా, మారథాన్ సాగే రహదారిని పోలీసులు మూసివేశారు. నక్లెస్ రోడ్ నుంచి ఖైరతాబాద్, రాజ్ భవన్, పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మాదాపూర్, సైబర్ టవర్స్, గచ్చిబౌలి, విప్రో సర్కిల్, హెచ్సీయూ మీదుగా జీఎంసీ బాలయోగి స్టేడియం వరకూ పరుగు సాగింది. పలు స్వచ్ఛంద సంస్థలు తమ తమ లక్ష్యాలను ప్రజలకు తెలిపేందుకు ఈ మారథాన్ ను వాడుకుంటున్నాయి. పలు రంగాల్లో సేవలందిస్తున్న సంస్థలు ప్లకార్డులు ప్రదర్శిస్తుండగా, పరుగు వీరులకు వందలాది మంది రోడ్డుకిరువైపులా నిలబడి ఉత్తేజపరుస్తున్నారు. ఇందులో గెలుపొందే వారికి రూ. 7.2లక్షల వరకూ బహుమతులు అందించారు.



విమానాల సంఖ్యను పెంచనున్న ట్రూజెట్

ముంబై: ప్రముఖ సినీనటుడు రామ్‌చరణ్ తేజ్ డెరెక్టర్‌గా వ్యవహరిస్తున్న ట్రూజెట్ ఎయిర్‌లైన్స్ విమానాల సంఖ్యను మరింత పెంచనుంది. ఇప్పటికే దేశీయంగా 18 విమానయాన మార్గాల్లో సర్వీసులు నడిపేందుకు అనుమతి పొందటంతో విమానాల సంఖ్య పెంపుపై దృష్టిపెట్టింది. 2018 మార్చి నాటికి రోజుకు 50 సర్వీసుల చొప్పున ఎనిమిది విమానాలను నడపాలని లక్ష్యంగా పెట్టుకుంది. వీటిల్లో నాల్గింటిని ఉడాన్ పథకం కింద నిర్వహిస్తోంది. దీనిపై టర్బో మేఘా ఎండీ వి. ఉమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం మా వద్ద ఐదు ఏటీఆర్ విమానాలు ఉన్నాయి. వీటిల్లో నాలుగు పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయి. ఈ ఏడాది వీటిసంఖ్యను ఎనిమిది వరకు పెంచాలని ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని అన్నారు.

బిజినెస్

22న బ్యాంకుల సమ్మె: నిలిచిపోనున్న సేవలు




న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వ బ్యాంకుల ఏకీకరణతో పాటు పలు డిమాడ్ల సాధన కోసం 22న సమ్మెకు దిగనున్నట్లు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యుఎఫ్‌బియు) ప్రకటించింది. ఈ నేపథ్యంలో చాలా బ్యాంకులు ఈ సమాచారాన్ని ముందుగానే వినియోగదారులకు తెలియజేశాయి. అయితే ఐసిఐసి, హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్ తదితర ప్రైవేటు బ్యాంకులు ఈ సమ్మెలో పాల్గొనడం లేదని ప్రకటించాయి. ఎఐబిఓసిలో 9 యూనియన్లున్నాయి. ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కన్ఫెడరేషన (ఎఐబిఓసి), ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్(ఎఐబిఇఎ), నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ బ్యాంక్ వర్కర్స్(ఎన్ఓబిడబ్లు) మొదలైన యూనియన్లు ఎఐబిఓసిలో భాగస్వాములుగా ఉన్నాయి. బ్యాకుల ఏకీకరణతో బ్యాంకు సిబ్బందికి సమస్యలు తలెత్తుతాయని యూనియన్లు వాదిస్తున్నాయి.

వినాయక చవితికి డెల్ ఆఫర్స్

న్యూఢిల్లీ: ప్రముఖ ఐటి సంస్థ డెల్ రాబోయే వినాయక చవితి సందర్భంగా వినియోగదారులకు ప్రత్యేక ఆఫర్లు ప్రకటించింది. డెల్ పీసీలు, డెస్క్ టాప్‌లపై ఈ అద్భుతమైన ఆఫర్లు అందనున్నాయి. వినియోగాదారుల అవసరాలు, తమ ప్రియమైనవారికి కానుకలు అందించాలనుకునే వారికోసం ఈ ఆఫర్లు అందించనుంది. దీనిలో భాగంగా ఆగస్టు 18 నుంచి 29 వరకూ డెల్ నోట్ బుక్స్, డెస్క్ టాప్స్, ఆల్‌ఇన్ వన్ కొనుగోలు చేసే ఖాతాదారులకు రూ. 2,000 విలువచేసే షాపింగ్ ఓచర్స్‌తో పాటు, రూ. 5,999 విలువగల అదనపు వారెంటీని అందించనున్నట్లు సంస్థ ప్రకటించింది.

ట్రాన్ ఎక్స్‌టీఎంను ఆవిష్కరించిన స్మార్ట్ ట్రాన్



న్యూఢిల్లీ: ప్రముఖ స్మార్ట్ ట్రాన్ సంస్థ తాజాగా గ్లోబల్ టెక్నాలజీ ఓఈఎం, ఎల్ఓటీ బ్రాండ్ స్మార్ట్‌ట్రాన్‌ను ఆవిష్కరించింది. అత్యంత సమర్థవంతంగా పనిచేసే ఈ వ్యవస్థ వ్యక్తిగతమైన పనులు, గృహం, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలతో అనుసంధానమై ఉంది. ఇటువంటి సేవ ఆధారంగా వినియోగదారునికి మరింత మేలు జరగనుంది. ఈ సందర్భంగా స్మార్ట్‌ట్రాస్ వ్యవస్థాపకలు, చైర్మన్ మహేష్ లింగారెడ్డి మాట్లాడుతూ నూతన వ్యవస్థను రూపొందించేందుకు స్మార్ట్ ట్రాన్ రెండు సంవత్సరాల నుంచి ప్రయత్నిస్తోంది. ఇప్పటికి సంస్థ కల నెరవేరింది. దీంతో వినియోగదారులకు మరింత ప్రయోజనం చేకూరనుందన్నారు.

రూ. 5 వేల వరకూ తగ్గిన శాంసంగ్ ఫోన్ల ధర

న్యూఢిల్లీ: మిడ్ రేంజ్ లో తాము అందిస్తున్న పాప్యులర్ ఫోన్లు ఏ5, ఏ7 ధరలను రూ. 5 వేల వరకూ తగ్గిస్తున్నట్టు శాంసంగ్ ప్రకటించింది. ఈ సంవత్సరం ప్రారంభంలో విడుదలైన గెలాక్సీ ఏ5 వేరియంట్ ధరను రూ. 26,999 నుంచి రూ. 22,900కు గెలాక్సీ ఏ7 ధరను రూ. 30,900 నుంచి రూ. 25,900కు తగ్గిస్తున్నట్టు తెలిపింది. ఇండియాలో పండగ సీజన్ అమ్మకాలపై ప్రత్యేక దృాఎష్టిని పెట్టామని, ధరల తగ్గింపుతో ఈ స్మార్ట్ ఫోన్ల విక్రయాలు గణనీయంగా పెరుగుతాయని భావిస్తున్నట్టు తెలిపింది. కాగా, మార్చిలో మార్కెట్లోకి వచ్చిన వేళ ఏ5 ధర రూ. 28,990 కాగా, ఏ7 ధర రూ. 33,490గా ఉందన్న సంగతి తెలిసిందే. ఈ ఫోన్లలో 16 ఎంపీ ఫ్రంట్ కెమెరా, 32 జీబీ ఇన్ బిల్ట్ స్టోరేజ్, ఫింగర్ ప్రింట్ స్కానర్, యూఎస్బీ టైప్-సి పోర్టు, 1.9 జీహెచ్ ఆక్టా కోర్ ఎస్ఓసీ ప్రాసెసర్ తదితరాలు కామన్ కాగా, ఏ5 5.2 అంగుళాలు, ఏ7 5.7 అంగుళాల స్క్రీన్ తో లభిస్తాయి.

మ్యూచువల్ ఫండ్స్ కురిపించే లాభాలు!

- పెట్టుబడికి అధిక లాభాలను అందిస్తున్న మ్యూచువల్ ఫండ్స్
- స్టాక్ మార్కెట్‌కన్నా మేలైన రిటర్న్స్
- రిస్క్ అధికంగా ఉన్నా రాబడి పుష్కలం
- దీర్ఘకాల ఇన్వెస్ట్‌మెంట్స్ అయితే మేలంటున్న నిపుణులు

హైదరాబాద్: పెట్టుబడికి అందుబాటులో ఉన్న సాధనాల్లో ఈక్విటీలు అధిక రాబడులను అందిస్తున్నాయి. గణాంకాలను పరిశీలిస్తే ఇదే తెలుస్తుంది. ఎవరికి వారు నేరుగా స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేయడం కంటే నిపుణులు నిర్వహించే మ్యూచువల్ ఫండ్స్ మార్గాన్ని ఆశ్రయించడం మంచిది. మ్యూచువల్ ఫండ్స్ లో ఈక్విటీ (షేర్లు), డెట్ (బాండ్లు), ఈ రెండూ కలిసిన బ్యాలన్స్ ఫండ్స్ అంటూ ఉన్నాయి. ఇంకా వీటిలోనూ చాలా రకాల వైవిధ్యంతో కూడిన పథకాలున్నాయి. వేలాది ఫండ్ పథకాల్లో ఏవి మెరుగైన రాబడులను ఇస్తున్నాయో తెలుసుకుంటే నచ్చిన పథకాల్లో సిప్ విధానంలో ఇన్వెస్ట్ చేసుకోవచ్చు.

నేరుగా స్టాక్ మార్కెట్లలో పెట్టుబడి పెట్టడం అన్నది అంత తేలిక వ్యవహారం కాదు. పెట్టుబడికి ఎంచుకునే స్టాక్స్ నాణ్యమైనవి, ఆర్థికంగా బలమైనవి, మంచి యాజమాన్యం గలవి ఇలా ఎన్నో అంశాలను చూడాల్సి ఉంటుంది. సాధారణ ఇన్వెస్టర్లకు ఇది కష్టమైన పని. కానీ, మ్యూచువల్ ఫండ్స్ మేనేజర్లకు ఇది సులభమైన పని. ఎందుకంటే వారు ఇందులో నిష్ణాతులు. కావాల్సిన సమాచారాన్ని అవసరమైతే కంపెనీ నుంచి తెప్పించుకుని, తగిన పరిశోధన తర్వాత మంచి రాబడులను ఇచ్చే అవకాశం ఉన్న కంపెనీ షేర్లలో పెట్టుబడులు పెడతారు. ఇది కాకుండా షేర్లను కొన్న వెంటనే రాబడులు రావు. నిరంతరం ఆ కంపెనీ పనితీరును పరిశీలిస్తూ ఉండాలి. అవసరమైతే ఎప్పుడు విక్రయించాలో కూడా తెలిసి ఉండాలి. ఇవన్నీ నిపుణులకు సాధ్యమయ్యే పనులు. అందుకే స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టాలనుకునే వారు మ్యూచువల్ ఫండ్స్ మార్గంలో వెళ్లడం వల్ల ఒకింత రక్షణ ఉంటుంది.

ప్యూర్ ఈక్విటీ ఫండ్స్: 100 శాతం నిధులను షేర్లలోనే పెడతారు. కనుక రిస్క్ అధికంగా ఉంటుంది. స్వల్పంగా రిస్క్ తగ్గించేందుకు వీటిలోనూ స్థిరత్వం ఎక్కువగా ఉండే బ్లూచిప్ కంపెనీల్లో పెట్టే లార్జ్ క్యాప్ ఫండ్స్, ఆటుపోట్లు అధికంగా ఉండే మిడ్, స్మాల్ క్యాప్ (అంటే మార్కెట్ విలువ మధ్యస్థం, తక్కువగా ఉన్నవి) స్టాక్న లో ఇన్వెస్ట్ చేసే మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ ఫండ్స్ అంటూ వేర్వేరుగా ఉన్నాయి.

ఈక్విటీ ఫండ్స్ విభాగంలో గత ఏడాది కాలంలో అధిక రాబడులను ఇచ్చిన ఫండ్ ఐడీఎఫ్ సీ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్. 44.13 శాతం రాబడులను అందించింది. మూడేళ్ల కాలంలో రాబడులు వార్షిక ప్రాతిపదికన 19 శాతంగానే ఉన్నాయి. ఐదేళ్లలో 15 శాతంగా ఉన్నాయి. పెట్టుబడులకు కేవలం ఏడాది పనితీరు ప్రామాణికంగా చూడకూడదు. కనీసం మూడేళ్ల నుంచి ఐదేళ్ల పాటు స్థిరమైన పనితీరును పరిగణనలోకి తీసుకోవాలి. ఈ ఫండ్ మూడేళ్లలో 19 శాతం అంటే మంచి రిటర్నులను ఇచ్చినట్టే. కానీ, మూడేళ్లు, ఐదేళ్లలో ఇంతకంటే మెరుగ్గా ఇచ్చిన ఫండ్స్ చాలా ఉన్నాయి.

- డీఎస్ పీ బ్లాక్ రాక్ నేచురల్ రీసోర్సెస్ అండ్ న్యూ ఎనర్జీ ఫండ్ కూడా ఏడాదిలో 41.68 శాతం మూడేళ్లలో 24.41 శాతం, ఐదేళ్లలో 20.69 శాతం రాబడులను అందించింది.
- రిలయన్స్ బ్యాంకింగ్ ఫండ్ ఏడాదిలో 40 శాతం, మూడేళ్లలో 21.57 శాతం, ఐదేళ్లలో 22.37 శాతం చొప్పున వార్షిక రిటర్నులను ఇచ్చింది.
- రిలయన్స్ స్మాల్ క్యాప్ ఫండ్ ఏడాదిలో 39.76 శాతం, మూడేళ్లలో 27.69 శాతం, ఐదేళ్లలో 32.99 శాతం రిటర్నులను ఇచ్చింది.



- ఎల్ అంట్ టీ మిడ్ క్యాప్ ఫండ్ రాబడులు ఏడాదిలో 37.75 శాతం, మూడేళ్లలో 27.29 శాతం, ఐదేళ్లలో 29 శాతంగా ఉన్నాయి.
- ఎల్ అండ్ టీ ఇన్ ఫ్రా ఫండ్ ఏడాదిలో 36.45 శాతం, మూడేళ్లలో 20.94 శాతం, ఐదేళ్లో 21.72 శాతం చొప్పున రాబడి ఇచ్చింది.
- మిరే అస్సెట్ ఎమర్జింగ్ బ్లూ చిప్ ఫండ్ గడిచిన ఏడాది కాలంలో 34.55 శాతం, మూడేళ్లలో 29.68 శాతం, ఐదేళ్లలో 32.62 శాతం చొప్పున లాభాలను అందించింది.
- ఐడీఎఫ్ సీ స్టెర్లింగ్ ఈక్విటీ ఫండ్ ఏడాదిలో 33.68 శాతం, మూడేళ్లలో 20.72 శాతం, ఐదేళ్లలో 22.10 శాతం చొప్పున రాబడులను ఇచ్చింది.
- కెనరా రొబెకో ఎమర్జింగ్ ఈక్విటీస్ ఫండ్ ఏడాదిలో 32.29 శాతం, మూడేళ్లలో 26.43 శాతం, ఐదేళ్లలో 30.29 శాతం రాబడులను అందించింది.
- ఎస్ బీఐ స్మాల్ అండ్ మిడ్ క్యాప్ ఫండ్ ఏడాదిలో 31.69 శాతం, మూడేళ్లలో 30.79 శాతం, ఐదేళ్లలో 33.28 శాతం చొప్పున రాబడినిచ్చింది.
- మోతీలాల్ ఓస్వాల్ మోస్ట్ ఫోకస్డ్ మల్టీక్యాప్ 35 ఫండ్ ఏడాదిలో 30.66 శాతం, మూడేళ్లలో 28 శాతం రాబడులను అందించింది.
- హెచ్ డీఎఫ్ సీ మిడ్ క్యాప్ అపార్చునిటీస్ ఏడాదిలో 33 శాతం, మూడేళ్లలో 23 శాతం, ఐదేళ్లలో 27 శాతం చొప్పున రాబడి అందించింది.
- కోటక్ ఎమర్జింగ్ ఈక్విటీ స్కీమ్ ఏడాదిలో 26 శాతం, మూడేళ్లలో 25 శాతం, ఐదేళ్లలో 26 శాతం లాభాలను ఇచ్చింది.
- ఫ్రాంక్లిన్ ఇండియా స్మాలర్ కంపెనీస్ ఫండ్ ఏడాదిలో 24 శాతం, మూడేళ్లలో 24 శాతం, ఐదేళ్లలో 32 శాతం చొప్పున రాబడులు ఇచ్చింది.
- డీఎస్ పీ బ్లాక్ రాక్ స్మాల్ అండ్ మిడ్ క్యాప్ ఫండ్ ఏడాదిలో 27 శాతం, మూడేళ్లలో 22 శాతం, ఐదేళ్లలో 25 శాతం రాబడులు ఇచ్చింది.

ట్యాక్స్ సేవింగ్స్ ఫండ్స్ (ఈఎల్ఎస్ఎస్)

- ఎస్ బీఐ ట్యాక్స్ అడ్వాంటేజ్ ఫండ్ సిరీస్ 2 ఏడాది కాలంలో 32.40 శాతం, మూడేళ్లలో 21.70 శాతం, ఐదేళ్లలో 26.89 శాతం చొప్పున లాభాలను అందించింది.
- డీఎస్ పీ బ్లాక్ రాక్ ట్యాక్స్ సేవర్ ఫండ్ ఏడాదిలో 30 శాతం, మూడేళ్లలో 19 శాతం, ఐదేళ్లలో 23 శాతం వరకు రాబడులను ఇచ్చింది.
- రిలయన్స్ ట్యాక్స్ సేవర్ ఫండ్ ఏడాదిలో 27 శాతం, మూడేళ్లలో 17 శాతం, ఐదేళ్లలో 23 శాతం లాభాలను ఇచ్చింది.
- ఎల్ అండ్ టీ ట్యాక్స్ అడ్వాంటేజ్ ఫండ్ ఏడాదిలో 27.49 శాతం, మూడేళ్లలో 18 శాతం, ఐదేళ్లలో 20 శాతం చొప్పున లాభాలను పంచింది.

డెట్ ఫండ్స్

- యూటీఐ గిల్ట్ అడ్వాంటేజ్ ఫండ్ ఏడాది కాలంలో 15 శాతం, మూడేళ్లలో 13 శాతం, ఐదేళ్లలో 11 శాతం చొప్పున రాబడి ఇచ్చింది.
- ఎస్ బీఐ మ్యాగ్నమ్ గిల్ట్ ఫండ్ లాంగ్ టర్మ్ ఏడాదిలో 13.76 శాతం, మూడేళ్లలో 13.62 శాతం, ఐదేళ్లలో 12 శాతం లాభాలను అందించింది.
- ఫ్రాంక్లిన్ ఇండియా లైఫ్ స్టేజ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ ఏడాదిలో 13 శాతం, మూడేళ్లలో 12 శాతం, ఐదేళ్లలో 12 శాతం చొప్పున రాబడి ఇచ్చింది.

ఈక్విటీ ఫండ్స్: లార్జ్ క్యాప్ ఫండ్స్: ఈక్విటీ మార్కెట్ విలువ అధిక స్థాయిలో ఉన్న కంపెనీల్లో ఇన్వెస్ట్ చేస్తాయి. అధిక రిస్క్ వద్దనుకునే వారికి ఇవొక చాయిస్. రాబడులు మోస్తరుగా ఉంటాయి.

మిడ్, స్మాల్ క్యాప్ ఫండ్స్: మార్కెట్ విలువ మధ్యస్థం, తక్కువ ఉన్న కంపెనీల్లో ఇన్వెస్ట్ చేస్తాయి. అధిక రిస్క్ తీసుకునే వారి కోసం ఇవి. రాబడులు కూడా అధికంగానే ఉంటాయి.

డైవర్సిఫైడ్ ఫండ్స్: భిన్న రంగాలకు చెందిన కంపెనీల్లో లార్జ్, మిడ్, స్మాల్ క్యాప్ కంపెనీల్లో ఇన్వెస్ట్ చేస్తుంటాయి. దీంతో రిస్క్ మధ్యస్థంగా ఉంటుంది. రాబడులు కూడా సగటు కంటే ఎక్కువే ఉంటాయి.

చంద్రబాబు మాట్లాడితే జనం నవ్వుతారు

ఎంపీ మేకపాటి

నంద్యాల, మేజర్‌న్యూస్ :ఏపీ సీఎం చంద్రబాబు ప్రజాస్వామ్య వ్యవస్థను భ్రష్టుపట్టించారని వైసీపీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు లాంటి వాళ్లు రాజకీయాల్లో ఉన్నాళ్లు ప్రజాస్వామ్య మనుగడ కష్టాల్లో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫిరాయింపుదారులకు పదవులు ఇచ్చి ప్రజాస్వామ్య విలువలను కాలరాశారని ధ్వజమెత్తారు. ఓటుకు కోట్లు కేసు నుంచి తప్పించుకునేందుకు రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని దుయ్యబట్టారు. చంద్రబాబు వల్లే రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాలేదని ఆరోపించారు. వాడుకుని వదిలేయడం చంద్రబాబు నైజమని, నంద్యాల ప్రజలు ఇవన్ని గమనించాలని కోరారు. పిల్లనిచ్చి పెళ్లి చేసిన మామకే వెన్నుపోటు పొడిచారని గుర్తు చేశారు. ఆ సమయంలో ఎన్టీఆర్ తనయుడు హరికృష్ణకు మంత్రి పదవి ఇచ్చారని, ఎమ్మెల్యే అయిన మంత్రి పదవి నుంచి హరికృష్ణను తప్పించారని తెలిపారు. మంత్రి అఖిలప్రియకు కూడా అదే పరిస్థితి వస్తుందని అభిప్రాయపడ్డారు. నంద్యాల ఉప ఎన్నికలకు చంద్రబాబే కారణమన్నారు. శోభా నాగిరెడ్డి బతికుంటే భూమా నాగిరెడ్డి పార్టీ మారేవారు కాదని చెప్పారు. వైఎస్ కుటుంబంతో భూమా కుటుంబానికి చాలా అనుబంధం ఉందని, అందుకే ఆ కుటుంబానికి మూడు ఎమ్మెల్యే సీట్లు ఇచ్చారని గుర్తుచేశారు. వైఎస్ జగన్ నైతిక విలువలు పెంపొందిస్తుంటే చంద్రబాబు కాలరాస్తున్నారని మండిపడ్డారు. శిల్పా చక్రపాణిరెడ్డితో జగన్ రాజీనామా చేయించినా.. 21 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలతో చంద్రబాబు రాజీనామా చేయించలేదని తెలిపారు.

విలువల గురించి చంద్రబాబు మాట్లాడితే ప్రజలు నవ్వుకుంటారని ఎద్దేవా చేశారు. జిల్లాకో రకంగా మాట్లాడటం చంద్రబాబుకు అలవాటన్నారు. నంద్యాలలో కండువాలు లేకుండా ప్రచారం చేయాలని బీజేపీ నేతలకు చెబుతున్నారని, కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో మాత్రం కండువాలు వేసుకోవాలట అని మేకపాటి అన్నారు. ముస్లింలు, దళితులు, కాపులు, బలహీనవర్గాలు ఎప్పుడూ వైసీపీ వెంట ఉంటారని చెప్పారు. నంద్యాలలో శిల్పా మోహన్‌రెడ్డి గెలుపు ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు

'ఉత్కళ్' ప్రమాదంలో విద్రోహ కోణం?

- రంగంలోకి దిగిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు
- సిబ్బంది నిర్లక్ష్యమేనంటూ ఆడియో క్లిప్ వైరల్



ముజఫర్‌నగర్: ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదం వెనుక ఉగ్రకోణం ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దాంతో యూపీలో యాంటీ టెర్రరిస్టు స్క్వాడ్ బృందాలు రంగంలోకి దిగాయి. రైల్వే ట్రాక్ విరిగి ఉందని, దీనికి గ్యాస్ కట్టర్‌ను ఉపయోగించారని ప్రాథమిక సమాచారం బట్టి తెలుస్తోంది. దీంతో కుట్ర కోణంపై కూడా అనుమానాలు బలపడుతున్నాయి. మరోవైపు ఘటనపై రైల్వే శాఖ విచారణకు ఆదేశించింది. ప్రమాదంలో ఎస్-1 నుంచి ఎస్-10 బోగీలతో, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ కోచ్‌లు కూడా దెబ్బతిన్నాయి. ఉత్కల్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ప్రదేశంలో సహాయకచర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గ్యాస్ వెల్డర్లతో రైల్వే సిబ్బంది పట్టాలను సరిచేస్తున్నారు. క్షతగాత్రులను వివిధ ఆస్పత్రులకు తరలించారు. వారికి వైద్య చికిత్స కొనసాగుతోంది. రైలు ప్రమాదాల నివారణకు రైల్వే శాఖ చర్యలు తీసుకుంటుదని చెబుతున్నా.. ఆచరణలో మాత్రం అది అమలు కావడంలేదు. పూరీ నుంచి హరిద్వార్ వెళుతున్న కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ నిన్న సాయంత్రం ఉత్తరప్రదేశ్, ముజఫర్‌నగర్‌కు 40 కిలోమీటర్ల దూరంలోని కటౌలీ వద్ద పట్టాలు తప్పింది. మొత్తం 10 బోగీలు పక్కకు ఒరిగిపోయాయి. రైలు ప్రమాదంలో 23 మృత దేహాలను బయటకు తీశారు. సుమారు 100 మంది వరకు గాయపడ్డారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. ఉత్తర ప్రదేశ్ లో కళింగ ఉత్కల్ ఎక్స్ ప్రెస్ ప్రమాదంపై దర్యాప్తు ముమ్మరం చేశారు అధికారులు. ప్రమాదానికి ట్రాక్ నిర్వహణ పనులే కారణమని అనుమానాలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో ఓ ఆడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.


సిబ్బంది నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమంటూ ఇద్దరు అధికారులు మాట్లాడుకోవటం 15 నిమిషాల ఆ ఆడియో క్లిప్‌లో స్పష్టంగా ఉంది. ఘటనా స్థలంలో ఓవైపు పనులు జరుగుతుండగా, అప్రమత్తంగా ఉండాల్సిన సిబ్బంది నిర్లక్ష్యం వహించారని, పెట్రోలింగ్ కూడా సరిగ్గా నిర్వహించలేదని అందులో ఓ వ్యక్తి తెలిపారు. వెల్డింగ్ పనులు చేసిన సిబ్బంది ఒక చోట పట్టా కూడా బిగించకుండానే వెళ్లిపోయారు. బహుశా అదే ప్రమాదానికి కారణమై ఉంటుంది అని అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాగే పట్టాల పై కొన్ని పరికరాలను వదిలి వెళ్లినట్లు కూడా వాళ్లు మాట్లాడుకున్నారు. అలాంటి సమయంలో కనీసం ఎర్ర జెండా అయినా వాళ్లు (సిబ్బంది) ఉంచాల్సింది అని ఆయన చెబుతుండటం గమనించవచ్చు. ఇక ఘటన బాధ్యులుగా జూనియర్ ఇంజనీర్‌తోపాటు అధికారులందరూ విచారణ ఎదుర్కొనే అవకాశం ఉందంటూ మరో అధికారి మాట్లాడటం ఆ క్లిప్‌లో ఉంది. మొత్తానికి నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమన్న స్పష్టత ఇచ్చిన ఈ అధికారుల సంభాషణ వైరల్ అవుతుండగా, ఆడియో క్లిప్‌పై విచారణ చేపట్టినట్లు రైల్వే బోర్డు అధికారి మహ్మద్ జమ్‌షెడ్ తెలిపారు. ఉత్తర ప్రదేశ్ ముజఫర్ నగర్, ఖతౌలి వద్ద 14 బోగీలు పట్టాలు తప్పటంతో 24 మంది మృతి చెందిన విషయం తెలిసిందే.

చేతనైతే పార్టీని చీల్చు
శరద్ యాదవ్‌కు నితీశ్ చాలెంజ్



పాట్నా : తానే నిజమైన జనతా దళ్ (యు) అధినేతనని శరద్ యాదవ్ పేర్కొనడాన్ని తప్పు పట్టిన బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ చేతనైతే పార్టీని చీల్చి చూపించాలని చాలెంజ్ విసిరారు. 'మీ వల్ల అయితే జేడీ (యూ)ను చీల్చండి. కనీసం మూడింట రెండు వంతుల మెజారిటీ ఉందని చూపించండి' అని ఆయన అన్నారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంలో చేరాలని నిర్ణయం తీసుకున్న తరువాత ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. శరద్ యాదవ్ వర్గంలో ఉన్నారన్న కారణంగా రాజ్యసభ సభ్యుడు అలీ అన్వర్, మరి 21 మంది పార్టీ నాయకులను నితీశ్ కుమార్ సస్పెండ్ చేయడాన్ని శరద్ యాదవ్ తీవ్రంగా ఆక్షేపించిన సంగతి తెలిసిందే. పార్టీ సహ వ్యవస్థాపకుడిగా ఉన్న శరద్ యాదవ్‌ను ఇప్పటికీ సస్పెండ్ చేయలేదన్న సంగతి తెలిసిందే. అయితే, రాజ్యసభలో పార్టీ పక్ష నేత హోదా నుంచి మాత్రం నితీశ్ ఆయనను తొలగించారు. ఎమ్మెల్యేల్లో 71 మంది, కౌన్సిల్‌లో 30 మంది, ఇద్దరు లోక్ సభ, 9 మంది రాజ్యసభ సభ్యులంతా ఐకమత్యంతో తనతోనే ఉన్నారని నితీశ్ చెబుతూ, వారిని ఎవరూ తన నుంచి దూరం చేయలేరని అన్నారు.


రూ. 4 కోట్ల సిగరెట్ల దోపిడీ
డ్రైవర్‌ను కొట్టి చోరీ చేసిన వైనం



హైదరాబాద్,మేజర్‌న్యూస్: హైదరాబాద్ నగర శివారులో బారీ దోపిడీ జరిగింది. రూ. 4 కోట్ల విలువైన సిగరెట్లతో వెళ్తున్న కంటైనర్‌ను కొందరు దుండగులు అడ్డుకున్నారు. డ్రైవర్‌ను చితకబాది తమతో పాటు తెచ్చుకున్న మరో కంటైనర్‌లో సిగరెట్లను నింపుకొని పరార య్యారు. వివరాలివి.. ముషీరాబాద్ నుంచి తిరుపతికి సిగరెట్ల లోడుతో వెళ్తున్న కంటైనర్‌ను పెద్ద అంబర్‌పేట్ వద్దకు రాగానే దుండగులు రెండు సుమోలతో అడ్డగించారు. మల్కాపూర్ శివారులో డ్రైవర్‌ను కిందకు దించి ఓ సుమోలో ఎక్కించుకొని వెళ్లి అడవిలో వదిలేసి వచ్చారు. డ్రైవర్ కళ్లకు గంతలు కట్టి లారీని చౌటుప్పల్ వైపు తీసుకెళ్లారు దొంగలు. కైతాపురం వద్ద కంటెయినర్ లోని సిగరెట్ సరుకును మరో లారీలోకి తరలించిన దొంగలు అటునుంచి పారి పోయారు. అనంతరం తమతో తెచ్చుకున్న మరో కంటైనర్‌లో సిగరెట్లను లోడ్ చేసుకుని పరారయ్యారు. ఈ దోపిడీలో సుమారు 20 మంది దుండగులు పాల్గొన్నట్లు తెలుస్తోంది. డ్రైవర్ చౌట్టుప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దుండగుల కోసం గాలింపు చర్యలు చేస్తున్నా రు.

ఎన్ఐఎ అంటే వాళ్లకు వణుకు

- కాశ్మీర్‌లో రాళ్లు రువ్వే ఘటనలు తగ్గాయి
- అది జాతీయ దర్యాప్తు సంస్థ పుణ్యమే!
- నక్సలిజం, ఉగ్రవాదం తగ్గుముఖం
- నక్సలిజం 35-40 శాతం తగ్గింది
- ఉగ్రవాదులకు నగదు అందించే మూలాలను అరికట్టాలి
- దేశ భద్రతపై కృతనిశ్చయంతో ఉన్నాం
- అరాచక శక్తులపై కఠిన చర్యలు
- కేంద్ర హోమ్ శాఖ మంత్రి రాజ్‌నాథ్



లక్నో : నిత్యం అశాంతి వాతావరణం ఉండే జమ్ము కాశ్మీర్ వంటి చోట్ల కొంత కాలంగా రాళ్లు రువ్వే ఘటనలు తగ్గాయని కేంద్ర హోమ్ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. అది జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) పుణ్యమేనని వ్యాఖ్యానించారు. గత మూడేళ్లుగా దేశంలో నక్సలిజం, ఉగ్రవాదం, తీవ్రవాదం తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు. లక్నోలో నూతనంగా నిర్మించిన ఎన్ఐఎ కార్యాలయ భవనం, నివాస సముదాయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్ఐఎ కారణంగా కొంత కాలంగా రాళ్ల దాడులు తగ్గాయన్నారు. నక్సలిజం, ఉగ్రవాదం, తీవ్రవాదంపై గెలుపు సాధించామని చెప్పారు. ఈశాన్య రాష్ట్రాల్లో తీవ్రవాదం 75 శాతం తగ్గుముఖం పట్టిందని, నక్సలిజం 35-40 శాతం తగ్గిందని తెలిపారు. నకిలీ కరెన్సీ, ఉగ్రవాదులకు నగదు అందించే మూలాలను అరికడితే ఉగ్రవాదానికి పెద్ద ఎదురుదెబ్బ అవుతుందన్నారు. ఆ పనిని ఎన్ఐఎ చేస్తోందన్నారు. ఉగ్రవాదులకు నగదు సహకారం అందించే వారికి ఎన్ఐఎ పేరు వింటేనే వణుకు పుడుతోందని రాజ్‌నాథ్ అన్నారు. దేశ భద్రతపై తాము కృతనిశ్చ యంతో ఉన్నామని, అరాచక శక్తులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలియజేశారు. విద్రోహుల ఆట కట్టించేందుకు ఎన్ఐఎ, రాష్ట్రాల ఏజెన్సీల మధ్య సమన్వయం అవసరమని ఆయన అన్నారు. ఎన్ఐఎ విశ్వసనీయ, ప్రతిష్ఠాత్మక దర్యాప్తు ఏజెన్సీగా పేరొందినని రాజ్‌నాథ్ చెప్పారు.

మన కోర్టులు ద్వంద్వ ప్రమాణాలను పాటిస్తున్నాయి : అరుణ్ జైట్లీ కీలక వ్యాఖ్యలు



ముంబయి : ఇండియాలో కోర్టులు ద్వంద్వ ప్రమాణాలను పాటిస్తున్నాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ కీలక వ్యాఖ్యలు చేశారు. కార్పొరేట్ వ్యవహారాల శాఖ నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొన్న జైట్లీ కార్యనిర్వాహక వ్యవస్థకు టైమ్ లైను పాటించడం తప్పనిసరి కాగా, న్యాయ వ్యవస్థకు మాత్రం అటువంటి నిబంధనలు లేవని అన్నారు. పార్లమెంట్ చట్ట రూపంలో రూపొందించిన టైమ్ లైన్ తమకు కేవలం మార్గదర్శకాలు తప్ప, తప్పనిసరి కాదని కోర్టులు పేర్కొంటున్నాయన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. న్యాయ శాఖ మంత్రిగా తనకు ఎదురైన అనుభవాలను వివరించిన ఆయన, సివిల్ ప్రొసీజర్ కోడ్‌ను ప్రభుత్వం సవరించినా, పరిస్థితిలో మార్పు రాలేదని తెలిపారు. ఇది న్యాయస్థానాల ద్వంద్వ ప్రమాణాలకు సంకేతమని జైట్లీ అన్నారు.

23 నుంచి తెలంగాణలో జనసేన శిబిరాలు

జనసైనికుల ఎంపిక చేయనున్న పవన్‌కళ్యాణ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో జనసేనపార్టీని క్షేత్రస్థా యిలో విస్తరించేందుకు జనసేనాని సన్నాహా లు చేస్తున్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై పూర్తి స్థాయిలో జనసేనాని దృష్టిసారిం చారు. దానిలో భాగంగానే ఇప్పటికే ఏపీలో జన సైనికుల ఎంపిక పూర్తి చేసిన ఆయన, త్వరలోనే తెలంగాణలోనూ జనసేన శిబిరాలు ఏర్పాటు చేయనున్నారు. ఈనెల 23న నిజామాబాద్‌లో, సెప్టెంబర్ 7న ఖమ్మంలో ఈ శిబిరాలు నిర్వహిస్తున్నట్టు జనసేన వర్గాలు తెలిపాయి. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ-మెయిల్, ఎస్ఎమ్ఎస్ ద్వారా శిబిరానికి సంబంధించిన వివరాలు తెలియజేయనున్నారు.

నేటి సాయంత్రంతో మైకులు బంద్...హోరా...హోరి ప్రచారానికి తెర

- మాటల తూటాలకు ఫుల్‌స్టాప్
- 23న నంద్యాల ఉప ఎన్నిక
- ఇక ఓటరు తీర్పుపైనే పార్టీల ఆశలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్:వచ్చే సాధారణ ఎన్నికలకు రెఫరాండంగా భావిస్తున్న నంద్యాల ఉప ఎన్నిక ప్రచారానికి ఇక సోమవారంనాటితో తెరపడనున్నది. ఈ రోజు సాయంత్రంతో మైకులు మూతపడనున్నాయి. హోరాహోరిగా మోహరించబడిన నేతలంతా తమ తమ స్వస్థలాలకు కదలిపోవాల్సి ఉంటుంది. ఈ నెల 23న నంద్యాల ఉప ఎన్నిక ఉన్న విషయం తెలిసిందే. దీంతో ఈ ఎన్నిక ప్రచారం పర్వానికి సోమవారం సాయంత్రంతో తెరపడనున్నది. ఇంకా ఎన్నికల ప్రచారానికి ఒకే రోజు గడువు ఉండటంతో రంగంలోకి దిగిన అన్ని పార్టీలో తమ ప్రచారాన్ని ఉధృతంచేశాయి. నంద్యాలలో ఆదివారంనాడు జోరు వాన కురుస్తున్నా టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్ పార్టీ నేతలు హోరా హోరి ప్రచారం సాగించారు. ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా ప్రధాన పార్టీలు ఈ ప్రచారపర్వంలో పాల్గొన్నాయి. ఈ ఎన్నికల కోసం నంద్యాలలో ఇప్పటికే రెండు సార్లు పర్యటించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల మరోసారి ఈ నెల 19 నుంచి పర్యటన ప్రారంభించారు. ఇక ప్రధాన ప్రతిపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గత 12 రోజులుగా నంద్యాలలోనే మకాం వేసి నంద్యాల పరిధిలోని మండలాలతోపాటు నంద్యాల పట్టణంలోని ప్రతి గల్లీ..గల్లీ చుట్టు కొట్టారు. ఇక ఈ ఎన్నికల్లో తన ప్రభావాన్ని చూపాలనుకొంటున్న కాంగ్రెస్ పార్టీ సైతం తమ అభ్యర్థి కోసం విస్తృ ప్రచారం చేసింది. ఈ పార్టీ నుంచి సీనియర్ నేతలు సైతం నంద్యాలలో ప్రచారం సాగించారు. మరోవైపు అధికార టీడీపీ, వైసీపీల నుంచి వివిధ సామాజిక వర్గాల నేతలు, ఎమ్మెల్యేలు నంద్యాలలో మకాం వేశారు. దీంతో నంద్యాల పరిధిలోని హోటళ్లు, లాడ్జిలు కిటకిట లాడే పరిస్థితి నెలకొంది. సోమవారంనాడు సాయంత్రంతో ఈ ఉప ఎన్నికల ప్రచారినికి తెరపడనుండటంతో ఇక స్థానికేతరులు నంద్యాలను వీడి వెళ్లాల్సి పరిస్థితి.

ప్రసంగాల మోత నుంచి నంద్యాల ఓటర్లకు ఉప సమనం

దివంగత ప్రధాని పీ.వీ.నర్సింహారావు లోక్‌సభసభ్యుడిగా ఎన్నికైన సమయంలో దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన నంద్యాల ఇప్పుడు తాజాగా ఉప ఎన్నికలతో రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ నెల 23వ తేదీన నంద్యాల ఉప ఎన్నికలు ఉండటంతో ప్రధాన పార్టీలైన టీడీపీ, వైసీపీల ప్రచార హోరా...హోరీగా కొనసాగుతోంది. ఇరు పార్టలకు చెందిన అగ్రనేతలు కథనం రంగంలోకి దిగడంతో నంద్యాల ఓటర్లను ఎవరు ప్రసన్నంచేసుకొంటారు అన్న దానిపై పూర్తి స్పష్టత రాని పరిస్థితి. ఈ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా అధికార టీడీపీ, ప్రతిపక్షం వైసీపీ నేతలు పట్టణంలో ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. రోడ్ షోలు, ఇంటింటి ప్రచారంతో దూసుకుపోతున్నారు. శనివారం నంద్యాలకు సీఎం చంద్రబాబు రానున్నారు. రెండు రోజుల పాటు ప్రచారం చేయనున్నారు. నంద్యాలలోనే మకాం వేసిన జగన్ కూడా ప్రచారం చేస్తున్నారు.

ఈ విమర్శలకు టీడీపీ నేతలు అదేస్థాయిలో కౌటర్లిస్తున్నారు. సీఎం చంద్రబాబు సైతం ప్రతిపక్షనేత వై.ఎస్.జగన్‌పై తనదైన శైలీలో విరుచుకుపడ్డారు. ఇప్పుడు సీన్ చివరికి చేరుకుంది. దీంతో నంద్యాల ఓటర్లకు ఈ ప్రసంగాల ద్వారా పార్టీ నేతల తిట్ల పురాణం వినే పరిస్థితి ఇక ఉండబోదు.

నంద్యాల ఓటర్లను కనువిందు చేసిన సినీ గ్లామర్ దూరం

నంద్యాల ఉప ఎన్నికల ప్రచారానికి సినీ గ్లామర్ సైతం తోడైన విషయం తెలిసిందే. టీడీపీ తరపున ఇప్పటికే సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ నంద్యాలంతా చుట్టిముట్టి ప్రచారం చేశారు. వైసీపీ తరపున ఇప్పటికే ఓ విడత ప్రచారం చేసిన సినీనటి, నగరి ఎమ్మెల్యే రోజా మళ్లీ రెండో విడతగా రోడ్‌షోలతో హోరెతిస్తున్నారు. సినీ కామెడియన్ వేణుమాధవ్ వంటి వారు సైతం ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇలా ఎక్కడో హైదరాబాద్‌లో ఉండే ఈ సినీ తారలు నంద్యాల ఉప ఎన్నికల పుణ్యామా అని ఈ ప్రాంత ఓటర్లకు దర్శనమిచ్చారు. అయితే సోమవారంనాడు సాయంత్రం ఈ ప్రచారానికి తెరపడనుండటంతో ఇక నంద్యాల వాసులకు సినీ తారల సందడికి దూరమవ్వక తప్పని పరిస్థితి.

మొదటి పేజీ తరువాయి

తీవ్ర ఆందోళనలో బడుగులు

ఏకంగా 80శాతానికి పెంచి బీసీ సామాజిక వర్గంలో ఆశలు రేకెత్తించింది. కానీ గత రెండేళ్లుగా సబ్సిడీ రుణాలను అందించడంలో ప్రభుత్వం విఫలమైంది. దీంతో బీసీ సామాజిక వర్గం ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఏటా బీసీల సంక్షేమానికి పెద్ద పీట వేస్తామని, తీరా అధికారం చేపట్టి మూడేళ్లు గడిచిపోతున్నా.. ఇంత వరకు తమ అభివృద్ధిని పట్టించుకున్న నాథుడే లేడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ ఫెడరేషన్లకు 2016-17 వార్షిక బడ్జెట్‌లో తెలంగాణ ప్రభుత్వం రూ.110 కోట్లు నిధులను కెటాయించింది. అలాగే బీసీ కార్పొరేషన్‌కు రూ.140 కోట్లు కెటాయించింది. గత ఏడాది కెటాయించిన నిధులను ఇంత వరకు విడుదల చేయక పోవడంతో బీసీ నిరుద్యోగులు పడిగాపులు కాస్తున్నారని చెప్పారు. ఫెడరేషన్లతో పాటు బీసీ కార్పొరేషన్‌లో సబ్సిడీ రుణాలకోసం చేసుకున్న దరఖాస్తు దారుల్లోనూ ఆందోళన నెలకొంది. కాగా... ఫెడరేషన్లలోని ఆయా కులవృత్తులను ఆధునీకరించేందుకు ప్రభుత్వం ముందుగానే ప్రణాళికలు సిద్దం చేసింది.

ప్రస్తుతం మారుతున్న కాల పరిస్థితులకు అనుగుణంగా కుల వృత్తుల ద్వారా అందించే సేవలను ఆధునీకరించే చర్యలు చేపట్టనున్నట్లు కూడా ప్రభుత్వం వెల్లడించింది. తద్వారా ఆయా వృత్తుల వారు తగిన పారితోషికం, లబ్ది పొందేలా మార్పులు చేపట్టనున్నట్లు తెలిపింది. ఇప్పటికే ఈ ఫెడరేషన్లలోని ఒక్కో సభ్యుడికి రూ.1లక్ష లేదా రెండు లక్షల చొప్పున (15 మంది సభ్యులున్న) గ్రూపునకు రూ.15లక్షలు, లేదా 30లక్షలు 50శాతం సబ్సిడీతో అందిస్తోన్న విషయం తెలిసిందే. నూతన రాయితీ విధానంలో భాగంగా బీసీ కార్పొరేషన్ ద్వారా 2015-16 నుంచి రా.1లక్ష-10లక్షల మధ్య 80-60శాతం సబ్సిడీలతో రుణాలు ఇస్తున్నారు. ప్రస్తుతం రజక, నాయీ బ్రాహ్మణ, వడ్డెర, సగర(ఉప్పర), వాల్మీకీ, బోయ, కృష్ణబలిజ- పూసల, భట్రాజు, విశ్వబ్రాహ్మణ, కుమ్మరి-శాలివాహన, మేదర, కల్లు గీతదారులకు ఫెడరేషన్లు ఉన్నాయి. కొత్తగా 2016-17 ఏడాదిలో సంచార జాతుల సంక్షేమం కోసం రూ. 5కోట్లు రూపాయలతో సంచార జాతుల సమాఖ్య లిమిటెడ్‌ను కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

వడ్డెర్లకు అనేక ప్రయాసాలకు ఓర్చి కఠినతరమైన వృత్తిని నిర్వహిస్తుండడంతో వారి గ్రూపులకు ప్రొక్లెయిన్లు వంటి వాటిని రుణాల ద్వారా అందజేయాలని నూతన ప్రణాళికలో భాగంగా ప్రతిపాదనలు కూడా సిద్దం చేశారు. వృత్తులను ఆధునీకరించి, ఆయా కులవృత్తుల వారు ఆర్థికాభివృద్ధి సాధించేలా బీసీ శాఖ ప్రణాళికలకు తుది రూపునిస్తున్నట్లు ప్రకటించింది. ప్రణాళికలు కాగితాలకే పరిమితం కాకుండా వాటిని అమలు చేస్తేనే ఆయా వర్గాలు ఆర్థికంగా బలోపేతం కాగలవన్న సత్యం పాలకులకు తెలియంది కాదు.

మండలి చైర్మన్ పదవి ముస్లింలకే



చూస్తున్నాయని, శిల్పా కుటుంబం ఓ సహకార సంఘం పెట్టి ఇబ్బందులు కలిగిస్తోందని తనకు ఇటీవలే తెలిసిందని, దానిపై విచారణ జరిపిస్తానని అన్నారు. అనుమతి లేకుండా సంఘాలు ఏర్పాటు చేసి ప్రజలను మోసం చేయాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శిల్పా కుటుంబీకులు ఏర్పాటు చేసిన సంఘం పేదలకు అప్పులిచ్చి, అధిక వడ్డీలను గుంజుతూ మోసాలకు, అక్రమాలకు పాల్పడుతోందని ఆరోపించారు. అభివృద్ధి చేసేవారికే ప్రజలు మద్దతిస్తారని, ఈ ఎన్నికల్లో గెలిచేది భూమా బ్రహ్మానందరెడ్డేనని అన్నారు. ఈ సందర్భంగా ఓ ఎమ్మెల్యేపై కొంతమంది ఫిర్యాదు చేయగా, తాను పరిశీలిస్తానని వారికి హామీ ఇచ్చారు.

శిల్పా సహకార సమితిలో రుణాలు తీసుకున్న వారు తిరిగి చెల్లించొద్దని, ఆ సమితి నిర్వహణ చట్టవిరుద్ధమని సీఎం అన్నారు.

కృష్ణమ్మ వెలవెల గోదావరి గలగల

చేరుకుంది. ఇంకా ఇన్ ఫ్లో 2947 క్యూసెక్కులుగా కొనసాగుతోంది.

పోచారం, కళ్యాణి, కౌలాస్ ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో ఈ ప్రాజెక్టులు పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకున్నాయి. ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 148 మీటర్లు కాగా, ప్రస్తుత నీటి మట్టం 144.32 మీటర్లు గా నమోదైంది. కడెం ప్రాజెక్టు కు వరద నీరు భారీగా వచ్చింది. కడెం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 700 అడుగులు కాగా, ప్రస్తుతం కడెం ప్రాజెక్టు నీటి మట్టం 694 అడుగులు చేరుకుంది. ప్రాజెక్టు ఇన్ ఫ్లో 80 వేల క్యూసెక్కులుగా కొనసాగుతుండడంతో ఒకటి, రెండురోజుల్లో దిగువకు వరదనీరు వదిలే అవకాశాలున్నాయి. కడెం ప్రాజెక్టు దిగువ ప్రాంతాల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు. ఇన్ ఫ్లో పెద్ద మొత్తంలో కొనసాగుతుండడంతో కడెం ప్రాజెక్టు గేట్లు ఆదివారం సాయంత్రం వరకు తెరిచే అవకాశాలు లేకపోలేదని అధికారులు చెబుతున్నారు. భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతి పెరగడంతో, నీటి మట్టం పెరిగింది. దీంతో గోదావరి పరివాహక ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.

శ్రీరాంసాగర్, నిజాంసాగర్ లోకి భారీగా వరద నీరు

శ్రీరాంసాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో ఆయకట్టు రైతాంగం ఆనందంలో ఉన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 5వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 1055 అడుగులు కాగా, పూర్తి స్థాయి నీటిమట్టం 1091 అడుగులు కావడంతో ప్రాజెక్టు గేట్లను తెరిచే అవకాశాలున్నాయి. ప్రాజెక్టులో ప్రస్తుత నీటి నిల్వ 9.6 టీఎంసీలు, పూర్తి స్థాయి నీటినిల్వ 90 టీఎంసీలు.

నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 2974 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ 1.61 టీఎంసీలు కాగా పూర్తి స్థాయి నీటినిల్వ 17.8 టీఎంసీలు. నిజాంసాగర్ మండలంలోని కల్యాణి, సింగితం ప్రాజెక్టులు నిండిపోయాయి. కల్యాణి ప్రాజెక్టు 3 గేట్లు ఎత్తి 1500ల క్యూసెక్కులను మంజీరలోకి విడుదల చేస్తున్నారు. మంజీరలోకి 10 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది.

సింగితం ప్రాజెక్టు 3 గేట్లు ఎత్తి 1500 క్యూసెక్కుల నీటిని నిజాం సాగర్ కాలువకు విడుదల చేస్తున్నారు. కామారెడ్డి జిల్లాలోని కౌలాస్ నాలా ప్రాజెక్టు నిండు కుండలా మారింది. భారీగా వరద నీరు వస్తుండటంతో పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరువలో ఉంది. ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 455 మీటర్లు కాగా, పూర్తి స్థాయి నీటిమట్టం 458 మీటర్లు కావడంతో వరద ఉధృతి ఇలాగే కొనసాగితే పూర్తిస్థాయినీటిమట్టానికి చేరుకునే అవకాశాలున్నాయి.

మొదటి పేజీ తరువాయి

మీ ఓటే బ్రహ్మాస్త్రం

గమనార్హం. వైఎస్ జగన్ ప్రసంగం ఆయన మాటల్లోనే " ఈ మూడున్నరేళ్ల పాలనలో చంద్రబాబు చెప్పుకోవడానికి చేసిందేమీ లేదు, ఉప ఎన్నికలు వచ్చేదాక చంద్రబాబుగానీ, ఆయన మంత్రులుగానీ ఒక్కరోజైనా మీకు నంద్యాల రోడ్ల మీద కనిపించారా ఎప్పుడూ రాలేదు. ఎన్నికలకు ముందు ప్రతి పేదవాడికి మూడు సెంట్ల స్థలమిస్తాను, ప్రతి పేదవాడికి ఇల్లు కట్టిస్తానని చంద్రబాబు చెప్పారు. ఈ మూడున్నరేళ్ల పాలనలో మీకు కనీసం ఒక్క ఇళ్లైనా కట్టించారా? కట్టించలేదు. ఎన్నికల్లో ప్రతి పేదవాడికి సాగుభూమి ఇస్తానని చంద్రబాబు హామీ ఇచ్చి ఒక్క ఎకరం భూమి అయినా ఇవ్వలేదు. రేషన్ దుకాణాల్లో ఇంతకుముందు బియ్యం, కిరసనాయిల్, కందిపప్పు, పామాయిల్, గోధుమపిండి ఇలా పలురకాల వస్తువులు ఇచ్చేవారు. కానీ, చంద్రబాబు సీఎం అయ్యాక ఒక్క బియ్యం తప్ప ఏమీ ఇవ్వడం లేదు. ఆ దివంగత నేత, ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారి పరిపాలనలో నంద్యాలలో 21800 పెన్షన్ కార్డులు ఉండేవి. చంద్రబాబు సీఎం అయ్యాక పెన్షన్ కార్డులు చాలావరకు తగ్గుతూ వచ్చాయి. నంద్యాల ఉప ఎన్నిక రావడంతో మళ్లీ పెన్షన్ కార్డులను పెంచారు. ఎన్నికలు అయ్యాక అవి ఉంటాయో లేదో తెలియదు, ఎన్నికల సమయంలో మద్యాన్ని తగ్గిస్తాం, బెల్టు షాపులు లేకుండా చేస్తామని చంద్రబాబు చెప్పారు. ఈ మూడున్నరేళ్ల పాలనలో కనీసం ఒక్క బెల్టు షాపైనా చంద్రబాబు తగ్గించారా? లేదు. పైగా మద్యం అమ్మకాలు నెలనెలా సంవత్సరం సంవత్సరం పెరుగుతూనే ఉన్నాయి. ఇప్పుడు మద్యం హౌస్ డెలివరీ ఇచ్చే పరిస్థితి వచ్చింది. జాబు రావాలంటే బాబు రావాలి' అని ఎన్నికల్లో చంద్రబాబు జోరుగా ప్రచారం చేశారు. జాబు రాకపోతే ఇంటింటికి రూ. రెండువేల నిరుద్యోగభృతి ఇస్తానన్నారు. కానీ జాబు రాలేదు. భృతి ఇవ్వలేదు. నిరుద్యోగ భృతి ఇవ్వకుండా ఈ 38 నెలల కాలంలో ప్రతి ఇంటికి రూ. 76వేల చొప్పున చంద్రబాబు బకాయి పడ్డారు. డ్వాక్రా మహిళలకు రూ.14వేల కోట్ల రుణాలు పూర్తిగా మాఫీ చేస్తానని హామీ ఇచ్చి చంద్రబాబు మోసం చేశారు. రైతు రుణాలు పూర్తిగా మాఫీ చేస్తానని, రూ. 87,612 కోట్ల రుణాలు బేషరతుగా మాఫీ చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. బ్యాంకుల్లో బంగారం ఇంటికి రావాలంటే బాబు రావాలని ప్రచారం చేశారు. బ్యాంకుల్లోని మీ బంగారం ఇంటికొచ్చిందా? రాలేదు. రైతులకు రుణమాఫీ జరగలేదు. ఫీజులు పెరిగినా కేవలం ముష్టివేసినట్టు చంద్రబాబు రూ. 30 నుంచి 35వేలు రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నారు. దీంతో పేదవాళ్లు అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఇలాంటి మోసపూరిత, అన్యాయమైన పాలన కావాలా? వద్దు. చంద్రబాబు నైజమే మోసం చేయడం, ఎన్నికల ముందు పదవిలోకి రావడం కోసం ఇష్టానుసారంగా హామీలు గుప్పించారు. మూడేళ్ల కిందట చంద్రబాబు కర్నూలు వచ్చినప్పుడు కర్నూలుకు కొత్త ఎయిర్ పోర్టు, కర్నూలు స్మార్ట్ సిటీ, ట్రిపుల్ ఐటీ, ఉర్దూ యూనివర్సిటీ, స్విమ్స్ తరహా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కర్నూలులో ఫుడ్ పార్క్ అంటూ ఊదరగొట్టారు. ఇప్పుడు నంద్యాల ఉప ఎన్నిక ఉంది కాబట్టి చంద్రబాబు మళ్లీ అరిగిపోయిన టేప్ రికార్డర్ ఆన్ చేశారు. ఇష్టానుసారంగా మోసపూరిత వాగ్దానాలు గుప్పించే రాజకీయ నాయకులను ప్రశ్నించినప్పుడే రాజకీయ వ్యవస్థ బాగుపడుతుంది. చెప్పిన వన్నీ వినుకుంటూ పోతే రేపటి రోజున ప్రతి ఇంటికి మారుతీ కారు, కేజీ బంగారం ఇస్తామంటారు. మోసం చేసే ఇటువంటి వ్యక్తులకు గుణపాఠం చెప్పాలి. 'కర్నూలు జిల్లా ప్రజల సాక్షిగా ముఖ్యమంత్రి హోదాలో మూడేళ్ల కిందట ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా అందరినీ మోసం చేశారు. ఇలాంటి చంద్రబాబుకు బుద్ధి చెప్పేందుకు సమయం ఆసన్నమైంది. నంద్యాల ప్రజలు ఆయనకు వ్యతిరేకంగా ఓటు వేయాలి. ధర్మం, న్యాయం వైపు నిలిచి శిల్పా మోహన్‌రెడ్డిని గెలిపించాలి' అని జగన్ పిలుపునిచ్చారు.



‘ఉద్యోగాల కల్పనలో టిఆర్ఎస్ సర్కార్ విఫలం’

మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధిః తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యద ర్శి చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికి రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు కేవలం 10 వేల ఉద్యోగాలు భర్తీ మాత్రమే పూర్తయిందని విమర్శించారు. ఆదివారం వరంగల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ అధికారంలోకి వస్తే లక్షా ఏడు వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్న హామీతో అధికారంలకి వచ్చిన కెసిఆర్ ఇపుడు పట్టింపులేని ధోరణితో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. దీంతో నిరుద్యోగ యువతీ యువకులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. గురుకుల పాఠశాల ఉపాధ్యాయ ఉద్యోగాలలో భర్తీ కోసం నియమ నిబంధనలు అడ్డగోలుగా పెట్టడం సరికాదన్నారు. ప్రభుత్వ వైఖరిపై యువతలో తీవ్ర నైరాశ్యం నెలకొందన్నారు. నియంతలా వ్యవహరిస్తున్న సిఎం కెసిఆర్‌కు ప్రజలు బుద్ధిచెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రతిపక్షంలో ఉన్న ఎమ్మెల్యేలను చేర్చుకోవడం ద్వారా టిఆర్ఎస్ ప్రజలలో అపహస్యం పాలవుతుందని విమర్శించారు. ఎంపిలకు జాతీయ పార్టీ నాయకులకు సిఎం కెసిఆర్ కనీసం అపాయింట్‌మెంట్ కూడ ఇవ్వడం లేదన్నారు. ఎస్సీ సబ్‌ప్లాన్ పేరును మారిస్తే ఊరుకోమని హెచ్చరించారు. టిఆర్ఎస్ నాయకులు చేస్తున్న దోపిడీలపై ప్రజలలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలను నిర్వహింస్తామన్నారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు శ్రీనివాసరావు, కర్ణాకర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులు సామాజిక శాస్త్రవేత్తలుగా ఎదగాలి

- విద్య, వైద్య రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత
- నియోజకవర్గంలోని పాఠశాలలో మరమ్మతులకు రూ. 5 కోట్లు
- రాష్ట్రంలో 560 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశాం
- వచ్చే పది ఫలితాలలో జిల్లా రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా నిలుపాలి
- ప్రతి పాఠశాలకు దత్తత అధికారిని నియమిస్తాం
- రాష్ట్ర ఆర్థిక, పౌర సరఫరాల శాఖ మంత్రి ఈటెల రాజేందర్



కరీంనగర్ -సూర్యప్రధానప్రతినిధి:దేశం శరవేగంగా అభివృద్ధి సాధించాలంటే విద్యార్థులు భవిష్యత్తులో మంచి సామాజిక శాస్త్రవేత్తలుగా ఎదగాలని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటెల రాజేంధర్ అన్నారు. ఆదివారం కరీంనగర్ కలెక్టరేటు ఆడిటోరియంలో జిల్లాలో గత 2016-17 సంవత్సరంలో 10వ తరగతిలో 10 జిపిఎం, 9.8 జిపిఎ మార్కులు సాధించిన విద్యార్థులను వందశాతం ఉత్తీర్ణత సాధించిన పాటశాలల ప్రధానోపాద్యాయులను మంత్రి కలెక్టర్, యంపి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు గత సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలుచుట జిల్లా ప్రజలందరికి గర్వకారణంగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యం విషయంలో అధిక ప్రాధాన్యత నిస్తుందని అన్నారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మౌళిక వసతుల కల్పన, మరమ్మత్తులు పరికరాల కొనుగోలుకు ఒకే రోజు 10కోట్ల రూపాయలు మంజురు చేయించామని తెలిపారు. అలాగే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోని పాఠశాలలో కాంపౌండ్ వాల్స్ నిర్మాణం టాయిలెట్స్ నిర్మాణం, విద్యుత్తు సదుపాయం, గేట్లు ఇతర మౌళిక సదుపాయాలకు ఒక్కొక్క నియోజకవర్గానికి 4-5 కోట్లు మంజురు చేశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు,కార్పోరేట్ విద్యకన్న ప్రభుత్వ పాటశాలలో నాణ్యమైన మెరుగైన విద్యను అందిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూడు సంవత్సరాలలో 560 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిందని తెలిపారు. రేపటి మెరుగైన సమాజాభివృద్ధికి గత 10వ తరగతి పరిక్షలే నిదర్శనమని మంత్రి అన్నారు. గత పరిక్షలలో ఉత్తీర్ణత శాతంతో పాటు విద్య ప్రమాణాలు పెరిగినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులందరు పేద కుటుబాంల నుంచి వారేనని, వారందరికి తల్లితండ్రుల కష్ట సుఖాలు తెలిసి ఉంటాయని అందుకే ఒక లక్ష్యాన్ని నిర్దేశించికుని ఇప్పటి నుండే ప్రతి ఒక్కరు సివిల్ సర్వీసెస్ వైపు అడుగులు వేయాలని సూచించారు. అప్పుడే తమ తల్లితండ్రులు కన్న కలలు నెరవేరుతాయని మీ భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. జిల్లా అధికారులు, ఉపాద్యాయులు సమన్వయంతో కృషిచేసి జిల్లాను వచ్చే 10వ తరగతి ఫలితాలలో నంబర్ వన్ స్థానంలో నిలుపాలని కోరారు. అనంతరం విద్యార్థులను ఉపాద్యాయులను ఘనంగా సన్మానించారు. రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మేన్ రసమయి బాలకిషన్ మాట్లాడుతు నేటి విద్యార్థులు సమాజంలో సంస్కరణలు తెచ్చే భావిభారత పౌరులు కావాలని అన్నారు. ర్యాంకులు సాధించడం పెద్ద గొప్ప విషయం కాదని విద్యార్థులు పట్టుదలతో ప్రణాళికబద్దంగా చదివితే ఎన్ని ర్యాంకులైన సాధించవచ్చని అన్నారు. పార్లమెంట్ సభ్యులు వినోద్‌కుమార్ మాట్లాడుతు విద్యావ్యవస్థలో మార్పులు తీసుకు వచ్చుటకు కృషి చేస్తామని అన్నారు. ఎల్కతుర్తి మండలంలో ఎన్.సి.ఆర్. టి విద్యా సంస్థను నెలకొల్పుటకు కృషి చేస్తున్నామని తెలిపారు. కరీంనగర్ జిల్లా విద్యారంగంలో దేశానికే దిక్సుచి కావాలని అన్నారు. భూమి పుట్టినప్పడి నుండి 2 లక్షల భాషలు కనుమరుగైనాయని, ఇంగ్లీష్ మోజులో పడి తెలుగు భాషను మరువకుడదని అన్నారు.జిల్లాలో 7,324 మంది విద్యార్థులు 10వ తరగతి పరిక్షలు రాసి 16 మంది మాత్రమే 10జిపిఎ సాధించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కువ మంది 10జిపిఎ సాధించుటకు పరిష్కరామార్గాలు ఆలోచించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ ఆహ్మద్ మాట్లాడుతు ప్రతి పాఠశాలకు దత్తత అధికారిని నియమించి వారి పర్యవేక్షణలో ప్రత్యేక తరగతులు స్లిప్ టెస్టులు పిల్లలతో మాట్లాడించడం రోజు వ్రాయించే అలవాటు చేయించటం వల్ల 10వ తరగతి పరిక్షల్లో జిల్లా 2వ స్తానంలో నిలిచిందని తెలిపారు. గత పరిక్షల్లో జిల్లాలో 10జిపిఎ 16మంది 9.8 జిపిఎ 35 మంది సాధించారని కలెక్టర్ తెలిపారు. వారందరిని ఈ రోజు మంత్రిచే సన్మానిస్తున్నామని తెలిపారు. జిల్లాలో గంగాధర మోడల్ స్కూల్, తిమ్మపూర్ మండలం కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల జాతీయ స్వచ్ఛభారత్ పురస్కారానికి ఎంపికైందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలందరు పేద కుటుంబాలకు చెందిన వారని వారందరికి నాణ్యమైన విద్యనందించే భాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.ఈ సంవత్సరం కూడా గత సంవత్సరం లాగే ప్రతి పాఠశాలకు దత్త అధికారులను నియమించి 10వ తరగతి పరిక్ష ఫలితాలలో నంబర్ వన్ స్థానంలో నిలుచుటకు కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు. గత పరిక్షలో 10 జిపిఎ సాధించిన విద్యార్థులకు బాసర ట్రిపుల్ ఐటిలో సీట్లు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మేన్ తుల ఉమ, శాసన మండలి సభ్యులు నారాదాసు లక్ష్మణ్‌రావు, కరీంనగర్ శాసన సభ్యులు గంగుల కమలాకర్, నగర మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, గ్రంధాలయ సంస్థ చైర్మేన్ రవీందర్‌రెడ్డి, యంపిపి వాసాల రమేష్, జిల్లా విద్యాధికారి రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యనందించడమే టీచర్ల బాద్యత : మంత్రి లక్ష్మారెడ్డి



నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్: విద్యార్థులకు మంచి విద్య అందించే బాధ్యత ఉపాధ్యాయులేదనని మంత్రి లక్ష్మారెడ్డి అభిప్రాయ పడ్డారు. ఆదివారం జిల్లాలోని ఉర్కొండ మండలంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని జకినాలపల్లి, జగబోయినపల్లిలో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. జకినాలపల్లిలో హరితహారంలో భాగంగా గ్రామస్తులలో కలిసి మంత్రి మొక్కలు నాటారు. రూ. 3 లక్షలతో నిర్మించతలపెట్టిన జకినాలపల్లి యూపిఎస్ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో కోటి మొక్కలు నాటే కార్యక్రమం ఉద్యమంలా జరుగుతుందన్నారు. హరితహారంలో చెట్లు పెరిగి కాలుష్యం తగ్గుతుందని వానలు సకాలంలో కురిసి పంటలు బాగా పండుతాయని వివరించారు. ఇంకా వాతావరణ సమతౌల్యం ఏర్పడి ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో పాటు సుఖశాంతులతో ఉంటారన్నారు. ప్రభుత్వం కేజీ టూ పీజీ ఉచిత విద్యనందిస్తోందని తెలిపారు. తల్లితండ్రులు పిల్లలను మంచి దారిలో పెట్లాలని ఆయన ఈ సందర్బంగా తెలియజేశారు.

తెరపైకి విక్రమ్ గౌడ్ కొత్త స్టోరీ



హైదరాబాద్,మేజర్‌న్యూస్: కాల్పుల కథలో విక్రమ్‌గౌడ్ కొత్త వాదనలు చేస్తున్నారు. తన మీద కాల్పులు జరిపిందెవరో పోలీసులే నిర్ధారించాలని అన్నారు. తనకు తెలంగాణలో వెపన్ లైసెన్స్ లేదంటూనే.. ఒడిశాలో వెపన్ లైసెన్స్ తీసుకున్నాని చెప్పారు. ఒడిశాలో కొందరు మైనింగ్ వ్యాపారులతో గొడవలు ఉన్నాయని.. ఇంటిలిజెన్స్ పోలీసులే అంటున్నారు.. తనపై తాను కాల్పులు ఎలా జరువుకుంటాను? అని విక్రమ్ గౌడ్ ప్రశ్నించారు. రూ. 40 కోట్లు అప్పుల్లో ఉన్నానని కూడా పోలీసులకు తెలుసు.. అలాంటిది తనపై తాను కాల్పులు జరిపించుకునేందుకు రూ. 50 లక్షల సుపారీ ఏవిధంగా ఇస్తానో పోలీసులే చెప్పాలన్నారు. ఇటీవల నగరంలో కలకలం రేపిన కాల్పుల ఘటన కేసులో అరెస్టైన విక్రమ్ గౌడ్.. బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ సందర్భంగా తొలిసారి మీడియాతో మాట్లాడిన ఆయన.. తనపై కాల్పులు జరిపిన వారెవరో నిర్థారించాలన్నారు.

కాకా తనయుల దారెటు?



- కాంగ్రెస్‌ను వీడి టిఆర్ఎస్‌లో చేరిన కాకా తనయులు
- పెద్దపల్లి ఎంపిగా కొనసాగుతున్న యువనేత బాల్కసుమన్
- 2019లో స్థాన చలనం తప్పదంటున్న వివేక్ అనుచరులు
- ఢిల్లీకి వెళ్లేందుకు లైన్ క్లియర్ కావాలంటున్న మాజీ ఎంపి
- అసెంబ్లీకి పోటీ చేసేందుకు వ్యూహ రచన చేస్తున్న సుమన్
- ఎమ్మెల్యే టికెట్ పై క్లారిటీ కావాలంటున్న మాజీ మంత్రి వినోద్
- క్యాడర్‌ను కాపాడుకునేందుకు తంటాలు పడుతున్న ఇద్దరు నేతలు

మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధిః కాంగ్రెస్ కురువృద్ధుడు దివంగత నేత జి.వెంకటస్వామి తనయులకు కష్టాలు వచ్చాయి. రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి రాజకీయ ంగా బలపడాలని ఎలాగైన రాబోయే సార్వత్రిక ఎన్నికలలో విజయం సాదించాలని కలలు కంటున్న వివేక్ సోదరులకు టికెట్‌లు రావడమే గగనంగా మారింది. ఆర్థికంగా వీరు బలంగా ఉన్నప్పటికి ప్రజలలో పలుకుబడి మాత్రం రోజు రోజుకు తగ్గుతోంది. ఇపుడు అన్నదమ్ములిద్దరికి ఇదే పెద్ద సవాల్‌గా మారింది. కాకా బ్రతికున్న రోజులలో వీరి రాజకీయ ప్రాభల్యానికి ఢోకా లేకుండా పోయింది. తన పలుకుబడితో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని ఒప్పించి తన కుటుంబ సభ్యులకు కాకా టికెట్‌లు ఇప్పించే వారు. కానీ పరిస్థితులు తారుమారు కావడానికి ఎక్కువ కాలం పట్టలేదు. అధికార టిఆర్ఎస్‌లో పెద్దపల్లి పార్లమెంటు సీటు హట్ టాపిక్‌గా మారింది. గత సార్వత్రిక ఎన్నికలకు ముందు టిఆర్ఎస్‌లో ఉండి ఎలక్షన్ టైమ్‌లో కాకా తనయుడు వివేక్ పార్టీ మారారు. కాంగ్రెస్‌లో చేరి ఆ పార్టీ తరుపున పోటీ చేసి టిఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ చేతిలో ఘోర పరాజయం పాలయ్యారు. తెలంగాణలో మేటి పారిశ్రామిక వేత్తగా ఉన్న వివేక్ ప్రతిపక్ష పార్టీలో ఇమడలేకపోయారు. కొద్ది రోజులకే మళ్లీ కాంగ్రెస్‌ను వదిలి గులాబీ కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు మాజీ మంత్రి వివేక్ సోదరుడు వినోద్ సైతం టిఆర్ఎస్ పార్టీలో చేరారు. నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందన్న అంచనాతో ఉన్న సిఎం కెసిఆర్ ఇద్దరికి టికెట్లు ఇస్తామని హమీ ఇచ్చి పార్టీలో చేర్చుకున్నారు. ఇక్కడ వరకు బాగానే ఉన్న పునర్విభజన ప్రక్రియకు బ్రేకులు పడడంతో టిఆర్ఎస్ పార్టీకి కాకా తనయులకు చిక్కులు ఏర్పడ్డాయి. పెద్దపల్లి పార్లమెంటు సీటు ఇచ్చేందుకు సిద్ధమన్న సిఎం కెసిఆర్ హమీతోనే పార్టీ మారామని వివేక్ తన అనుచరుల వద్ద ప్రస్తావిస్తున్నారు. అదే జరిగితే సిట్టింగ్ ఎంపిగా ఉన్న బాల్క సుమన్‌కు ప్రత్యామ్నాయంగా ఏదైనా అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయించాల్సి వస్తుందని టిఆర్ఎస్ నేతలు అంటున్నారు. చొప్పదండి సెగ్మెంట్ నుండి సుమన్‌ను పోటీ చేయిస్తారని ప్రచారం జరుగుతున్నప్పటికి బొడిగె శోభ టికెట్ వదులుకునేందుకు ససేమిరా అంటున్నారు. కెటిఆర్ ముఖ్య అనుచరుడిగా ముద్ర వేసుకున్న సుమన్‌ను టిఆర్ఎస్ అధిష్ఠానం పోటీ చేయించకుండా ఉండలేని పరిస్థితులు ఉన్నాయి. టిఆర్ఎస్‌లో చే రిక తర్వాత వివేక్‌కు ప్రభుత్వ సలహదారు పదవి దక్కినప్పటికి తన సోదరుడు వినోద్‌కు మాత్రం ఎలాంటి పదవి లభించలేదు. దీంతో ఆయన తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు.

రాజకీయ అనుభవం లేకపోవడమే పతనానికి కారణమా...?

జి. వెంకటస్వామికి పెద్దపల్లి పార్లమెంటు స్థానం పరిదిలో ప్రజలలో మంచి పలుకుబడే ఉండేది. మొత్తం నాలుగు సార్లు ఆయన ఎంపిగా విజయం సాదించారు. రెండు సార్లు ఓటమి పాలయ్యారు. అయినా ఎక్కడ నిరుత్సాహపడిన దాఖలాలు లేవు. తన సుదీర్ఘ రాజకీయ అనుభవంలో తన కుటుంబ సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తపడేవారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ఆర్ వంటి బలమైన నేతలను ఎదుర్కొని ఆయన రాజకీయం నడిపారు. పారిశ్రామికవేత్తగా ఎదిగిన కాక ఎక్కడ ఎలాంటి వివాదాలు రాకుండా జాగ్రత్త పడ్డారు. తన చివరి రోజులలో కుమారులిద్దరికి రాజకీయాలలో మంచి స్థానం ఏర్పడేలా ప్రయత్నించారు. అందులో బాగంగానే పెద్ద కుమారుడు వినోద్‌కి చెన్నూరు అసెంబ్లీ స్థానం, చిన్న కుమారుడు వివేక్‌కి పెద్దపల్లి పార్లమెంటు స్థానాలలో టికెట్లు ఇప్పించారు. వినోద్ 2004లో గెలిచి వైఎస్ క్యాబినేట్‌లో మంత్రిగా పనిచేశారు. 2009లో వివేక్ ఎంపిగా గెలిచారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పార్టీ అధిష్ఠానాన్ని ఒప్పించేందుకు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు విశేషంగానే కృషి చేశారు. కానీ సున్నిత మనస్తత్వం కలిగిన వివేక్ రాజకీయ ప్రస్థానంలో మాత్రం నిలకడగా ఉండడన్న అపప్రదను మూటగట్టుకున్నారు. ఉద్యమ సమయంలో కాంగ్రెస్‌ను వీడి టిఆర్ఎస్‌లో చేరిన ఆయన ఎన్నికల సమయంలోనే మళ్లీ పార్టీ మారి కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ ఓటమి పాలు కావడంతో తిరిగి టిఆర్ ఎస్‌లో చేరారు. ఇలా పార్టీలు మారే నేతగా ముద్ర వేసుకోవడంతో అనుచరులు వారి వెంట నడిచేందుకు వెనుకాడుతున్నారు. పెద్దపల్లి పార్లమెంటు స్థానంలో జరుగుతున్న పలు కార్యక్రమాలలో వివేక్ పాల్గొంటున్నప్పటకి ప్రజలు, టిఆర్ ఎస్ కార్యకర్తల నుండి అనుకున్న మద్దతు లభించడం లేదని సమాచారం. సుమన్ వర్గీయులు బాహటంగానే వివేక్‌ను వ్యతిరేకించడం మైనస్‌గా మారింది.

రాజకీయ భవిష్యత్‌పై వినోద్‌లో మొదలైన ఆందోళన....

చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిదిలో సొంత అనుచర గణాన్ని కలిగిన వినోద్‌కు ఇపుడు పదవి బెంగ పట్టుకుంది. టిఆర్ఎస్ పార్టీపై వినోద్‌కు మొదటి నుండి మంచి అభిప్రాయం లేదు. ఆదిలాబాద్ జిల్లాలోని ఎస్‌సి రిజర్వుడు స్థానాలలో టిఆర్ఎస్ పార్టీకి సిట్టింగ్ ఎమ్మెల్యేలున్నారు. దీంతో తనకు టికెట్ వస్తుందో రాదోన్న ఆందోళన నెలకొంది. తన సొంత నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఉన్న నల్లాల ఓదెలుకు కెసిఆర్ ప్రభుత్వ విప్‌గా అవకాశం కల్పించారు. పార్టీ విధేయుడిగా ఓదెలుకు సిఎం కెసిఆర్ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. వినోద్ టిఆర్ఎస్‌లో చేరిన సమయంలోనే చెన్నూరుకు వెళ్లవద్దని కెసిఆర్ కూడ చెప్పడంతో ఖంగు తినడం వినోద్ వంతయింది.

బెల్లంపల్లి అసెంబ్లీ టికెట్ అడుగుతున్నప్పటికి దుర్గం చిన్నయ్యకు ప్రజలలో మంచి పలుకుబడి సంపాదించడంతో ఆయనకు టికెట్ గ్యారెంటీగా కనిపిస్తోంది. ఇద్దరు సోదరులలో ఒకరికి సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేసే అవకాశం కల్పించి మరొకరి సేవలను పార్టీ కోసం వాడుకోవాలని టిఆర్ఎస్ భావిస్తుందని సమాచారం. కానీ తనకు టికెట్ ఇవ్వాల్సిందేనని వినోద్ పోరాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో కాకా వారసులుగా గౌరవం పొందిన వివేక్, వినోద్‌లకు టిఆర్ఎస్‌లో మాత్రం అవమానాలు ఎదురవుతున్నాయని వారి అనుచరులు వాపోతున్నారు.

రెడ్డి హాస్టల్ కోసం రూ. 10 కోట్లు, పదెకరాల భూమి

స్థలాన్ని పరిశీలించిన మంత్రులు నాయిని, మహేందర్ రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రెడ్డి హాస్టల్ నిర్మాణం కోసం రూ.10 కోట్ల నిధులు, పదెకరాల భూమిని సీఎం కేసీఆర్ కేటాయించినట్లు రాష్ట్ర హోం మంత్రి నాయిని నర్సింహా రెడ్డి చెప్పారు. బుద్వేల్, రాజేంద్రనగర్‌లో రెడ్డి హాస్టల్ ఇతర భవనాల నిర్మాణాల కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, మమేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నాయిని మాట్లాడుతూ ... రెడ్డి హాస్టల్ నిర్మాణానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. రెడ్డి హాస్టల్‌కు అబిడ్స్ లో స్థలం సరిపోవడం లేదని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకపోయిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రెడ్డి హాస్టల్ నూతన భవన నిర్మాణానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేస్తారని తెలిపారు. రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి హాస్టల్ నిర్మాణానికి రంగారెడ్డి జిల్లాలో స్థలం కేటాయించడం సంతోషకరం అన్నారు. రెడ్డిలతో పాటు ఇతర కులాల అభ్యున్నతికి రెడ్డి హాస్టల్ ఉపయోగపడనుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల విద్యాభివృద్ధికి వెంకట్రామి రెడ్డి కృషి చేశారని తెలిపారు. అన్ని కులాలకు వసతులు ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలు ఆగస్టు 22న ప్రారంభం కానున్నట్లు తెలిపారు. వెంకట్రామి రెడ్డి గొప్ప సంఘ సంస్కర్త అని ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. వెంకట్రామి రెడ్డి సమాజం మార్పు కోసం చేసిన కృషి మరువలేవమని, ఆయన ఆశయ సాధన కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, తీగల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

డ్రగ్ ఫ్రీ సిటీ మారథాన్‌ను ప్రారంభించిన సీపీ



హైదరాబాద్,మేజర్‌న్యూస్: డ్రగ్ ఫ్రీ సిటీ పేరుతో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న బిగ్ మారథాన్ పీపుల్స్ ప్లాజా నుంచి సీపీ మహేం దర్‌రెడ్డి ప్రారంభించారు. సుమారు 16 వేల మంది పాల్గొనే ఈ మారాథాన్.. నెక్లస్‌రోడ్ నుంచి ప్రారంభమయి లుంబినీ పార్క్, ట్యాంక్‌బండ్, పీవీ సమాధి, నెక్లస్ రోడ్ ప్లైఓవర్, రాజ్‌భవన్, సోమాజిగూడ, పంజా గుట్ట, నాగార్జున సర్కిల్, ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి, కేబీఆర్ పార్క్, జూబ్లీచెక్‌పోస్ట్, హైటెక్‌సిటీ, సైబర్‌టవర్స్, రహేజామైండ్‌స్పేస్, బయోడైవర్సిటీ, గచ్చిబౌలి ప్లైఓవర్, విప్రో జంక్షన్, మీదుగా గచ్చిబౌలి స్టేడియంలో ముగుస్తుందని వారు తెలిపారు.

మారథాన్ సమయంలో ఆయా మార్గాల్లో ప్రయాణించే వాహనాదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని సూచించారు. మార్థాన్ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో ఉ. 12 గంట్ల ప్ర్య ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. దీంతో జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు దగ్గర భారీగా ట్రాఫిక్‌జాం అయింది. పలు ప్రాంతాల్లో వాహనచోదకులు ఇబ్బందులకు గురయ్యారు.

కాపుల గొంతు కోసింది చంద్రబాబే

వైసీపీ నేత జోగి రమేష్



నంద్యాల, మేజర్‌న్యూస్ఃముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై వైసీపీ అధికార ప్రతినిధి జోగి రమేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నంద్యాల ఉపఎన్నకల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ కాపుల గొంతుకోసింది చంద్రబాబేనని మండి పడ్డారు. ఈవిషయం తాము చెప్పింది కాదని తెలుగుదేశం ఎమ్మెల్యే బోండా ఉమానే స్వయంగా చెప్పారని పేర్కొన్నారు. విజయవాడలో శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తున్న వంగవీటి రంగాను కత్తులు, గొడ్డళ్లతో నరికి చంపించిన దుర్మార్గుడు చంద్రబాబు అని మండిపడ్డారు. ఎన్నికల్లో గెలవడానికి కాపులకు రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన బాబు ఇప్పుడు మంజునాథ కమిటీ నివేదిక రావాలంటూ ఇచ్చిన మాటను దాటవేస్తున్నారని విమర్శించారు. కాపు రిజర్వేషన్లకోసం శాంతియుతంగా పాదయాత్ర చేపట్టిన ముద్రగడ పద్మనాభంను అడ్డకుంటున్నారని, ఆయన ఇంటిని జైలుగా మార్చి వేధిస్తున్నారని మండిపడ్డారు. కావులను వేధించే తెలుగుదేశం పార్టీకి కావులు, బలిజలు ఓట్లు వేయద్దని కోరారు. పిల్లనిచ్చిన మామను వెన్నుపోటు పొడిచి, చెప్పులు, కర్రలతో ఎన్టీఆర్‌పై దాడిచేయించిన దుర్మార్గుడు చంద్రబాబు అని ఘాటు విమర్శలు చేశారు. అవనిగడ్డ, నందిగామ, తిరుపతి సిట్టింగ్ ఎమ్మెల్యేలు చనిపోతే ఉపఎన్నికల్లో ఏకగ్రీవానికి వైసీపీ సహకరించిందని అలాంటిది ఇప్పుడు నంద్యాలలో వైసీపీపై పోటీ ఎలా పెడతారు అని ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలవడానికి హోల్‌సేల్‌గా అబద్ధాలు ఆడే చంద్రబాబును నంద్యాల ప్రజలు ఓటుద్వారా తరిమి కొడతారని జోగిరమేష్ అన్నారు.దేశంలో మైనార్టీలకు మంత్రి పదవి ఇవ్వని ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబేనని ఆయన విమర్శించారు. వైఎస్ తన హాయాంలో మైనార్టీలకు మంత్రి పదవుల్లో పెద్ద పీటవేశారన్నారు. ముస్లిం మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్లు కల్పించన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డిది అని గుర్తుచేశారు. మైనార్టీలకు మంత్రి పదవి ఇస్తానని మోసం చేసిన చరిత్ర చంద్రబాబుదని ఎద్దేవా చేశారు. ఉప ఎన్నికలో బీజేపీతో పొత్తుపెట్టుకొని జెండాలు చేకుండా ప్రచారం చేయాలంటూ చంద్రబాబు కొత్త డ్రామాకు తెరలేపారని విమర్శించారు. మైనార్టీల సంక్షేమంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబుకు ఉన్న తేడాలను మైనార్టీ సోదరులు గుర్తించాలని జోగి రమేష్ కోరారు

2019 ఎన్నికల్లో ఎవరిది పై చేయి?

- అధికార పార్టీకి దీటుగా కాంగ్రెస్ శ్రేణులు
- గెలుపే లక్ష్యంగా టిఆర్ఎస్ ముందడుగు
- కాంగ్రెస్ కంచుకోటగా జహీరాబాద్ నియోజకవర్గం
- పావులు కదుపుతున్న గులాబి నేతలు
- అధికార పార్టీ దూకుడుకు కుదేలైన టిడిపి
- మళ్లీ గెలుపు తమదేనన్న కాంగ్రెస్



జహీరాబాద్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రోజు రోజు బలం పుజుకుంటున్న 2019 ఎన్నికలను టార్గెట్ చేసి అధికారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అధికార పార్టీ గాలం వేస్తుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా పేరు గాంచీన జహీరాబాద్ నియోజకవర్గం.ఉమ్మడి రాష్ట్రంలో స్వర్గీయ ముఖ్యమంత్రి వై.రాజశేఖర్‌రెడ్డి హాయంలో మంత్రిగా పని చేసిన మాజీ మంత్రి ఫరిరోద్దీన్ ఇటివలే కాంగ్రెస్ పార్టీని విడీ గూలాబి గూటికి చేరిన అనంతరం ముఖ్యమంత్రి కేసిఆర్ చొరువతో ఖమ్మం ఉప ఎన్నికల అనంతరం ఎమ్మెల్సీ సీటు ఖాళీ కావడంతో ఫరీరోద్దీన్‌కు ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. దీంతో జహీరాబాద్‌లో టిఆర్ఎస్ బలం చేకురిందని చేప్పవచ్చు. ఎమ్మెల్సీ ఫరీరోద్దీన్ వర్గం టిఆర్ఎస్ పార్టీలో చేరడంతో 2019 ఎన్నికల్లో గూలాబి జేండాను ఎగరువేస్తామని ధీమ వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ విషాయానికి వస్తే రాష్ట్రంలో టిఆర్ఎస్ పాలన అస్తవ్యస్థంగా ఉందని ఉహాగహనాలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న జహీరాబాద్ నియోజకవర్గంలో స్థానిక సిట్టింగ్ ఎమ్మెల్యే గీతారెడ్డి కార్యకర్తలను పట్టించుకొకుండా తమ ఇస్టానుసరంగా వ్యవహారిస్తుందని కొందరు కాంగ్రెస్ నాయకులు ఇటివలే టిఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా జహీరాబాద్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు అసంతృప్తి ఉన్నారనే వాస్తవాలు వినిపిస్తున్నాయి.

టిఆర్ఎస్ నేతలతో టచ్‌లో ఉంటున్న కాంగ్రెస్ నాయకులు....

టిఆర్ఎస్ పార్టీ అగ్ర నేతలతో కొందరు కాంగ్రెస్ నాయకులు టచ్‌లో ఉంటున్నారని కాంగ్రెస్‌లోని ఓ వర్గం వినిపిస్తుంది. గతంలో మంత్రి హరిశ్‌రావుతో కొందరు నాయకులు సమావేశం అయ్యారని, రాష్ట్రంలో టి.పిసిచీఫ్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి న్యాయకత్వంలో పాలేరు, నారాయణఖేడ్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం పాలైంది. దీంతో జిల్లాలో పార్టీ సీనియర్ నాయకులున్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదరా రాజనర్సింహా, సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే గీతారెడ్డిలున్న నారాయణఖేడ్ ఉప ఎన్నిలకల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలు తప్పలేదు. ఇటివల సంగారెడ్డిలో ప్రజాగర్జన సభతో కాస్త కాంగ్రెస్ పార్టీలో జోరు అందుకుందని దీంతో కొందరు కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో వినిపిస్తున్నాయి. అందోల్, జహీరాబాద్ నియోజకవర్గాలు ఎస్సీ నియోజకవర్గం కావడంతో టిఆర్ఎస్ పార్టీకి బలమైన క్యాడర్ లేదని చేప్పవచ్చు. జహీరాబాద్‌కు ఎమ్మెల్యే గీతారెడ్డి, అందోల్‌కు మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదరా రాజనర్సింహాలు ఉన్నారు. వచ్చే 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయంగా చేప్పవచ్చు.

జహీరాబాద్‌లో టిడిపి ఖాళీ...

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రాష్ట్రం సంక్షేమ పథకాల్లో దూసుకుపోతున్న విషయం తెలిసిందే.. రాష్ట్రంలోనూ...ఇటు జిల్లాలోనే కాకుండా నియోజకవర్గాలలో టిడిపి క్యాడర్ కనబడటం లేదు..అధికార పార్టీ దూకుడుకు టిడిపి తమ్ముళ్ళు ఢీకొనలేకపోతున్నారు. జహీరాబాద్ నియోజకవర్గం 2009 అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ కావడంతో తెలుగుదేశం పార్టీ తరుపున వై.నరోత్తమ్ స్థానిక సిట్టింగ్ ఎమ్మెల్యే గీతారెడ్డికి గట్టిపోటిచ్చి కేవలం కొద్ది ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. తాజాగా 2014 ఎన్నికల్లో ఎట్టకేలకు టిడిపి జేండా ఎగురుతుందనే దీమాతో ఉన్న టిడిపి నాయకుల కల నేరవేరలేదు. రెండు సార్లు ఓటమి పాలైన తమ్ముళ్ళలో తీవ్ర అసంతృప్తిగా పార్టీకి దూరంగా ఉన్నారు. ఇటివల నారాయణఖేడ్ ఉప ఎన్నికల్లో టిడిపి పార్టీ అభ్యర్థికి డిపాజిట్ ఓట్లు రాకపోవడంతో అధికార పార్టీ టిఆర్ఎస్‌కు ఢీ కొనలేపోతున్నారు. రాష్ట్రంలో టిడిపి నేత రేవంత్‌రెడ్డి అధికార పార్టీకి ఢీ కొనడంలో ముందున్న నియోజకవర్గాల్లో కార్యకర్తలు ముందుకు రావడంలేదు. రెండు మార్లు ఓటమి పాలైన చెక్కు చెదరకుండా పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటూ పార్టీ క్యాడర్‌ను నడిపిస్తూ జహీరాబాద్ టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ వై.నరోత్తమ్ పదవులకు ఆశ పడకుండా కేవలం ప్రజా సేవకు అంకితమయ్యారని నియోజకవర్గ స్థాయిలో వినిపిస్తుంది. రెండు మార్లు ఓటమి పాలైన వై.నరోత్తమ్‌కు సానుబూతి ఉంటుందనే ఉహగహనాలతో పార్టీ క్యాడర్ ఉందనే చేప్పవచ్చు. ఎదిఏమైనప్పటికి అధికార పార్టీ టిఆర్ఎస్‌ను డీకొనడంలో ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్, ఇటు టిడిపి నేతలు కార్యక్రమాల్లో ముందుంటున్నారని ప్రచారం.అయిన 2019 శాసన సభ ఎన్నికల్లో గెలుపు ఎవ్వరిదో.. అప్పటి వరకు వేచి చూడాల్సిందే..?

చిరంజీవి జన్మదిన వారోత్సవాలలో రక్తదానం చేసిన ఎమ్మెల్యే బండారు

నరసాపురం,మేజర్‌న్యూస్‌: మెగాస్టార్ చిరంజీవికి తాను కూడా అభమాని నని నరసాపురం ఎమ్మెల్యే బండారు మాదవ నాయుడు అన్నారు. మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలలో భాగంగా స్థానిక మల్లిపూడి ప్లాజాలో ఆదివారం చిరంజీవి ,పవన్ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే స్వయంగా రక్తదానం చేసి ప్రారంభించారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ చిరంజీవి జన్మదిన వారోత్సవాలలో తాను పాల్గొన్ని రక్తదానం చేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. చిరంజీవి అభిమానులు ఇతరులకు సహాయం చేయ్యాలనే సంకల్పం అభినందనీయ మన్నారు. మెగాస్టార్ జన్మదినం ఒక పండుగలా జరపుతూ ప్రతి సంవత్సరం ఇట్లాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. చిరంజీవి స్థాపించిన బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ ఎంతో మంది జీవితాలలో వెలుగులు నింపాయన్నారు. రాజ్యసభ సభ్యునిగా ఉ న్న చిరంజీవి తాను విధ్యనభ్యసించిన స్థానిక శ్రీ వై.యన్ కళాశాలకు రూ 50 లక్షలు ఇచ్చారని , పేరుపాలెం ప్రాంతాన్ని దత్తత తీసుకుని రహదారులు , సోలార్ లైట్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లు నిర్మించారన్నారు. రక్తదానం చేయ్యడం పై వున్న అపోహలను తొలగించుకుని ప్రతి ఒక్కరూ రక్తదానం అభివృద్ధి చైర్మన్ బండారు పటేల్ రాజా నాయుడు, రాష్ట్ర మహిళ కమీషన్ సభ్యురాలు ఎస్.రాజ్యలక్ష్మి, డాక్టర్ ఐవి ప్రకాష్ ,డాక్టర్ బళ్ళ మురళి, నాయకులు రాయుడు శ్రీరాములు, కొ ప్పాడ రవి,పులపర్తి దత్తు, వైస్ చైర్మన్ నాగబాబు,చిరు అభిమాన సంఘ నాయకులు కోపెల్ల శ్రీను, దివి సత్యన్, బళ్ళ సత్తిబాబు, కర్నేని లక్ష్మీనారాయణ,పిల్లా శ్రీహరి,కూన వెంకన్న, గ్రంధి శ్రీను తదితరులు ఎమ్మెల్యే మాధవ నాయుడును ఘనంగా సన్మానించారు.



జగన్ సీఎం కావడం పగటి కల

- **మరో 20 ఏళ్ళు మాదే అధికారం**
- **నంద్యాలలో విజయకేతనం ఎగుర వేస్తాం**
- **ప్రజలు చంద్రబాబు పాలనను కోరుకుంటున్నారు**
- **తేదేపా అభ్యర్థి విజయంతోనే నంద్యాల మరెంత అభివృద్ధి**
- **ఆర్యవైశ్యల అభివృద్ధికి అండగా ప్రభుత్వం**
- **భూమా బ్రహ్మనందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలుపించుకుందాం**
- **నంద్యాల ఎన్నికల ప్రచారంలో మంత్రి శిద్ధా రాఘవరావు**

నంద్యాల, మేజర్‌న్యూస్ : ఆర్యవైశ్యుల సమస్యలు పరిష్కరించడానికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు.

నేటి ఉదయం ముఖ్యమంత్రినరి ఆర్యవైశ్య నాయకులతో కలిసిన అనంతరం నంద్యాల పట్టణంలో విస్తృతంగా పర్యటించి ఆర్యవైశ్య సంఘాలు, వ్యాపార్తులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానన్న జగన్ వ్యాఖ్యలపై త్రీవంగా మండిపడ్డారు. ఆయన ఎప్పుడు అధికారంలోకి రావాలి, సీఎం ఎప్పుడు కావాలి, మరో 20 సంవత్సరాలు రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని తెలిపారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసేది తెలుగు దేశం ప్రభుత్వమేనని మంత్రి స్పష్టం చేశారు. 2 సార్లు ఎమ్మెల్యేగా , ఒక సారి మంత్రిగా శిల్పా మోహన్‌రెడ్డి నంద్యాలకు చేసిందేమి లేదన్నారు. రాష్ట్రంలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయన్నారు. విశాఖ పట్టణం తరహాలో నంద్యాలను అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. స్మార్ట్ సిటీ జాబితాలో నంద్యాల ఉందన్నారు. కొద్ది రోజుల్లో నంద్యాల రూపు రేఖలు మారునున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి పట్ల జగన్ వాడుతున్న భాష సమాజం తలదించుకునేలా ఉందన్నారు. భారతదేశంలో నదుల అనుసంధానం చేసిన అపర భగీరథుడు చంద్రబాబు అన్నారు. జగన్ కల్లబొల్లి కబుర్లతో ప్రజలను మరెంతో కాలం మోసం చేయలేడన్నారు. నంద్యాలలో తెదేపా అభ్యర్థి విజయం ఖాయమైందన్నారు. రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు తెలుగు దేశం ప్రభుత్వం సముచిత స్థానం ఇచ్చి గౌరవించిందన్నారు. చిన్న చిన్న వ్యాపారస్తులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. నంద్యాలలో ఆర్యవైశ్యలు మద్దతు తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మనందరెడ్డికేనని మంత్రి స్పష్టం చేశారు.ఆర్యవైశ్యలు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. అభివృద్ధి, అభివృద్ధి నిరోధకులకు మధ్య జరుగుతున్న ఈ ఉప ఎన్నికల్లో అంతిమ విజయం తెదేపాదేనని మంత్రి శిద్ధా రాఘవరావు ధీమాను వ్యక్తం చేశారు.



గెలుపే లక్ష్యంగా పార్టీ విజయానికి కృషిచేయండి: యనమల



కాకినాడ, సూర్య ప్రతినిధి : గెలుపే లక్ష్యంగా కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికలకోసం కృషిచేయాలని ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ నగరాభివృద్ధికి సంబంధించిన కరపత్రాల నమూనా గోడపత్రికలను ఆయన విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి,టిడిపి అభ్యర్ధుల విజయానికి నాయకులు వ్యూహాత్మకంగా ముందుకు సాగాలని ఆయన కోరారు. అనంతరం కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలకు సంబంధించి ఆయా డివిజన్లకు ఇన్‌ఛార్జిలుగా వ్యవహరిస్తున్న నాయకులకు యనమలరామకృష్ణుడు, పౌరసరఫరాలశాఖామంత్రి ప్రత్తిపాటి పుల్లారావు,ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్పలు దిశానిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి వైస్‌చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నామనరాంబాబు, ఇన్‌ఛార్జిలు ఎమ్మెల్యేలు గొల్లపల్లి సూర్యారావు, దాట్ల బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

పులివెందుల అంటే చంద్రగిరి కాదు



నంద్యాల, మేజర్‌న్యూస్:ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాయలసీమ ప్రజలను అవమానించడం అలవాటుగా మారిందని వైసీపీ ఎమ్మెల్యే రఘురాంరెడ్డి మండిపడ్డారు. పులివెందులలో పర్యటిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చంద్రబాబుకు తెలుస్తుందన్నారు. ఆదివారం నంద్యాలలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాయలసీమ ప్రజలను గుండాలుగా అభివర్ణించిన చంద్రబాబు ఇప్పుడు నంద్యాలకు వచ్చి డ్రామాలాడుతున్నారు. నంద్యాల ప్రజలకు ఆయన గురించి పూర్తిగా తెలుసు. మనుషుల్ని వాడుకుని వదిలేసే చంద్రబాబుకు ప్రజలు బుద్ధి చెబుతారు అని రఘురాంరెడ్డి వ్యాఖ్యానించారు. పులివెందుల అంటే చంద్రగిరి కాదని అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో తెలుసుకోవాలంటే సీఎం చంద్రబాబు పులివెందులలో పర్యటించాలని ఎమ్మెల్యే రఘురాంరెడ్డి సూచించారు.

చంద్రబాబు గారూ పులివెందుల అంటే చంద్రగిరి కాదు. ఆ రెండు చోట్లా పర్యటిస్తే ప్రజలకు ఎవరేం చేశారో తెలుస్తుంది. మహానేత వైఎస్సార్ నాడు రాయలసీమకు మేలు చేయాలని ప్రయత్నిస్తే చంద్రబాబు, దేవినేనిలు అడ్డుపడింది నిజంకాదా! ఇద్దరూ కలిసి ప్రకాశం బ్యారేజీపై ధర్నాచేసిన సంగతి మర్చిపోయారా? అని ఎమ్మెల్యే రఘురాంరెడ్డి ప్రశ్నించారు

భూ సేకరణ పునరావస సంస్థ కార్యాలయం ప్రారంభం



విజయవాడ, సూర్య బ్యూరో : భూములకు సంబంధించిన సమస్యలను భూసేకరణ వునరావస సంస్థ (ల్యాండ్గ ఎక్విజిషన్ రీహాబిటేషన్) దష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చునని జిల్లా కలెక్టరు బి.లక్ష్మీకాంతం అన్నారు. నగరంలోని రాష్ట్ర ప్రభుత్వ అతిథిగహంలో ఆదివారం జిల్లా కలెక్టరు బి.లక్ష్మీకాంతం ప్రిసైడింగ్ అధికారి జిల్లా రిటైర్డ్ జడ్జి జగన్నాధంలు భూ సేకరణ వునరావస సంస్థ కార్యాలయాన్ని వూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, క ష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలో పరిధిలో భూ సమస్యలకు సంబందించి ఈ సంస్థ పరిశీలిస్తుందన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం అవార్డ్‌లు పాస్ చేసిన తరువాత సివిల్ కోర్టుకు అధికారాలుండవని, టైటిల్ డిడ్గ, పరిహారం చెల్లింవులో గాని ఏమైనా సమస్యలు ఎదురైతే భూ సేకరణ వునరావస సంస్థ ద్వారా మ్రామే పరిష్కరించుకోవాలన్నారు. అభివద్దిలో భాగంగా భూ సేకరణ చేసేటప్పుడు భూ, భవన యాజమానులకు నష్టం కలగకుండా అటు ప్రభుత్వానికి, ఇటు భూ యాజమానులకు మధ్య సంధానకర్తగా వ్యవహరిస్తూ భూ భాదితులు తమ సమస్యలను ఆథారిటి ద్వారా పరిష్కరించుకోవచ్చున్నారు. అమరావతితో సమానంగా జిల్లా, విజయవాడ నగరంలో అనేక రంగాలలో మౌలిక సదుపాయలు కల్పించుటకు భూ సేకరణ అవసరంవుంటుదన్నారు.

రహదారుల విస్తరణతో పాటు, కొత్త రోడ్డు నిర్మాణాలు, జాతీయరహదారుల విస్తరణ, బైపాస్ నిర్మాణం వంటి పలు పనులకు భూ సేకరణ అవసరం వుంటుదన్నారు. భూ సేకరణకు సంబందించి భూ యాజమానులు వారు ఎదుర్కోంటున్న సమస్యలను ఈ సంస్థ చక్కటి పరిష్కర వేదికగా నిలుస్తుదని జిల్లా కలెక్టరు బి.లక్ష్మీకాంతం ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రిసైడింగ్ అధికారి జిల్లా రిటైర్డ్ జడ్జి జగన్నాధం మాట్లాడుతూ భూ సేకరణకు సంబందించి భాదితులు తమ సమస్యలను ఆథారిటి ద ష్టికి తీసుకువస్తే పరిష్కరాలు సూచిస్తామన్నారు. ఆథారిటి, భాదితుల సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకు రావడంతో పాటు పలు సూచనలు ఇస్తుందన్నారు.

ప్రారంభోత్సవ కార్యక్రమం లో విజయవాడ ఆర్.డి.వో. ఎస్.హరిష్, అర్బన్ తాహిశిల్దారు ఆర్.శివరావు, డిప్యూటి కలెక్టరు శారద, ఆర్.అండ్గ.బి. ఇ.ఇ..ఎ.ఎల్.మాధవస్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి గెలుపుతో గ్రేటర్ కార్పొరేషన్‌గా కాకినాడ



కాకినాడ, సూర్య ప్రతినిధి : తెలుగు దేశం పార్టీ ని కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో గెలిపించడం ద్వారా గ్రేటర్ కార్పొరేషన్‌గా కాకినాడకు అభివృద్ధికి అవకాశం కల్పించాలని రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్లబుచ్చయ్య చౌదరి ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాకినాడ పట్టణాన్ని పోర్టుసిటీగా అభివృద్ధి చేసేందుకు కృతనిశ్చయంతో ఉన్నారని ఆయన తెలియజేసారు.కాకినాడను మెయిన్‌లైన్‌లో చేర్చడం, కాకినాడ కోటిపల్లి లైన్‌ను నర్సాపురం వరకూ విస్తరించేందుకు కోట్లాదినిధులు మంజూరు అయి పనులు కూడా ప్రారంభం అయ్యాయని ఆయన తెలియజేసారు. రాష్ట్రంలో ఉన్న అవినీతి పరులు అందరూ వచ్చి వైసిపి అభ్యర్థులను ఎంపిక చేసారన్నారు.

ప్రతిశుక్రవారం వైఎస్.జగన్‌కుజైలువారమే: సిబిఐ కేసుల్లో చిక్కుకుని, కోట్లాదిరూపాయల అవినీతి రుజువుకావడంతో సిబిఐ కేసులకు సంబంధించి పోలీస్‌స్టేషన్‌లకు వెళ్ళి సంతకాలు చేయాల్సి ఉండగా,చంద్రబాబునాయుడు మాత్రం ప్రతిసోమవారాన్ని పోలవరంగా దాని అభివృద్ధిని విశ్లేషిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.స్టార్టప్ కంపెనీలు, కాలుష్య రహిత పరిశ్రమలతో కాకినాడను అభివృద్ధి చేసి నిరుద్యోగయువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రణాళికలు తయారు చేస్తున్నారని ఆయన తెలియజే సారు.ఎర్రచందనం దొంగలు కాకినాడలో ఉన్న ప్రశాంతతను చెడగొట్టేందుకు వైసిపితరపున రంగంలోకి దిగారని బుచ్చయ్యచౌదరి పేర్కొన్నారు. టిడిపికార్పొరేటర్ అభ్యర్ధులకు బెదిరింపులు:కాకినాడ నగరంలో నగరపాలక సంస్థ ఎన్నికలకు ముందే వైసిపి తరపున బెదిరింపులు ప్రారంభం అయ్యాయని బుచ్చయ్యచౌదరి పేర్కొన్నారు. ఈ విధంగా నాలుగైదు డివిజన్లనుండి తమకు పిర్యాదులు అందాయన్నారు. 30వ డివిజన్‌కు చెందిన బాదం బాలకృష్ణకు ఇప్పటికే బెదిరింపు కాల్స్ ఫోన్‌లో వచ్చాయన్నారు.తమ వ్యాపారం రాజకీయమని, బుద్ధిగా వ్యాపారం చేసుకోవాలి, మినహా ఇటువంటి రాజకీయాల్లోకి ఎందుకు రావాలని, బెదిరించినట్లు బుచ్చయ్యచౌదరి తెలియజేసారు. ఈ సమావేశంలో రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లిసూర్యారావు, టిడిపినాయకులు బోళ్ళ వెంకటకృష్ణమోహన్, మందాలగంగసూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కొత్త నమూనాతో రేషన్‌కార్డులు

పౌర సరఫరాల శాఖామంత్రి ప్రత్తిపాటి

కాకినాడ, సూర్య ప్రతినిధి : రాష్ట్రంలో ప్రస్తుతం వాడుకలో ఉన్న రేషన్ కార్డులను త్వరలో కొత్త నమూనాలో రూపొందిస్తున్నా రేషన్ కార్డులతో మార్చునున్నామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖామంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం రాష్ట్ర పౌర సరఫరాల శాఖామంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కరప మండలం వేళంగి గ్రామంలో మండల స్టాక్ పాయింట్ గొడౌన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గొడౌన్‌లో ఉన్న బియ్యం, కందిపప్పు నిల్వలను, వాటి నాణ్యతను, పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ-పాస్ విధానంలో రేషన్ సరుకుల సరఫఱాపై ఆయన రేషన్‌షాపు డీలర్లను ప్రశ్నించగా, తమకు తరుగు లేకుండా సరుకు అందుతోందని డీలర్లు మంత్రికి తెలియజేశారు. అలాగే ఈ-పోస్ ద్వారా కార్డుదారులకు సరుకుల పంపిణీలో సిగ్నల్ సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి, కార్డుదారులకు వేలిముద్రలు గుర్తింపు సమస్య ఎదురైతే ఫొటో ఆధారంగా సరుకులు పంపిణీ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా హాజరైన మీడియా ప్రతినిధులతో మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు, అన్న అమృత హస్తం, మధ్యాహ్న భోజన పథకం కోసం సరఫరా చేస్తున్న బియ్యం, కందిపప్పు నాణ్యతపై కొన్ని చోట్ల ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఎంఎల్ఎస్ పాయింట్లను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నామని, అందులో భాగంగా ఆదివారం వేళంగి ఎంఎల్ఎస్ పాయింట్‌ను సందర్శించామన్నారు. గుంటూరు జిల్లాకు సరఫరా అయిన కందిపప్పు కంటే తూర్పు గోదావరి జిల్లాకు సరఫరా చేసిన కందిపప్పు నాణ్యత బాగుందని తెలిపారు. అలాగే జిల్లాలో పంపిణీ చేస్తున్న బియ్యం నాణ్యత పట్ల కూడా ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన ఆహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు, అన్న అమృత హస్తం, మధ్యాహ్న భోజన పథకాలకు మేలురకం స్వర్ణ బియ్యం పంపిణీ చేసేందుకు, రాబోయే మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం చేపట్టనున్నామని తెలిపారు. నిత్యావసర సరుకుల రవాణా, పంపిణీలో అక్రమాలను పూర్తిగా అరికట్టేందుకు జిపిఎస్, ఈ-పోస్ విధానాలను అన్ని దశల్లోను అమలులోకి తేనున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని కోటీ 42లక్షల రేషన్ కార్డులను త్వరలోనే కొత్తగా రూపొందించిన కార్డులతో మార్చునున్నామని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వి.రవికిరణ్, సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ డిఎం ఎ.కృష్ణారావు, తూనికలు, కొలతలు శాఖ అసిస్టెంట్ కమీషనర్ మాధురి, ఎఎస్ఓలు పి.సురేష్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



480 హత్యలు చేయించిన ఘనత చంద్రబాబుది

వైసీపీ ఎమ్మెల్సీ వెన్నపూ గోపాల్‌రెడ్డి



నంద్యాల, మేజర్‌న్యూస్:వందలాది హత్యలు చేయించిన చంద్రబాబు నాయుడు నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో నీతులు వల్లించడం హాస్యాస్పదమని వైసీపీ ఎమ్మెల్సీ వెన్నపూస వేణు గోపాల్‌రెడ్డి విమర్శించారు. బాబు మోసాలు, అక్రమాలు, అబద్ధాల గురించి ప్రజలకు బాగా తెలుసని, ఉప ఎన్నిక ద్వారా ఖర్చితంగా గుణపాఠం చెబు తారని అన్నారు. ఆదివారం నంద్యాల లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఐఏఎస్ రాఘవేంద్రరావు, కాపునేత వంగవీటి రంగా, జర్నలిస్ట్ పింగళి దశరథ్ ఇలా ఇద్దరు ముగ్గురు కాదు మొత్తం 480 మందిని హత్యచేయించిన ఘనత చంద్రబాబుది. మర్డర్లు చేయించే ఆయనే ఇతరులపై బురదజల్లే ప్రయత్నం చేస్తారు. అలాంటాయన నంద్యాలకు వచ్చి నీతులు వల్లిస్తున్నారు. ఉప ఎన్నికలో ప్రజలు ఆయనకు గుణపాఠం చెబుతారు అని ఎమ్మెల్సీ గోపాల్‌రెడ్డి వ్యాఖ్యానించారు.


రాజీవ్ గాంధీకి ఏపిసిసి ఘన నివాళి

విజయవాడ, సూర్య బ్యూరో : భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 71వ జయంతి సందర్బంగా గురువారం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. తొలుత ప్రధాన కార్యదర్శిలు మీసాల రాజేశ్వర రావు, నరహరశెట్టి నరసింహరావు, రాజీవ్ రతన్ రాజీవ్ చ్రిపటానికి వూలమాల వేసి, వుష్పగుచ్ఛాలు వుంచి ఘనంగా నివాళులర్పించారు. అనం తరం సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. నాయకులకు మిఠాయి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధులు వి.గురునాథం, పణుకు శేషూ, కార్యదర్శులు కొరగంజి భాను, దుర్వేసుల హుస్సేన్, బోడపాటి బాబురావు, ఎస్సీసెల్ రాష్ట్ర కన్వీనర్ పొదిలి చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్ సైద్ధాంతిక దాడులను తిప్పికొట్టండి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.హరినాథరెడ్డి

తిరుపతి : ఆర్ఎస్ఎస్, బిజెపి చేస్తున్న ఆర్ఎస్ఎస్ సైద్ధాంతిక దాడులను తిప్పికొట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.హరినాథరెడ్డి కార్యకర్తలకు పిలువునిచ్చారు. ఆదివారం స్థానిక గంధమనేని శివయ్యభవన్‌లో సిపిఐ చిత్తూరు జిల్లా సమితి సభ్యులకు మూడు రోజులపాటు జరిగే రాజకీయ, సైద్ధాంతిక శిక్షణ తరగతులను హరినాథ్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌డిఏ అధికారంలోకి వచ్చిన అనంతరం దేశంలో వామపక్ష, లౌకిక శక్తులపై దాడులు పెరిగాయన్నారు. దీనిని ప్రశ్నిస్తే భౌతిక దాడులకు తెగబడుతుందన్నారు. దేశ చర్త్రిను వక్రీకరిస్తూ ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నాలు ముమ్మరం చేశారన్నారు. నేడు సోషల్ మీడియాను ఉపయోగించుకొని భావవాదం వ్యాపింప చేస్తున్నారన్నారు. ఇందులో అసత్యాలను సైతం ప్రజలు నమ్మే విధంగా కథనాలు రూపొందించి ఫేస్‌బుక్, వాట్సప్, ట్విట్టర్ వంటి వాటిలో పోస్టింగ్‌లు చేస్తున్నారని ఆరోపించారు. దేశంలోని ఉన్నత పదవుల్లో సైతం ఆర్ఎస్ఎస్ వాదులను కూర్చోబెట్టి ఉన్నత విద్యా విలువలను సైతం బిజెపి కలుషితం చేస్తోందన్నారు. విశ్వవిద్యాలయాల్లో ఆర్.ఎస్.ఎస్ మూకలకు పదవులు కల్పించి దేశంలో కుల, మతాల మధ్య గొడవలు సృష్టిస్తూ రాజకీయ లబ్దిని పొందేందుకు పావులు కదువుతున్నారన్నారు. భావజాలం మధ్య జరుగుతున్న పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు రాజకీయ, సైద్ధాంతిక అవగాహన తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తులపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవాలంటే కార్యకర్తలు చైతన్యవంతమై



ప్రజలను ఉద్యమాలవైపు తీసుకొచ్చేలా కృషి చేయాలన్నారు. కార్యకర్తలు నిరంతర దేశ, రాష్ట్ర రాజకీయాలపై అధ్యయనం చేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎ.రామానాయుడు మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో రాష్ట్ర మహాసభలు కడప నగరంలో జరుగుతున్నాయని, అలాగే మే నెలలో కేరళ రాష్ట్రంలో జాతీయ మహాసభలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ సభ్యత్వం పూర్తి చేసి అన్ని శాఖ మహాసభలు నిర్వహించాలన్నారు. మహాసభల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించాలన్నారు. ప్రజా సమస్యలపై ఎప్పటికపడు స్పందిస్తూ ఉద్యమాలు నిర్వహించాలని పిలువునిచ్చారు. అనంతరం బి.తులసేంద్ర, పివెంకటరత్నం, నాగసుబ్బారెడ్డి తదితరులు వివిధ అంశాలపై కార్యకర్తలకు బోధించారు.

నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



తిరుపతి : సమాజ సేవలో యువత భాగస్వామ్యం కావాలని కోరుతూ నవ సమాజ ఫెడరేషన్ (ఎన్ఎస్ఎఫ్) జిల్లా స్థాయి సమన్వ య సమావేశం బాలాజి కాలనీలోని ఎన్ఎస్ఎఫ్ కేంద్ర కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు నీరుగుట్టు నగేష్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రస్తుతం యువత విదేశీ సంస్కృతి మోజులో పడిపోయి మన సంస్కృతిని విస్మరిస్తూ చాలా విలువైన సమయం వృథా చేసుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రాశ్చాత్య సంస్కృతిని విడనాడి యువత సమాజ సేవలో భాగస్వామ్యమై ఒక మెరుగైన సేవా సమాజం నవ సమాజం ఏర్పాటుకు దోహదపడాలన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వం హాస్టల్స్‌లో చదివే వారికి సన్న బియ్యంతో భోజన సదుపాయాలు కల్పించాలని, అలాగే జిల్లాలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువు పూర్తయిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ప్రతి పౌరుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందివ్వాలన్నారు. ఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యఓఉలు బుక్కే సురేష్ నాయక్, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎం.డి.రఫి, రాష్ట్ర కార్యదర్శి ఈతోడు నాగార్జున, వైద్య విభాగం రాష్ట్ర కన్వీనర్ నీలా విజయభాస్కర్, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి హరీష్‌బాబు, విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ రామ్‌మోహన్, రాష్ట్ర అధికార ప్రతినిధి సందీప్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు నవీన్‌కుమార్, మహిళా అధ్యక్షురాలు లత, వెంకటేష్, గణేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ఆదిభట్ట నారాయణదాస విగ్రహానికి ఘనంగా పుష్పాంజలి

తిరుపతి : హరికథా పితామహునిగా వినుతికెక్కిన శ్రీమదజ్ఞాడ ఆదిభట్ట నారాయణదాస 153వ జయంతిని వురస్కరించుకొని తిరుపతిలోని టిటిడి శ్రీ వేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల ప్రాంగణంలోని ఆయన విగ్రహానికి ఆదివారం కళాశాల ప్రిన్సిపల్ వైవిఎస్ పద్మావతి, హరికథా విభాగాధిపతి ఎం.వి.సింహాచల శాస్త్రి వుష్పాంజలి సమర్పించారు. అనంతరం కళాశాల విద్యార్థు లు బృందగానం నిర్వహించారు. సాయత్రం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ఆధ్వర్యంలో తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో ఈ ఉత్సవాలు మొదటి రోజు ఘనంగా జరిగాయి. ఇంకా రెండు రోజులపాటు జరగనున్నా యి. నారాయణదాసవర్యులు 1864, ఆగస్టు 31వ తేదిన విజయనగరం జిల్లా అజ్జాడ గ్రామంలో శ్రీలక్ష్మీ నరసమాంబ, వేంకటచయన దంపతులకు జన్మించారు. సంగీత, సాహిత్యాల్లో బాల్యం నుంచే ఈయన అద్భుతమైన ప్రతిభాపాఠవాలు ప్రదర్శించేవారు. పోతన భాగవత పద్యాలు, ఇతర శతక పద్యాలను ఐదేళ్ల ప్రాయంలోనే అవలీలగా వల్లించేవారు. ఉపమాన ఉపమేయాలను పోషించడంలో నారాయణ దాసవర్యులు కాళిదాస మహాకవికి సమానమైనవారు. వీరు రచించిన హరికథా రచనలు, సాహిత్యగ్రంథాలు, సంగీతరూ పకాలు కవి, గాయక, పండితులకు మనోజ్ఞమైన ఆనందాన్ని కలిగించాయి. ఈయన రచించిన సావిత్రిచర్త్రి, జానకీశపథం, భక్తమార్కండేయ చర్త్రి, రుక్మిణీ కల్యాణం హరికథా వాఙ్మయంలో నాలుగు వేదాలు లాంటివి ఏకకాలంలో ఐదు విధాల లయలను ప్రదర్శించడం ఈయనకే సాటి. ఈయనకు. ఈయనకు పంచముఖేశ్వర అనే బిరుదు ఉంది. సంగీత, సాహిత్యాలను సరితూచిన త్రాసు నారాయణదాసు అని తిరుపతి వేంకటకవులు, శ్రీశ్రీ లాంటి మహానుభావులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ సంగీత కళాశాల అధ్యాపకులు, ఇతర అధికార ప్రముఖులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



వృద్ధాప్యాన్ని దూరం చేద్దాం



నేటి బాలలే రేపటి పౌరులు. అలాగే నేటి పౌరులే రేపటి పెద్దలు, వృద్ధులు! మనం విస్మరించటానికి వీల్లేని జీవన సత్యం ఇది. వయసును ఆపలేంగానీ వయసుతో పాటు మొదలయ్యే రకరకాల వ్యాధుల నుంచి.. ఆ బాధల నుంచి తప్పించుకోవటం మాత్రం చాలా వరకూ మన చేతులలో ఉన్న వ్యవహారమే. చాలామంది ముసలితనంలో జబ్బులు సహజమని నమ్ముతుంటారుగానీ నిజానికి యుక్తవయసు నుంచే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటూ..

ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకుంటే మలివయసు కూడా చక్కటి ఆరోగ్యంతో ఎంతో ఆహ్లాదంగా, హాయిగా గడచిపోతుంది. అందుకే యుక్తవయసులో చక్కటి జీవన సరళిని అలవరచుకోవటమంటే ఒక రకంగా మలివయసుకు మనం చేసే 'జీవిత బీమా' అది. అలాగే మలివయసుకు వచ్చేసరికి చాలామంది 'ఈ వయసులో వ్యాధులు సహజమే' అనుకుంటారు గానీ అది సరికాదు. నేడు మనకు అందుబాటులో ఉన్న వైద్య పరిజ్ఞానం, సదుపాయాలతో ఏ వయసులోనైనా వ్యాధులతో ఇక్కట్లు పడాల్సిన అవసరం లేదు. దీనికి కావాల్సిందల్లా.. కాస్త ముందుగా మేల్కొనటం. అందుకే మలివయసులో తరచుగా పలకరించే సమస్యలేమిటో, వీటికి నేటి వైద్యరంగం అందించే వివరాలేమిటో క్లుప్తంగా చూద్దాం.

మోకాళ్ల నొప్పులు: ఒక వయసుకు వచ్చే సరికి ఎంతోమందికి జీవితంలో నరకం చూపిస్తున్న పెద్ద సమస్య మోకాళ్ల నొప్పులు. దీనికి ప్రధానంగా మోకాలిలోని కీలు,ఎముకలు, వాటి మధ్య కదలికలు మృదువుగా ఉండేలా చూస్తుండే సున్నితమైన మృదులాస్థి పొరలు అరిగిపోవటం ముఖ్యకారణం. 55-60 ఏళ్ల వయసు తర్వాత దాదాపుగా సగానికి సగం మంది ఎదుర్కొంటున్న అతి ముఖ్యమైన సమస్య ఇది. తీవ్రమైన మోకాళ్ల నొప్పి వల్ల నడక నరకంగా తయారై కదల్లేకపోతుంటారు. దీనివల్ల శారీరక శ్రమ తగ్గి మరింత బరువు పెరగుతారు. బరువు పెరిగినకొద్దీ మోకాళ్ల నొప్పులు మరింత సతాయిస్తాయి. ఇలా ఇదో విషవలయంగా తయారవుతుంది. అందుకని పెద్దవయసులో సాధ్యమైనంత వరకూ బరువు పెరగకుండా చూసుకోవటం మంచిది.

అలాగే బరువు ఎక్కువగా ఉంటే తగ్గాలి. బరువు తగ్గితే మోకాళ్లు అరిగిపోయే ముప్పు కూడా తగ్గుతోందని 'ఫ్రేమింగ్‌హ్యామ్ ఆస్టియో ఆర్థ్రైటిస్' అధ్యయనంలో స్పష్టంగా గుర్తించారు. కొద్దిగా మోకాళ్ల నొప్పులున్నా కదలికలు మానెయ్యకూడదు, రోజువారీ ఓ మోస్తరు నడక, వ్యాయామాలు కొనసాగించాలి. ఇప్పుడు మోకాళ్ల నొప్పులకు మంచి చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నాయి. వైద్యులను సంప్రదిస్తే పరీక్షలు చేసి, సమస్య ఏ స్థాయిలో ఉంది, దీనికి ఏం చెయ్యొచ్చన్నది వివరిస్తారు. యుక్తవయసు నుంచీ చక్కటి వ్యాయామాలు చేస్తుండటం వల్ల చాలా వరకూ ఈ సమస్య దరిజేరకుండా చూసుకోవచ్చు. ఎప్పుడో వారాంతాల్లో ఒక్కసారిగా, విపరీతంగా వ్యాయామం చెయ్యటం కాకుండా.. రోజూ విడవకుండా, నిలకడగా నడక వంటి వ్యాయామాలు చెయ్యటం వల్ల మోకీలు చుట్టూ ఉండే కండరాలు బాగా బలపడతాయి. దానివల్ల భారం మొత్తం కీలే మొయ్యాల్సిన పరిస్థితి ఉండదు. ఫలితంగా కీలు అరుగుదలా తగ్గుతుంది. ఎక్కువగా గొంతికూర్చోకుండా ఉండటం, ఎత్తు మడమ చెప్పులు (హైహీల్స్) వాడకుండా ఉండటం కూడా మోకీళ్లకు మంచిది.

మలివయసు వారిని ప్రతి నిత్యం ఇబ్బందికి గురిచేసే ముఖ్యమైన సమస్య మలబద్ధకం. తగినంత శారీరక శ్రమ లేకపోవటం, దానికి తోడు సరిగా నమల లేక పీచు పదార్థాలు-కూరగాయల వంటివి బాగా తగ్గించి, నమలాల్సిన అవసరం అంతగా లేని తేలిగ్గా తినటానికి వీలైన శుద్ధి చేసిన పదార్థాలనే ఎక్కువగా తీసుకోవటం వల్ల ఈ సమస్య మరింతగా ముదురుతుంది. కాబట్టి దీనికి పరిష్కారమేమిటో మనకు తేలిగానే అర్థమవుతోంది. పీచు ఎక్కువగా ఉండే కూరగాయలు, పండ్లు, ముడి ధాన్యాల వంటివి ఎక్కువగా తినాలి. నీరు సమృద్ధిగా తాగాలి. పీచులేని, బాగా శుద్ధి చేసిన పదార్థాలు తగ్గించాలి. ముఖ్యంగా ప్రతిరోజూ మలవిసర్జన జరిగితేనే హాయిగా ఉంటుందన్న భావన నుంచి బయటపడటం అవసరం. మలవిసర్జన- రోజుకు మూడు సార్ల నుంచీ వారానికి మూడు సార్ల వరకూ... సహజమే. కాబట్టి ప్రతి రోజూ విసర్జన జరగాల్సిందేనన్న భావనతో ఆలోచనలన్నీ దానిచుట్టూనే తిప్పుకోవటం అనవసరం.

ఎముకలు విరగటం: యవ్వనంలో తెలియకుండా తిరిగేస్తాం కానీ ఒక వయసుకు వచ్చేసరికి ఎముక క్షీణత ఎక్కువగా ఉంటుంది. 45-50 ఏళ్లు దాటిన వారిలో ఎముకలు ఎండుపుల్లల్లా పెళుసుగా, బోలుగా తయారవ్వటమన్నది చాలా ఎక్కువ. ఈ ముప్పు స్త్రీలలో మరీ ఎక్కువ. దీనివల్ల చీటికీమాటికీ పడిపోవటం, ఏ చిన్న దెబ్బ తగిలినా ఎముకలు విరిగిపోవటం చాలా తరచుగా చూస్తుంటాం. పైగా ఒకసారి విరిగితే వీరిలో అంత త్వరగా అతకవు కూడా. దీంతో మొత్తానికి కదలికలు తగ్గిపోవటం, తన పని తాను చేసుకునే పరిస్థితి కూడా లేకపోవటం వంటి ఇబ్బందులు ఎదురవుతుంటాయి. ఎముక సాంద్రత తగ్గటం వల్ల వెన్నుపూసలు విరిగిపోవటం కూడా వీరిలో ఎక్కువే. అసలీ ఎముక బోలు సమస్య (ఆస్టియోపొరోసిస్) వృద్ధాప్యంలో చాలా సహజమని అంతా నమ్ముతుంటారుగానీ ఇది నిజం కాదు. ముందు నుంచీ కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే దీని బారిన పడాల్సిన అసరమే లేదు. పొగ తాగకుండా ఉండటం, క్యాల్షియం దండిగా ఉండే పదార్థాలు ఎక్కువగా తీసుకోవటంఅవసరం. మన జీవక్రియలకు తగినంత క్యాల్షియం అవసరం. మన ఆహారంలో క్యాల్షియం తగినంత లేకపోతే మన శరీరం దాన్ని ఎముకల నుంచి వెనక్కి తెచ్చుకుంటుంది. దీంతో ఎముకలు బలహీనపడతాయి. అలాగే కడుపులో బిడ్డ ఎదిగేటప్పుడు, బిడ్డకు పాలిచ్చేటప్పుడు స్త్రీ శరీరం నుంచి చాలా క్యాల్షియం బిడ్డకు వెళ్లిపోతుంది. దీంతో స్త్రీలు ఆస్టియోపొరోసిస్ బారినపడే అవకాశాలు చాలా ఎక్కువ. కాబట్టి క్యాల్షియం ఎక్కువగా ఉండే పాల పదార్థాలు, ఆకుకూరలు, సోయా, గోబీ, చేపల వంటివి తీసుకోవాలి. ఈ తీసుకున్న క్యాల్షియం ఎముకలకు పట్టేందుకు వ్యాయామం చెయ్యటం కూడా అవసరం. అలాగే కాస్త ఎండలో తిరిగితే విటమిన్-డి దక్కుతుంది, ఎముక బలానికి ఇదీ ముఖ్యమే. ఒక వయసు రాగానే అందరూ వైద్యులను సంప్రదించి ఎముక సాంద్రత పరీక్ష చేయించుకుని, ఆస్టియోపొరోసిస్ ఉంటే తగు జాగ్రత్తలు, చికిత్స తీసుకోవటం అవసరం. అలాగే బాత్రూముల్లో పడిపోకుండా నేల నునుపుగా జారిపోయేలా లేకుండా చూసుకోవటం, ఇంట్లో నడిచేటప్పుడు పరిస్థితిని బట్టి నాలుగుకోళ్ల కర్ర సాయం తీసుకోవటం, తల తిప్పు, తూలు రావటం వంటి లక్షణాలు కనబడుతుంటే తక్షణం వైద్యులకు చూపించుకుని, చికిత్స తీసుకోవటం కూడా చాలా అవసరం.


జ్ఞాపకశక్తి లోపం: వృద్ధాప్యంలో జ్ఞాపకశక్తి తగ్గేమాట కొంత వాస్తవమే అయినా ఇది అందరికీ రావాలనేం లేదు. ముఖ్యంగా తీవ్రమైన ఒత్తిడి, ఆందోళన, కుంగుబాటు వంటి సమస్యల్లో కూడా ఇలాంటి లక్షణాలు కనబడే అవకాశం లేకపోలేదు. వృద్ధాప్యంలో కుంగుబాటు (డిప్రెషన్) చాలా ఎక్కువ కూడా. కాబట్టి ఇలాంటివేమైనా ఉన్నాయేమో వైద్యులకు చూపించుకోవచ్చు. ఎంత వయసు వచ్చినా శరీరాన్నీ, మెదడునూ చురుకుగా ఉంచుకోవటం అవసరం. నిత్యం వ్యాయామం చెయ్యటం ఎంత అవసరమో మెదడుకు పదును పెడుతుండటం కూడా అంతే అవసరం. ఇందుకోసం ఎప్పుడూ ఏదో ఒక కొత్త పని, కొత్త విద్య నేర్చుకోవటానికి ప్రయత్నించటం, కొత్త పుస్తకాలు చదవటం, చదరంగం-పదకేళి-చిన్నచిన్న లెక్కలు చెయ్యటం వంటి పనుల్లో తలమునకలు కావటం మంచిది. సాంత్వన, ఏకాగ్రత పెంచే యోగ వంటి వాటిని ఆశ్రయించొచ్చు. ముఖ్యంగా- అల్జీమర్స్ వంటి కొన్నికొన్ని తీవ్ర సమస్యల్లో కనబడే మొదటి లక్షణం కూడా మతిమరుపే కాబట్టి దీన్ని నిర్లక్ష్యం చెయ్యకూడదు. ఇలా అనిపించినప్పుడు ఒక్కసారి వైద్యులతో చర్చించటం అవసరం.

మలబద్ధకం: మలివయసు వారిని ప్రతి నిత్యం ఇబ్బందికి గురిచేసే ముఖ్యమైన సమస్య మలబద్ధకం. తగినంత శారీరక శ్రమ లేకపోవటం, దానికి తోడు సరిగా నమల లేక పీచు పదార్థాలు-కూరగాయల వంటివి బాగా తగ్గించి, నమలాల్సిన అవసరం అంతగా లేని తేలిగ్గా తినటానికి వీలైన శుద్ధి చేసిన పదార్థాలనే ఎక్కువగా తీసుకోవటం వల్ల ఈ సమస్య మరింతగా ముదురుతుంది. కాబట్టి దీనికి పరిష్కారమేమిటో మనకు తేలిగానే అర్థమవుతోంది. పీచు ఎక్కువగా ఉండే కూరగాయలు, పండ్లు, ముడి ధాన్యాల వంటివి ఎక్కువగా తినాలి. నీరు సమృద్ధిగా తాగాలి. పీచులేని, బాగా శుద్ధి చేసిన పదార్థాలు తగ్గించాలి. ముఖ్యంగా ప్రతిరోజూ మలవిసర్జన జరిగితేనే హాయిగా ఉంటుందన్న భావన నుంచి బయటపడటం అవసరం. మలవిసర్జన- రోజుకు మూడు సార్ల నుంచీ వారానికి మూడు సార్ల వరకూ... సహజమే. కాబట్టి ప్రతి రోజూ విసర్జన జరగాల్సిందేనన్న భావనతో ఆలోచనలన్నీ దానిచుట్టూనే తిప్పుకోవటం అనవసరం. మలబద్ధకం ఇబ్బంది పెడుతున్నప్పుడు వైద్యులను సంప్రదిస్తే- ఆహారపరమైన మార్పులతో పాటు అవసరాన్ని బట్టి సబ్జాగింజల పొట్టు వంటి సహజమైన, నీటిలో కలుపుకొని తాగే పొడి వంటివాటినీ సిఫార్సు చేసారు, వీటితో తేలికగానే బయటపడొచ్చు.

వేధించే రుగ్మతలు: మలివయసుకు వచ్చేసరికి చాలామందిలో మధుమేహం, అధిక రక్తపోటు వంటి సమస్యలు పెరుగుతున్నాయి. యుక్తవయసు నుంచీ ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించటం ద్వారా వీటిని సాధ్యమైనంత వరకూ దరిజేరకుండా చూసుకోవచ్చుగానీ అన్నిసార్లూ వీటిని పూర్తిగా తప్పించుకోలేకపోవచ్చు. వీటిని నిర్లక్ష్యం చేస్తే గుండెజబ్బులు, పక్షవాతం వంటి రకరకాల సమస్యలు వెంటాడతాయి. కాబట్టి తరచూ పరీక్షలు చేయించుకుంటూ, చికిత్స కొనసాగిస్తూ వీటిని కచ్చితంగా అదుపులో ఉంచుకోవాలి. అలాగే మలివయసులో ఎదురయ్యే మరో పెద్ద సమస్య క్యాన్సర్. స్త్రీలలో రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లు, పురుషుల్లో ప్రోస్టేటు గ్రంథి క్యాన్సర్ల వంటివి ఎక్కువ. ఊపిరితిత్తులు, పెద్దపేగు క్యాన్సర్ల వంటివి ఇద్దరిలోనూ కనబడుతుంటాయి. కాబట్టి ఒంట్లో ఎక్కడైనా గడ్డలు రావటం, వీడకుండా దగ్గు వేధించటం, మలవిసర్జన అలవాట్లు మారిపోవటం, రక్తం కనబడటం, బరువు తగ్గిపోవటం, పుండ్లు మానకపోవటం వంటి లక్షణాలేవైనా కనబడితే వాటిని ఏమాత్రం నిర్లక్ష్యం చెయ్యకుండా వైద్యుల దృష్టికి తీసుకువెళ్లాలి. యుక్తవయసు నుంచీ పండ్లు, ఆకుకూరలు, కూరగాయల వంటి సహసిద్ధమైన ఆహారం ఎక్కువగా తీసుకోవటం, బరువు పెరగకుండా చూసుకోవటం, నిత్యం వ్యాయామం చెయ్యటం- వీటితో క్యాన్సర్‌తో సహా చాలా రుగ్మతలు, వ్యాధులు దరిజేరకుండా వృద్ధాప్యాన్ని హాయిగా ఆస్వాదించే అవకాశం ఉంటుందని గుర్తించాలి.

దృష్టి, వినికిడి లోపం: వయసుతో పాటు చూపు కొద్దిగా తగ్గటం సహజం కాబట్టి 35-40 ఏళ్ల నుంచీ దృష్టి పరీక్షలు చేయించుకుని అవసరమైతే కళ్ల అద్దాలు తీసుకోవటం మంచిది. ఒక వయసుకు రాగానే కంటిలోని కార్నియా పొర దళసరిగా తయారై, శుక్లాలు రావటం కూడా సహజం. దీనికి ఇప్పుడు- శుక్లాన్ని తొలగించి కంటిలోనే లెన్సును అమర్చే సమర్థమైన సర్జరీ పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. అలాగే ఒక వయసుకు వచ్చేసరికి వినికిడి కూడా తగ్గుతుంది. ముఖ్యంగా వృద్ధాప్యంలో అధిక పౌనఃపున్యం ఉండే ధ్వనులు సరిగా వినపడవు. చాలామంది వినికిడి తగ్గిందన్న విషయాన్ని అంగీకరించటానికే ఇష్టపడరు. ఒకవేళ దాన్ని అంగీకరించినా, వైద్యులకు చూపించుకోవటానికి ఇష్టపడరు. కానీ దీనివల్ల నలుగురిలో కలవలేకపోవటం, ఎవరేమంటారోనని చిన్నతనంగా భావిస్తుండటం, సమాజానికి దూరం కావటం, క్రమేపీ కుంగుబాటులోకి జారిపోవటం వంటి సమస్యలన్నీ బయల్దేరతాయి. కాబట్టి వినికిడి తగ్గుతోందనిపిస్తే తోసేసుకుని తిరగటం కాకుండా.. వైద్యులకు చూపించుకుని అవసరమైతే తేలికపాటి వినికిడి యంత్రాల వంటివి తీసుకోవటం ద్వారా చక్కటి సామాజిక జీవితాన్ని గడపొచ్చని గుర్తించాలి.







ఒక వయసుకు రాగానే కంటిలోని కార్నియా పొర దళసరిగా తయారై, శుక్లాలు రావటం కూడా సహజం. దీనికి ఇప్పుడు- శుక్లాన్ని తొలగించి కంటిలోనే లెన్సును అమర్చే సమర్థమైన సర్జరీ పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. అలాగే ఒక వయసుకు వచ్చేసరికి వినికిడి కూడా తగ్గుతుంది. ముఖ్యంగా వృద్ధాప్యంలో అధిక పౌనఃపున్యం ఉండే ధ్వనులు సరిగా వినపడవు. చాలామంది వినికిడి తగ్గిందన్న విషయాన్ని అంగీకరించటానికే ఇష్టపడరు. ఒకవేళ దాన్ని అంగీకరించినా, వైద్యులకు చూపించుకోవటానికి ఇష్టపడరు. కానీ దీనివల్ల నలుగురిలో కలవలేకపోవటం, ఎవరేమంటారోనని చిన్నతనంగా భావిస్తుండటం, సమాజానికి దూరం కావటం, క్రమేపీ కుంగుబాటులోకి జారిపోవటం వంటి సమస్యలన్నీ బయల్దేరతాయి. కాబట్టి వినికిడి తగ్గుతోందనిపిస్తే తోసేసుకుని తిరగటం కాకుండా.. వైద్యులకు చూపించుకుని అవసరమైతే తేలికపాటి వినికిడి యంత్రాల వంటివి తీసుకోవటం ద్వారా చక్కటి సామాజిక జీవితాన్ని గడపొచ్చని గుర్తించాలి.







హిట్టు మీద హిట్టిస్తున్న ఈ తరం దర్శకులు








సినీ పరిశ్రమలో ఎంతో మంది టాప్ దర్శకులు. అందరూ వరుస బ్లాక్ బస్టర్స్ ఇచ్చిన వారే, . మరెందరినో టాప్ హీరో లు గా మార్చిన వారే. కానీ ఇప్పుడు ఈ దర్శకులకు ఏమైంది? ఏ సినిమా చేసినా యావరేజ్ కు మించి విజయం సాధించడం లేదేంటి? అంటూ యాడ్ తలచుకోవాల్సి వస్తోంది. నిజానికి ఇది నిజమనే చెప్పాలి ప్రస్తుతం బిగ్ డైరెక్టర్స్ పరిష్టితి బాగోలేదని ఒప్పుకోవాలి.

ముందుగా ఈ తరహాలో చెప్పుకోవలసిన దర్శ కుల్లో వి వి వినాయక్ ఈయన పేరు చెబితే చాలు సుమోలు, స్కార్పియోలు ఉవ్వెత్తున పైకి లేస్తాయి. అలాంటి దర్శ కుడు ప్రస్తుతం ఏ సినిమా చేసినా ఆవరేజ్ స్థాయికి చేరుతోంది గత సంవత్సరంలో అఖిల్ సినిమా నే నిదర్శనం. చిరు ఖైదీ 150 చిత్రం అంటే తమిళ వెర్షన్ కనుక చిరు ఇమేజ్ తోడై కాసుల వర్షం కురిసింది. ఇక బిగ్గెస్ట్ దర్శ కుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ గురుంచి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. అత్తరింటికి దారేది చిత్రంతో తెలుగు సినీ చరిత్ర తిరగ రాసిన ఘనత ఈయందే. అయితే ప్రస్తుతం ఇతను దర్శకత్వం వహించిన అ..ఆ చిత్రం భారీ అంచ నాల మధ్య విదు దలయ్యి సమంత తప్పించి సినిమాలో ఏం లేదని, అల నాటి సూపర్ స్టార్ విజయనిర్మల పాత సినిమా మీనా అని ప్రేక్షకులు నిరాశ చెందడం తో చెప్పుకోతగ్గ సినిమాగా మిగల లేదు, మరో యూత్ ఫుల్ దర్శకుడు పూరి జగన్నాద్ ఈయన దర్శకత్వం వహించిన సినిమా లన్నీ యూత్‌ను ఆకర్షించేవిగా ఉం టాయి. కానీ కొత్త హీరో ఇషాన్‌ను సినీ పరిశ్రమకు పరిచయం చేస్తూ తీసిన 'రోగ్' చిత్రం ఏ తరం వారిని ఆకర్షించిందో చెప్పడం కష్టంగా మారింది. దాంతో పూరి చేసేది ఏమీలేక ప్రస్తుతం ఆవరేజ్‌గా నిలిచాడు. పల్లెటూరి వాతావరణాన్ని స్నేహి తుల సంబంధాలకు ఆత్మీయుల అనుబం దాలకు అర్థం చెప్పే దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల ఇటీవల ప్రిన్స్ మహేష్‌తో బ్రహ్మోత్సవాన్ని జరిపించాడు కానీ టైం బాగోలేక మహేష్ కెరీర్‌లో బిగ్గెస్ట్ ఫ్లాప్‌గా నిలిచిపో యింది. . . వరుణ్ తేజ్ తో నటింప చేసిన శ్రీను వైట్ల మిస్టర్ కాస్త థియేటర్స్ వద్ద బోల్తా పడింది. గుణ శేకర్ రుదమ్ర దేవి భారీ విజయాన్ని సొంతం చేసుకోలేక పోయింది. ఇక దర్శకుడు బోయపాటి శీను విష యానికి వస్తే ఇటీవల తాను తీసిన జయ జానకి నాయక కు జనాలు జై కొట్టలేక పోయారు. ఇలా చెప్పుకుంటూ పోతే అప్పటి టాప్ దర్శకుల పరిస్థితి ప్రస్తుతం యావరేజ్‌గా నడు స్తోంది. ఈ దర్శకు ల్లోని బ్లాక్ బస్టర్ చిత్రాల సత్తా తగ్గిపోయి నట్లే.... అనిపిస్తుది. ఇక అసలు విషయానికి వస్తే పైన చెప్పు కున్న ఆ తరం దర్శకులంతా ఆవరేజ్‌గా నిలు్స్తుంటే ఇప్పటి తరం నవ దర్శకులు అనిల్ రావిపూడి పటాస్, సుప్రీమ్ చిత్రాలతో ఫెయి ల్యూర్ అవుతారేమో అని భావించిన హీరో లను తన హిట్ సినిమాలతో నిలబెట్టగా, శ్రీరామ్ ఆదిత్య భలే మంచి రోజు, శమంతకమణి సినిమా లతో హిట్స్ ఇచ్చాడు, మొన్నామధ్య జిల్‌తో రాదా కృష్ణ, బెంగాల్ టైగర్, గౌతమ్ నంద లతో సంపత్ నంది, మనంతో విక్రమ్ కుమార్, గౌతమి వుత్ర శాతకర్ణితో క్రిష్, శ్రీమంతుడు, జనతా గ్యారేజ్‌లతో కొరటాల శివ, సోగ్గాడే చిన్నినా యనా, రారండడోయ్ వేడుక చూద్దాం తో కళ్యాణ్ కృష్ణ...జ కృష్ణగాడి వీర ప్రేమగాథ, లై చిత్రాలతో హనురాఘవాపుడి విజయం సాధించాడు.

ఇలా ఇంకొంత మంది నయా దర్శకులు టాప్ హీరోలతో భారీ ఆఫ్ఫర్స్ కొట్టేస్తూ తమ సినిమా కథలను పట్టలేక్కిన్చేస్తున్నారు. మన పాత తరం దర్శకులు త్రివిక్రమ్-పవన్ కళ్యాణ్, పూరి-బాలకృష్ణ పైసా వసూల్, వినాయక్- సాయిధరమ్ తేజ్ , బోయపాటి- చిరంజీవి, ఇలా పలు సినిమాలతోనైనా బ్లాక్ బస్టర్స్ ఇవ్వకపోతే మాత్రం కష్టమే అవుతుంది ప్రస్తుతం తెలుగు సినీ పరిశ్రమలో నవ దర్శ కుల హవా నడుస్తోంది. పాత సంవత్సరానికి గుడ్ బాయ్ చెప్పి న్యూ ఇయర్ కు వెల్కమ్ చెప్పినట్టు ఇలానే జరిగితే సినీ పరిశ్రమలో పాత టాప్ దర్శకులు వెలుపలికి నయా దర్శకులు లోపలి రావటం మాత్రం ఖాయం. ఆ తరం మారి ఈ తరం రావడానికి సిద్ధంగా ఉందన్న మాట.

తరాలకు అవకాశాలు ఇవ్వొచ్చు కానీ విజయాలు మాత్రం అందరూ పొందితేనే సినీ పరిశ్రమ బాగుంటుంది.. సో అల్ ది బెస్ట్ టు అల్ డైరెక్టర్స్.



దుల్కర్ సల్మాన్, సాయిపల్లవి హేయ్..పిల్లగాడ లోగోను విడుదల చేసిన శేఖర్ కమ్ముల

దుల్కర్ సల్మాన్, సాయిపల్లవి 'హేయ్..పిల్లగాడ' లోగోను విడువల చేసిన శేఖర్‌కమ్ముల ఓకే బంగారం సినిమాతో దుల్కర్‌సల్మాన్, ఇటీవల విడుదలైన సెన్సేషనల్ హిట్ అయిన 'ఫిదా'తో భానుమతిగా ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన సాయిపల్లవి తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ తెలుగులో మహానటి సావిత్రి బయోపిక్‌లో నటిస్తున్నారు. సాయిపల్లవి 'ఎంసిఎ' చిత్రంలో నటిస్తోంది. వీరిద్దరి కాంబినేషన్‌లో రూపొందిన సినిమా కలి. ఈ సినిమాను తెలుగులో లక్ష్మి చెన్నకేశవ్ ఫిలింస్ పతాకం పై 'హేయ్.. పిల్లగాడ' అనే పేరుతో ప్రముఖ సీడెడ్ డిస్ట్రిబ్యూటర్ డి.వి.కృష్ణస్వామి విడుదల చేస్తున్నారు. సమీర్ తాహిర్ దర్శకుడు. ఈ సినిమా లోగోను దర్శకుడు శేఖర్‌కమ్ముల విడుదల చేశారు. ఈ సందర్భంగా..

శేఖర్‌కమ్ముల మాట్లాడుతూ – "దుల్కర్ సల్మాన్, సాయిపల్లవి జంటగా నటించిన చిత్రం కలి. ఈ చిత్రం మళయాళం, తమిళంలో పెద్ద విజయాన్ని సాధించింది. ఈ సినిమాను తెలుగులో హే పిల్లగాడ! అనే పేరుతో విడుదల చేస్తున్నారు. తెలుగులో సినిమా పెద్ద హిట్ కావాలని కోరుకుంటూ దుల్కర్, సాయిపల్లవి సహ నిర్మాతకు అభినందన" అన్నారు.

విడుదలకు సిద్ధమవుతున్న నదియా దేవి



ప్రముఖ నటి నదియా ప్రధాన పాత్రలో రూపొందిన చిత్రం తిరుక్కువరాధకాది'. తమిళంలో పదిహేనుకోట్ల రూపాయలను వసూలు చేసిన ఈ సినిమాను వైనవి సమర్పణలో సువర్ణ పిక్చర్స్ బ్యానర్ పై తెలుగులో 'దేవి' పేరుతో విడుదల చేస్తున్నారు. సువర్ణ నిర్మాత. డి.తులసీదాస్ దర్శకుడు. పగ, ప్రతీకార నేపథ్యంలో హారర్ జోనర్‌లో ఈ సినిమా రూపొందింది. ఈ సినిమా ప్రస్తుతం తెలుగులో అనువాద కార్యక్రమాలని పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమవుతోంది. 'దృశ్యం' తర్వాత నదియా పోలీస్ పాత్రలో నటించిన చిత్రమిది. ఈ సినిమాలో నదియా పాత్ర చాలా అద్భుతంగా ఉంటుంది. దర్శకులు తులసీదాస్‌గారు సినిమాను ఆద్యంతం ఆసక్తికరంగా తెరకెక్కించారు. త్వరలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు రావడానికి సన్నాహాలు చేస్తున్నామని నిర్మాత సువర్ణ తెలిపారు. నదియా, కోవై సరళ, ఇనియా, ఆర్తి, సంగీత్, అర్చన తదితరులు నటించిన ఈ చిత్రానికి కథః మనోజ్.ఆర్, సంగీతంః ఎం.జి.శ్రీకుమార్, ఎడిటర్ః కె.శ్రీనివాస్, సినిమాటోగ్రఫీః సంజీవ్ శంకర్, నిర్మాతః సువర్ణ, దర్శకత్వంః తులసీదాస్.

విశాల్ కొత్త ఆలోచన



ప్రస్తుతం కాలం లో ఏ టికెట్ బుక్ చేయాలన్నా ఆన్ లైన్ వెతుక్కునే పరిస్థితి మనది. కానీ జీఎస్టీ వచ్చాక ఆన్ లైన్లో ఏ టికెట్ బుక్ చేసినా అదనంగా 20 రూపాయల దాకా ఛార్జీలు పడుతున్నాయి. తమిళనాట జీఎస్టీ కారణంగా అసలే టికెట్ల రేట్లు పెరగ్గా ఈ అదనవు బాదుడుకు జనాలు ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఒక టికెట్ మీద పది రూపాయలు మాత్రమే అదనవు ఛార్జ్ పడేలా నిర్మాతల మండలి తరఫున ఒక ప్రత్యేక యాప్ తీసుకొస్తున్నాడు తమిళ హీరో, నడిగర్ సంఘం కార్యదర్శి విశాల్. ఈ పది రూపాయల ఛార్జ్ పెట్టడంలో కూడా ఒక మంచి ఆలోచన లేకపోలేదు. ఇందులో కొంత మేర యాప్ మెయింటైనెన్స్ ఖర్చులకు వినియోగిస్తారు. ఈ కొంత మొత్తం నిర్మాతలకు వెళ్తుంది. ఇంకొంత రైతు సంక్షేమ నిధికి వెళ్తుంది. ఈ నిర్ణయం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. మన దగ్గర కూడా ఇలాంటి యాప్ ఒకటి వస్తే బాగుంటుంది కదా? తాను మాటల మనిషిని కాదని.. చేతల మనిషినని రుజువు చేస్తున్నాడు తెలుగువాడైన తమిళ హీరో విశాల్. నడిగర్ సంఘం కార్యదర్శి పదవి అందుకున్నాక సంఘంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాడు విశాల్. క్రికెట్ మ్యాచ్ నిర్వహించి తొమ్మిది కోట్ల రూపాయలు సమకూరేలా చేసిన విశాల్.. సంఘం భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టాడు. పేద కళాకారులకు భారీగా పెన్షన్ అందేలా చూశాడు. మరోవైపు తమిళ నిర్మా తల మండలి అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక అక్కడ కూడా తనదైన ముద్ర వేశాడు. ఇప్పటికే పైరసీకి వ్యతిరేకంగా గట్టి పోరాటం చేస్తున్న విశాల్ నిర్మాతలకు లాభం చేకూర్చే నిర్ణయాలు చేపడుతున్నాడు. తాజాగా అతను ప్రేక్షకుల్ని దృష్టిలో ఉంచుకుని ఓ మంచి నిర్ణయం తీసుకున్నాడు.

డా. యం.యస్.జి గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ 50వ జన్మదిన వేడుకలు



అత్యంత వైభవంగా జరిగిన డా. యం.యస్.జి గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ 50వ జన్మదిన వేడుకలు యం.యస్.జి మూవీ ఫేమ్ సంత్ గుర్మీత్ రామ్ రహీమ్ 50వ జన్మదిన వేడుకలు హర్యానా రాష్ట్రం, సిర్సాలో డేరా సచ్చ సౌధ ప్రాంగణంలో ఆగష్టు 15న లక్షలాది యం.యస్.జి అభిమానుల మధ్య అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుక అనంతరం కళాకారుల విన్యాసాలు, వినోద కార్యక్రమాలు, డేరా సచ్చ సౌధ చేస్తున్న సేవ కార్య క్రమాల డాక్యుమెంటరీ ప్రదర్శన తరువాత, భారీ ఆకారంగల నెమలి వాహనం పై తయారు చేసిన 5000 కిలోల (డా. యం. యస్.జి తనయ హానీ ప్రీత్ ఇన్సాన్ రూపొందించిన)మూడు రోజుల పాటు జరిగిన ఈ ఉత్సవంలో లక్షలాది మంది ప్రజలు హాజరై డా. యం.యస్.జి.కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలి పారు. పుట్టినరోజు సెలబ్రేషన్స్ తర్వాత ఆగస్ట్ 16న సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం డా. యం. యస్.జి. ముద్దుల తనయ హానీ ప్రీత్ ఇన్సాన్, డా. యం.యస్.జి ఇద్దరూ ప్రధాన పాత్రలు పోషిస్తూ రూపొందించే 'యం.యస్.జి. ఆన్‌లైన్ గురుకుల్' చిత్రం పోస్టర్‌ను విడుదల చేశారు. అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందే ఈ చిత్రం అక్టోబర్ నుండి రెగ్యులర్ షూటింగ్ జరువుకోనుంది. ఈ సందర్భంగా డా. యం.యస్.జి మాట్లాడుతూ – "ఈ రోజు ఆదర్శ వివాహాలు జరువుకున్న జంటలకు నా ఆశీర్వచనాలు. సమా జంలో కుల, మత, వర్గ బేధాలు తొలిగిపోవాలి. ఎంతో మంది కన్య లకు ఈ సమస్య వుంది ఆర్థిక సమస్య తో బాధపడుతున్న తల్లిదండ్రులకు ఈ రోజు ఆదర్శప్రాయంగా పెళ్లి చేసుకున్న ఈ యువకులు వారి కుటుంబాలలో వెలుతురు నింపుతున్నారు. ఒక నాటి చక్రవర్తి శాతకర్ణి తన తల్లి పేరే ఇంటిపేరుగా మార్చుకుని గౌతమి వుత్ర శాతకర్ణిగా మారాడు. అలాంటిది నవమాసాలు మోసి ఆడ బిడ్డకు జన్మనిచ్చిన తల్లి తన ఇంటిపేరును తనకూతురికి ఎందుకు పెట్టుకో కూడదు? ఈ ఆచారానికి ఈ రోజు శ్రీకారం చుట్టమని నా పుట్టిన రోజు సందర్భంగా మీ అందరికి నేను ప్రభోదిస్తున్నాను.

అతని వల్లే ఇదంతా



బాలీవుడ్ భామ టబు గుర్తుంది గా... తనే నండి పేరు బాలీవుడ్ దే అయినా గుర్తింపు పొందింది మాత్రం టాలీవుడ్ చిత్రాలు కూలినెంబర్ వన్, నిన్నేపెళ్లాడతా హీరోయిన్.. మీకు గుర్తుండే ఉంటుంది అయినా ఎందుకు చెప్పామో తెలుసా తను నటించక సంవత్సరాలు కానుండంతో మళ్ళీ ఇంట్రడ్యూస్ చేయాల్సి వచ్చింది ఇక అసలు విషయానికి వస్తే టబు ఈమధ్య పెళ్లిచేసుకోనున్నట్టు వార్తలు వచ్చాయి ఈ విషయం పై స్పందిస్తూ తాను పెళ్లి చేసుకోక పోవడానికి కారణం బాలీవుడ్ హీరో అజయ్ దేవగణే ప్రధాన కారణమని చెప్పుకొచ్చింది. అజయ్ తనకు పాతికేళ్లుగా తెలుసని... ఒకప్పుడు తన కజిన్ సమీర్ ఇంటిపక్కనే అజయ్ ఉండేవాడని... అప్పుడు తామంతా మంచి స్నేహితులుగా ఉండేవారమని తెలిపింది. సమీర్‌తో కలసి అజయ్ తనను ఓ కంట కనిపెడుతుండే వాడని... తాను ఎక్కడకు వెళ్లినా ఫాలో అయ్యేవాడని... వేరే అబ్బాయిలు ఎవరైనా తన వైపు చూసినా, మాట్లాడినా కొట్టేవాడని తెలిపింది. తనకు పెళ్లి కాకపోవడానికి ముమ్మాటికీ అజయే కారణమని చెప్పుకొచ్చింది. ఈ విషయాన్ని ఇప్పటికైనా ఆయన గుర్తించాలని తెలిపింది. హీరోల్లో అజయ్ అంటేనే తనకు ఎక్కువ ఇష్టమని... తనను బాగా చూసుకుం టాడని చెప్పింది. తమ ఇద్దరి మధ్య ఉన్న అనుబంధం ప్రత్యేకమైనదని తెలిపింది. ప్రస్తుతం అజయ్ దేవగణ్ సినిమా 'గోల్ మాల్ ఎగైన్'లో టబూ ఓ కీలక పాత్రలో నటి స్తోంది. మరి ఈ చిత్రం షూటింగ్ సమయంలోనైనా వీరిద్దరి మధ్య ప్రేమ చిగురిస్తుందేమో వేచి చూడాలి. కాగా, టబూకు టాలీవుడ్ మన్మథుడు నాగార్జునతో కూడా ఎఫైర్ ఉన్నట్టు ఫిల్మ్ నగర్‌లో వార్తలు గుప్పుమన్న విషయం తెల్సిందే. ఈ గుసగుసలపై వారిద్దరూ కూడా ఎన్నడూ స్పందించలేదు.




సూర్యగ్రహణం నేపథ్యంలో నేడు భూకంపాలు, సునామీకి అవకాశం: హెచ్చరించిన నిపుణులు

వాషింగ్టన్ : 1979 తరువాత సోమవారం అతిపెద్ద సూర్యగ్రహణం ఏర్పడనుండడంతో ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు తగ్గుతాయని, దీని కారణంగా టోర్నడోలు ఏర్పడడం, భూకంపాలు, సునామీలు సంభవించడం వంటి విపత్తులకు ఆస్కారం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరించారు. సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ సుమారు ఆరు గంటల పాటు సాగే గ్రహణం అమెరికా, ఐరోపా, ఆఫ్రికా దేశాల్లో మాత్రమే కనిపిస్తుంది. ఈ గ్రహణం ఏర్పడే సమయంలో ఇండియాలో రాత్రి నడుస్తుంటుంది కాబట్టి, ఇండియాలో కనిపించదు. దాని కారణంగా గ్రహణ ప్రభావం భారత్‌పై ఉండబోదు. ఇక ఈ తరహా సుదీర్ఘ గ్రహణం ఎన్నో ఏళ్ల తరువాతే కనిపించనుంది. సోమవారం కలిగే సంపూర్ణ సూర్యగ్రహణం భువిపై ఉన్న వివిధ రకాల ప్రాణాలపై ఎలాంటి ప్రభావం చూపిస్తుందోనన్న విషయమై నాసా పరిశోధనలు చేయనుంది. ఇది ఇలా ఉండగా, అమెరికాపై సూర్యగ్రహణ ప్రభావం ఇప్పటికే ప్రారంభమైనట్టు తెలుస్తోంది. పలు ప్రాంతాలను టోర్నడోలు వణికిస్తున్నాయి.

రాజీ ఫార్ములాకు ఈపీఎస్, ఓపీఎస్ ఓకే

- ఉప ముఖ్యమంత్రి పదవితో సరిపుచ్చుకోనున్న పన్నీర్‌సెల్వం
- శత్రు సంహార హోమం ప్రారంభించిన టీటీవీ దినకరన్
- త్రిచి మీటింగ్‌తో రజనీ గ్రీన్ సిగ్నల్?
- దేవుడు శాసిస్తే రాజకీయాల్లోకి వస్తానన్న రజనీ

చెన్నై : ఏఐఏడీఎంకెలో పళనిస్వామి, పన్నీర్‌సెల్వం గ్రూపుల మధ్య రాజీ ఫార్ములా ఖరారు కావడంతో ఎట్టకేలకు విలీన ప్రక్రియ కొలిక్కి వచ్చింది. ఇరు పక్షాలు అంగీకారానికి వచ్చిన మేరకు మాజీ ముఖ్యమంత్రి పన్నీర్‌సెల్వంకు ఉప ముఖ్యమంత్రి, ఆయన అనుయాయులు కొందరికి మంత్రి పదవులు దక్కనున్నాయి. మరో వైపు పార్టీ ప్రధాన కార్యదర్శి శశికళపై వేటు వేయడంతో పాటు పార్టీ నుంచి బహిష్కరించాలన్న పన్నీర్ వర్గీయుల డిమాండ్‌కు ముఖ్యమంత్రి పళనిస్వామి అంగీకరించినట్టు సమాచారం. పార్టీ ఎన్నికలు జరిగే వరకూ స్టీరింగ్ కమిటీకి పన్నీర్‌సెల్వం నేతృత్వం వహించేందుకు ఇరు పక్షాల మధ్య అంగీకారం కుదిరింది. కొద్ది కాలం పార్టీకి ఓపీఎస్, ప్రభుత్వానికి ఓపీఎస్ నాయకత్వం వహించేలా సర్దుబాటు చేసుకున్నారు.



ఏఐఏడీఎంకెలో ఇరు గ్రూపుల మధ్య ఎలాంటి రాజీ కుదిరినా ఇది ఇప్పటికే స్తంభింపచేసిన పార్టీ ఎన్నికల గుర్తును పునరుద్ధరించే అవకాశాలు మెరుగుపడతాయి. విలీనం అనంతరం పార్టీ జనరల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి శశికళను తొలగించే తీర్మానం ఆమోదిస్తారని సమాచారం. మరో వైపు ఈపీఎస్, ఓపీఎస్ గ్రూపుల మధ్య సయోధ్యకు బీజేపీ చొరవ చూపిన క్రమంలో ఈ పరిణామాలు 2019 ఎన్నికల్లో ఎన్‌డిఏకు ఉపకరించనున్నాయని భావిస్తున్నారు. తన కీలక డిమాండ్లను నెరవేర్చుకునేలా చూసుకోవడంలో విజయం సాధించిన ఏఐఏడీఎంకే చీలిక వర్గం నేత పన్నీర్ సెల్వం, తొలుత డిమాండ్ చేసినట్టుగా ముఖ్యమంత్రిగా కాకుండా ఉప ముఖ్యమంత్రి పదవికి ఓకే చెప్పినట్టు తెలుస్తోంది. త్రిల్లర్ సినిమాను తలపిస్తున్న తమిళనాడు రాజకీయాల్లో ఓపీఎస్, ఈపీఎస్ వర్గాల విలీనం దిశగా చర్చోపచర్చలు సాగుతున్న వేళ, జైలులో ఉన్న శశికళ తన పట్టును నిలుపుకునేందుకు అక్కడి నుంచే తన వర్గం నేతలకు సలహా, సూచనలు ఇస్తున్నట్టు తెలుస్తోంది. కాగా, శశికళను పార్టీ జనరల్ సెక్రటరీగా తొలగిస్తున్నట్టు ప్రకటించిన తరువాతే విలీనం విషయమై తుది ప్రకటన చేస్తామని పన్నీర్‌సెల్వం స్పష్టం చేసినట్టు సమాచారం. తనకు ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు, తన వర్గంలోని ఇద్దరు ఎమ్మెల్యేలకు కనీసం మూడు నుంచి నాలుగు మంత్రి పదవులను ఆయన డిమాండ్ చేస్తున్నారు. కొద్ది రోజుల్లో ఓ శుభవార్త చెబుతానని పన్నీర్‌సెల్వం స్వయంగా ప్రకటించారు. పళనిస్వామితో చర్చించేందుకు ఆరుగురు సభ్యులతో కమిటీని వేశామని, ఈ కమిటీ చర్చలు సాగిస్తుందని ఆయన తెలిపారు. కీలకాంశాల్లో ఓ నిర్ణయానికి వచ్చిన తరువాత రెండు వర్గాలు విలీనం అవుతాయని తెలిపారు. ఇది ఇలా ఉండగా, అన్నా డీఎంకే పార్టీలో తన పట్టు తగ్గిపోతున్న వేళ, శశికళ సలహాతో పార్టీ కార్యదర్శి టీటీవీ దినకరన్ శత్రు సంహార హోమాన్ని ప్రారంభించారు. పన్నీర్‌సెల్వం, పళనిస్వామి వర్గాలు ఒకటై, తమ కుటుంబాన్ని పక్కన పెట్టాలన్న నిర్ణయం తీసుకోవడంతో పాటు, శశికళను మరింత ఇబ్బందుల్లోకి నెట్టేలా జయలలిత మరణంపై విచారణ, జయ పోయెస్ గార్డెన్ నివాసాన్ని స్వాధీనం చేసుకోవాలని పళనిస్వామి సర్కార్ నిర్ణయించిన వేళ, ఇది మంచిది కాదని దినకరన్ రాష్ట్రంలో పేరున్న పండితులను రప్పించి, ప్రత్యేక యజ్ఞయాగాలు ప్రారంభించారు. శివగంగ జిల్లా పెరుమాళ్లు ఆలయం ఈ యాగానికి వేదికగా మారింది. ఈ యాగం పూర్తయ్యేసరికి పార్టీలో పరిస్థితులు తమ నేతకు అనుకూలంగా మారుతాయని ఆయన వర్గం నాయకులు చెబుతున్నారు. కాగా, మంగళవారం బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా తమిళనాడు పర్యటనకు రానుండగా, ఈ లోగానే ఓపీఎస్, ఈపీఎస్ వర్గాల కలయిక పూర్తవుతుందని సమాచారం.



తమిళనాట మరోసారి రజనీకాంత్ రాజకీయ రంగ ప్రవేశంపై ఊహగానాలు ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో తిరుచిలో జరగనున్న ఓ సమావేశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ భేటీ నిర్వహించేంది రజనీనో లేక ఆయన అభిమానులో కాదు. తలైవాకు అత్యంత సన్నిహితుడు, గాంధీయ మక్కళ్ ఇయక్కమ్ సంఘ నిర్వాహకుడు తమిళరువిమణియన్.

రజనీ అసలు రాజకీయాల్లోకి రావడం ఎందుకు అన్న అంశంపై ఈ భేటీలో మేధావులు, ప్రజలు చర్చించనున్నారు. 'రాజకీయాల్లోకి రావాలంటూ అభిమానులంతా డిమాండ్ చేస్తున్నారు. వారి గొంతుకను ఆయన (రజనీకాంత్)కు చేరవేసేందుకు నేను సిద్ధంగా ఉన్నా' అని తమిళరువిమణియన్ తెలిపారు. ఈ సమావేశంలో రజనీ పొలిటికల్ ఎంట్రీతో పాటు నదుల అనుసంధానం, సుపరిపాలన, అవినీతి రహిత రాష్ట్రం వంటి అంశాలపై ప్రసంగిస్తామని ఆయన వెల్లడించారు. జయలలిత మృతి అనంతరం చోటు చేసుకున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో దేవుడు శాసిస్తే రాజకీయాల్లోకి వస్తానని ముఖాముఖి భేటీలో అభిమానులతో రజనీ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి రజనీ ఎంట్రీ ఇస్తాడా? బీజేపీలో చేరతాడా? కొత్త పార్టీ పెడతాడా? ఇలా చర్చలు జరుగుతూనే ఉన్నాయి. ఈ మధ్యే డీఎంకే నిర్వహించిన ఓ భేటీలో కమల్‌తో పాల్గొన్న తరువాత ఆ అంచనాలు తార స్థాయికి చేరుకున్నాయి.

మంత్రులకు మోడీ క్లాస్



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ తన మంత్రులకు క్లాస్ తీసుకున్నారు. మంత్రులు ఇక నుంచి ఫైవ్ స్టార్ట్ హోటళ్ల బసను మానుకోవాలని, అలాగే వారి వారి మంత్రిత్వశాఖల ద్వారా అందే లబ్ధి నుంచి దూరంగా ఉండాలని కోరారు. ఆయా మంత్రిత్వశాఖలకు అనుసంధానమై ఉన్న సంస్థల కార్లను కూడా వ్యక్తిగత అవసరాల కోసం వినియోగించవద్దని సూచించారు. ప్రభుత్వం భరిస్తోందన్న కారణంతో చాలా మంది మంత్రులు ఫైవ్ స్టార్ హోటళ్లలో బస చేస్తుండడం తనను తీవ్రంగా బాధిస్తోందని మోడీ చెప్పారు. కొందరు మంత్రులు కార్యాలయాల నుంచి కూడా లబ్ధి పొందుతుండడం ఆందోళనకు గురి చేస్తోందని ఆయన చెప్పారు. వ్యక్తిగత అవసరాల కోసం ప్రభుత్వ వాహనాలను ఉపయోగించరాదని ఈ సందర్భంగా మంత్రులకు సూచించారు. అలాగే వ్యక్తిగత సిబ్బందిని కూడా తమ వ్యక్తిగత అవసరాలకు వాడుకోవద్దని ప్రధాని సూచించినట్టు తెలుస్తోంది. ఎన్నికలు దగ్గర పడుతుండడంతో తమ ప్రభుత్వంపై అవినీతి మచ్చ ఉండకూడదని భావిస్తున్న ప్రధాని ఇటువంటి జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతున్నారు.

ప్రధాని మోడీకి మమత మద్దతు



కోలకతా : ప్రధాని నరేంద్ర మోడీపై తీవ్ర విమర్శలు చేస్తూ వచ్చిన తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అనూహ్యంగా స్వరం మార్చారు. మోడీతో తనకు ఎటువంటి విభేదాలూ లేవని అన్నారు. అయితే బీజేపీ, అమిత్ షా తీరుపై ఆమె విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ వ్యవహారాల్లో అమిత్ షా జోక్యం చేసుకుంటున్నారని మమత ఆరోపించారు. దేశానికి ప్రధాని మోడీనా, అమిత్ షానా అని ఆమె ప్రశ్నించారు. 'నరేంద్ర మోడీకి నేను అనుకూలం. అమిత్ షాకు కాదు. ప్రధానిని విమర్శించాలనుకోవడం లేదు. ఆయనను ఎందుకు విమర్శించాలి. ఆయన పార్టీ ఆదేశాల ప్రకారం నడుచుకుంటారు' అని ఓ టీవీ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మమత పేర్కొన్నారు. కేంద్ర మంత్రులతో అమిత్ షా అధికారిక సమావేశం నిర్వహించడంపై స్పందిస్తూ, 'దేశంలో నెలకొన్న అధి నియంతృత్వం (సూపర్ డిక్టేటర్‌షిప్)పై అందరూ భయపడుతున్నారు. ఒక పార్టీకి చెందిన అధ్యక్షుడు.. మంత్రులతో ఎలా సమావేశమయ్యారు. ప్రధాని ఎవరు? మోడీనా, షానా' అని మమత ప్రశ్నించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయిపై మమత ప్రశంసలు కురిపించారు. బీజేపీకి చెందిన నాయకుడైనప్పటికీ ఆయన నిష్పక్షపాతంగా, సమ దృష్టితో పని చేశారని ఆమె కితాబు ఇచ్చారు. ఆయనతో కలసి పని చేసినప్పుడు ఎటువంటి సమస్యలూ ఉత్పన్నం కాలేదని వెల్లడించారు. కాగా, 2019 ఎన్నికలకు ముందు ప్రతిపక్షాలన్ని ఒక తాటిపైకి రావాలని ఆకాంక్షించారు. ఇప్పటికి ఎటువంటి కూటమీ ఏర్పడలేదని, ఇప్పుడే పని మొదలు పెట్టామని, ఆరు నెలలు ఆగాలని మమతా బెనర్జీ అన్నారు.

పాక్ పౌరసత్వం పొందిన భారతీయులు



ఇస్లామాబాద్ : పాకిస్తాన్‌లో నివసిస్తున్న పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్న భారతీయలకు పాక్ ప్రభుత్వం ఊరట కల్పించింది. ఈ మేరకు గత ఐదేళ్లలో 298 మందికి భారతీయులకు ఈ సదుపాయం కల్పించినట్లు పాక్ అధికార వర్గాలు ప్రకటించాయి. 2012 నుంచి 2017 ఏప్రిల్ 14 మధ్య కాలంలో పాక్ పౌరసత్వం జారీ చేసినట్లు పాక్ అంతర్గత వ్యవహారాల శాఖ శనివారం ప్రకటించింది. శనివారం పాకిస్తాన్ ముస్లిం లీగ్ (నవాజ్) శాసనసభ్యుడు షేక్ రోహిల్ అస్ఘర్ జాతీయ అసెంబ్లీలో అడిగిన ప్రశ్నకు అంతర్గత వ్యవహారాల శాఖ సమాధానం ఇచ్చింది. 2012లో 48 మంది భారతీయులు పాకిస్తాన్ పౌరసత్వం పొందగా, 2013లో 75 మంది, 2014లో 76 మందికి పాక్ పౌరసత్వం లభించింది. కానీ 2015లో అనూహ్యంగా 15కు పడిపోయింది. 2016లో మాత్రం 69 మంది పాక్ పౌరసత్వం పొందారు. 2017 ఏప్రిల్ 14 మరకు సుమారు 14 మందికి పాక్ ప్రభుత్వం పౌరసత్వం జారీ చేసింది. పాకిస్తాన్ పౌరసత్వం పొందడం చాలా కష్టం. కానీ అనేక దేశాల వలసదారులు అక్రమంగా నివసిస్తున్నారు, ముఖ్యంగా ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, బర్మా, భారత్ నుండి పెద్ద సంఖ్యలో వలస వెళ్లి జీవిస్తున్నారు.

ప్రధాని హత్యకు కుట్ర: పది మందికి ఉరి శిక్ష

ఢాకా : బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా హత్యకు పథకం రచించారనే ఆరోపణలపై 10 మంది ఉగ్రవాదులకు న్యాయస్థానం ఉరి శిక్ష విధించింది. మరో వ్యక్తికి జీవిత ఖైదు, మరి 9 మందికి 20 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చింది. 2000లో అప్పటి ప్రతిపక్ష నాయకురాలు షేక్ హసీనా ఎన్నికల ప్రచారంలో భాగంగా గోపాల్‌గంజ్ జిల్లాలోని ఓ కాలేజీ మైదానంలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించడానికి సభ ఏర్పాటు చేశారు. అయితే, ఆమె ప్రసంగానికి ఒక రోజు ముందు ఉగ్రవాదులు సభ ప్రాంగణ సమీపంలో 76 కేజీల బాంబును అమర్చారు. పోలీసుల తనిఖీల్లో బాంబు బయటపడింది. దీంతో హసీనా హత్యకు కుట్ర పన్నారనే ఆరోపణలపై హర్కత్ ఉల్ జీహాద్ అల్ ఇస్లామీ అధ్యక్షుడు ముఫ్తీ హన్నన్‌తో పాటు పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘటనకు సంబంధించి 8 మందిని పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించగా ఒకరు బెయిల్‌పై విడుదల అయ్యారు. మరో 15 మంది పరారీలో ఉన్నారు. ముఫ్తీ హన్నన్‌ను 2005లో అరెస్ట్ చేసి 2017 ఏప్రిల్‌లో ఉరి తీశారు. బ్రిటీష్ హైకమిషనర్‌పై గ్రెనేడ్ దాడిలో ప్రధాన నిందితుడు హన్నన్. అంతే కాదు. బాంబు దాడులకు పథక రచన చేసిన ఆరోపణలు ఆయనపై ఉన్నాయి.

యెడ్డీపై ఎఫ్‌ఐఆర్: భారీ ట్రాఫిక్ జామ్

బెంగళూరు : కర్నాటక బీజేపీ అధ్యక్షుడు బిఎస్ యెడ్యూరప్పపై ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేయడంపై మండిపడుతూ ఆ పార్టీ కార్యకర్తలు ఆదివారం బెంగళూరులో భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. రద్దీగా ఉండే మైసూర్ బ్యాంక్ సర్కిల్‌లో బీజేపీ కార్యకర్తలు నిరసన చేపట్టి రోడ్డుపై వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు. దీనితో కొంత సేపు ట్రాఫిక్ స్తంభించిపోయింది. కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని, అందులో భాగంగానే యెడ్డీపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఎఫ్ఐఆర్ నమోదు చేసిందని బీజేపీ కార్యకర్తలు ఆరోపించారు.

కేంద్ర మంత్రికి ఎంపీ భాష కౌంటర్



న్యూఢిల్లీ : జాతీయ భాష హిందీని బలవంతంగా తమపై రుద్దడం సమంజం కాదని పలు రాష్ట్రాలు నిరసనలు వ్యక్తం చేస్తుండడంతో కేంద్రం వెనక్కి తగ్గిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఓ కేంద్ర మంత్రికి, ఒడిషా ఎంపీకి మధ్య ట్విట్టర్‌లో జరిగిన సంభాషణ ఆసక్తికరంగా మారింది. ఇండియా 2022 విజన్‌లో భాగంగా ఓ సమావేశానికి హాజరు కావాలని కోరుతూ కేంద్ర మంత్రి నరేంద్ర సింగ తోమర్, బీజేడీ లోక్‌సభ ఎంపీ తథాగత శత్పథికి ట్విట్టర్ ద్వారా ఈ నెల 11న ఓ ఆహ్వానం పంపారు. అయితే, ఆ లేఖ హిందీలో ఉండడంపై శత్పథి తీవ్ర అసంతృప్తి వెళ్లగక్కారు. ఆ మరుసటి రోజే తన ట్విట్టర్ నుంచి ఒడియా భాషలో ఓ లేఖను పోస్ట్ చేశారు. 'తోమర్‌జీ నాకు హిందీ రాదు. మీరు లేఖలో ఏం రాశారో నాకు అర్థం కాలేదు' అంటూ కౌంటర్ బదులు ఇచ్చారు. 'అసలు హిందీయేతరులను హిందీ మాట్లాడాలంటూ ఎందుకు బలవంతం చేస్తున్నారు? ఇది ఇతర భాషలపై దాడి కాదా?' అని శత్పథి ఆ లేఖలో తోమర్‌ను ప్రశ్నించారు. ఒడిషా సీ కేటగరీ రాష్ట్రం కిందకు వస్తుందని ఆయన తెలియజేస్తూ, దయ చేసి లేఖను స్థానిక భాష (ఒడియా) లేదా ఆంగ్లంలో పంపాలని కేంద్ర మంత్రిని కోరారు. అధికార భాష చట్టాల ప్రకారం కేటగరీ సీ ఉన్న రాష్ట్రాల కార్యాలయాలకు లేదా అధికారికి కేంద్రం ఎలాంటి సమాచారం అయినా సరే కేవలం ఆంగ్లంలోనే పంపాల్సి ఉంటుంది. హిందీ భాషను తప్పనిసరి చేస్తూ చట్టం చేయాలని ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు ప్రయత్నించడం, వ్యతిరేక ఉద్యమాల నేపథ్యంలో వెనక్కి తగ్గడం జరుగుతూ వస్తోంది. ఈ క్రమంలో 1965లో జరిగిన అల్లర్లలో 70 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ముఖ్యంగా తమిళనాడు నుంచే ఎక్కువ వ్యతిరేకత వినిపిస్తూ వస్తోంది. కొన్నాళ్ల క్రితం మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నం చేయగా, అది ముమ్మాటికీ హిందీయేతరుల హక్కుల ఉల్లంఘనే అవుతుందని తమిళనాడు ప్రతిపక్షం డీఎంకే నిరసన వ్యక్తం చేయడంతో కేంద్రం వెనుకంజ వేసింది.

అతి నవ్వు ఆమె ఆయుష్షు తీసింది

మెక్సికో సిటీ : నవ్వు ఆయుష్షు పెంచడం మాట ఏమో గానీ మెక్సికోలో మాత్రం ఓ టీచర్ ప్రాణాలు తీసింది. బిగ్గరగా నవ్వుతూనే పై అంతస్తు నుంచి పడిపోయి ప్రాణాలు కోల్పోయింది. షారోన్ రెగోలి సిఫోర్రోనో (50) పెన్సిల్వేనియాలోని హూస్టన్ మిడిల్ స్కూల్‌లో టీచర్‌గా పని చేస్తోంది. సమ్మర్ సెలవులు కావడంతో సోమవారం తన కూతురితో ఓ స్నేహితురాలి ఇంటికి వెళ్లింది. అక్కడ సరదాగా బాల్కనీలో ఓ బెంచ్ మీద కబుర్లు చెబుతూ గడిపింది. ఇంతలో ఏం జరిగిందో తెలీదు గానీ బిగ్గరగా నవ్వడం ప్రారంభించిన ఆమె ఆ కుదుపులో వెనక్కి ఒరిగి, అదుపు తప్పి బాల్కనీ నుంచి కింద పడిపోయింది. తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మరణించింది. ఆ సమయంలో ఆమె మద్యం సేవించి ఉన్నట్లు అనుమానించినా తరువాత పరీక్షల్లో నిజం కాదని తేలింది. బాల్కనీకి రక్షణ చర్యలు లేకపోవడమే ప్రమాదానికి కారణమైందని పోలీసులు తెలిపారు.

నోట్ల రద్దు.. వాళ్లకు పెద్ద దెబ్బ: జైట్లీ



ముంబయి : పెద్ద నోట్ల చలామణీ రద్దు ఫలితాలు దేశంలో కనిపిస్తున్నాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ చెప్పారు. ముఖ్యంగా మావోయిస్టులు, జమ్ము కాశ్మీర్‌లోని వేర్పాటువాదులు నిధులు కొరతతో అల్లాడుతున్నారని, వారికి ఇది పెద్ద చెంపపెట్టు అని జైట్లీ వ్యాఖ్యానించారు. జమ్ము కాశ్మీర్‌లో నోట్ల చలామణీ రద్దు ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. నోట్ల చలామణీ రద్దుకు ముందు వేలల్లో వీధుల్లోకి వచ్చి రాళ్లు రువ్వేవారని, ఇప్పుడు ఆందోళనల్లో కనీసం 25 మంది కూడా పాల్గొనడం లేదన్నారు. మావోయిస్టులది సైతం ఇదే పరిస్థితి అని వ్యాఖ్యానించారు. భారతీయ జనతా పార్టీ మహారాష్ట్ర శాఖ అధ్యక్షుడు అశిష్ షేలర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో జైట్లీ పాల్గొని మాట్లాడారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సైతం ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. నవ భారత్ నిర్మాణమే తమ ధ్యేయమని జైట్లీ చెప్పారు. రక్షణ, గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్టు తెలిపారు. 7 నుంచి 7.5 వృద్ధి రేటు సరిపోదని జైట్లీ అంటూ, దాన్ని ఇంకా పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మూడేళ్లలో కేంద్రంలో బిజెపి సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం సాధించిన విజయాలను జైట్లీ వివరించారు.

స్పెషల్ ఫోర్స్ దళాలకు ఏసీ జాకెట్లు : మనోహర్ పారికర్



పణజీ : ఇండియన్ స్పెషల్ ఫోర్సెస్‌లోని జవాన్లకు ఎయిర్ కండిషన్డ్ జాకెట్లను అందించేందుకు ట్రయల్స్ మొదలయ్యాయని రక్షణ శాఖ మాజీ మంత్రి, గోవా ముఖ్యమంత్రి మనోహర్ పారికర్ వ్యాఖ్యానించారు. స్పెషల్ ఫోర్స్ దళాలు ఏవైనా ఆపరేషన్స్‌లో పాల్గొన్నప్పుడు, వారి శరీరాలు ఎంతో వేడెక్కిపోతుంటాయని, ఆ సమయంలో జవాన్లు చాలా అసంతృప్తిగా, అసౌకర్యంతో ఉంటారని గుర్తు చేసిన పారికర్ అట్లాంటి వేళ ఏసీ జాకెట్ ఉంటే సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులతో కలసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న పారికర్ తాను రక్షణ శాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే ఏసీ జాకెట్లపై నిర్ణయం తీసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. తేలికపాటి యుద్ధ విమానాలు తేజాస్ విషయంలో ఒకే వైఫల్యం ఉందని, వాటిల్లో కేవలం 3.5 టన్నుల బరువు ఉన్న బాంబులను అమర్చగలమని అన్నారు. ఇతర అంశాల్లో ప్రపంచంలోనే ఉత్తమ యుద్ధ విమానాలుగా చెప్పుకునే వాటి కన్నా మెరుగైన సామర్థ్యం ఉందని చెప్పుకొచ్చారు. తేజాస్ విమానాలు ఐదేళ్ల క్రితమే సిద్ధమయ్యాయని, అయితే, ఇంకా వాయు సేనలోకే చేరలేదని అన్నారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఈ విమానాలు మెరుగైన సేవలను అందించగలవని పారికర్ అన్నారు.

రాజీవ్‌కు నివాళులర్పించిన నేతలు



న్యూఢిల్లీ : మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం పలువురు నేతలు నివాళులు అర్పించారు. 73వ జయంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు ఢిల్లీలోని ఆయన సమాధి వీర్‌భూమిని సందర్శించారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ, ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, రాబర్ట్ వాద్రా కాంగ్రెస్ నేతలు, మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ రాజీవ్ సమాధికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజీవ్ గాంధీ 73వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ట్విట్టర్ ద్వారా నివాళులు అర్పించారు. గొప్ప నేత జన్మదినం సందర్భంగా ఆయన సేవలను మరోసారి గుర్తు చేసుకుందాం అని మోడీ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. తృణమూల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమార్ పలువురు నేతలు సామాజిక మాధ్యమాల ద్వారా రాజీవ్‌కు నివాళులు అర్పించారు.

రైలు ప్రమాదానికి ట్రాక్ నిర్వహణ పనులే కారణం


- రైల్వే అధికారుల అనుమానం
- డ్రైవర్‌కు తెలియకపోవడం వల్లే ఈ ఘోరం?
- నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమంటూ అధికారుల సంభాషణ
- ఉత్కళ్ ప్రమాదంపై ఆడియో క్లిప్ వైరల్

ముజఫర్‌నగర్ : పూరి– హరిద్వార్ రైలు ప్రమాదం వెనుక కారణాన్ని విశ్లేషిస్తున్న అధికారులు అనధికారిక ట్రాక్ నిర్వహణ పనులే కారణమని అనుమానిస్తున్నారు. శనివారం సాయంత్రం ముజఫర్‌నగర్ జిల్లా ఖతౌలి వద్ద ఈ రైలు ప్రమాదానికి గురైంది. 14 కోచ్‌లు పట్టాలు తప్పాయి. 23 మంది ప్రాణాలు కోల్పోగా 70 మందికి పైగా గాయపడ్డారు. ఈ ప్రమాదానికి గల కారణాలను రైల్వే విశ్లేషిస్తుండగా సీనియర్ అధికారులు మాత్రం అనధికారిక ట్రాక్ నిర్వహణ పనులే ఈ ఘటనకు కారణమని చెబుతున్నారు. ఆ ప్రాంతంలో ట్రాక్ పనులు జరుగుతున్నాయని డ్రైవర్‌కు తెలియకపోవడం వల్లే ఈ ఘోరం జరిగిందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నిర్వహణ వైఫల్యం వల్లే ఇది జరిగిందని, ప్రమాద సమయంలో ఉత్తర రైల్వేకి చెందిన సీనియర్ ఇంజనీరింగ్ అధికారులు ఘటన స్థలంలోనే ఉన్నట్టు చెబుతున్నారు. నిర్వహణ పనులు చేస్తున్న రైల్వే సిబ్బంది ట్రాక్‌పై ఎర్ర జెండా పెట్టడం కానీ, ఇతర హెచ్చరిక చర్యలు గానీ తీసుకోలేదని అంటున్నారు. ఆ సమయంలో 10–15 కిలో మీటర్ల వేగంతో వెళ్లాల్సిన రైలు ఏకంగా గంటకు 106 కిలో మీటర్ల వేగంతో ప్రయాణిస్తున్నదని పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌లో కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదంపై దర్యాప్తు ముమ్మరం చేశారు అధికారులు. ప్రమాదానికి ట్రాక్ నిర్వహణ పనులే కారణమని అనుమానాలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో ఓ ఆడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సిబ్బంది నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమంటూ ఇద్దరు అధికారులు మాట్లాడుకోవడం 15 నిమిషాల ఆ ఆడియో క్లిప్‌లో స్పష్టంగా ఉంది. ఘటనా స్థలంలో ఓ వైపు పనులు జరుగుతుండగా, అప్రమత్తంగా ఉండాల్సిన సిబ్బంది నిర్లక్ష్యం వహించారని, పెట్రోలింగ్ కూడా సరిగ్గా నిర్వహించలేదని అందులో ఓ వ్యక్తి తెలిపారు. వెల్డింగ్ పనులు చేసిన సిబ్బంది ఒక చోట పట్టా కూడా బిగించకుండానే వెళ్లిపోయారు. బహుశా అదే ప్రమాదానికి కారణమై ఉంటుంది అని అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాగే పట్టాలపై కొన్ని పరికరాలను వదిలి వెళ్లినట్లు కూడా వాళ్లు మాట్లాడుకున్నారు. అలాంటి సమయంలో కనీసం ఎర్ర జెండా అయినా వాళ్లు (సిబ్బంది) ఉంచాల్సింది అని ఆయన చెబుతుండడం గమనించవచ్చు. ఇక ఘటన బాధ్యులుగా జూనియర్ ఇంజనీర్‌తో పాటు అధికారులందరూ విచారణ ఎదుర్కొనే అవకాశం ఉందని మరో అధికారి



సూచించడం ఆ క్లిప్‌లో ఉంది. మొత్తానికి నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమన్న స్పష్టత ఇచ్చిన ఈ అధికారుల సంభాషణ వైరల్ అవుతుండగా, ఆడియో క్లిప్‌పై విచారణ చేపట్టినట్లు రైల్వే బోర్డు అధికారి మహ్మద్ జమ్‌షెడ్ తెలిపారు. పూరి నుంచి హరిద్వార్ వెళుతున్న కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ శనివారం సాయంత్రం ఉత్తర ప్రదేశ్ ముజఫర్ నగర్, ఖతౌలి వద్ద 14 బోగీలు పట్టాలు తప్పడంతో 24 మంది మృతి చెందిన విషయం తెలిసిందే.

సైనికులు కొట్టుకున్నది నిజమే



న్యూఢిల్లీ : దేశం మొత్తం స్వాతంత్ర్య సంబరాల్లో మునిగిపోయిన వేళ లడఖ్ ప్రాంతంలోని ప్యాంగాంగ్ వద్ద భారత్, చైనా సైనికులకు మధ్య చిన్నపాటి ఘర్షణ జరిగింది. ఇరు పక్షాల సైనికులు పరస్పరం ఒకరిపై ఒకరు రాళ్లు విసురుకున్నారు. భారత భూభాగంలోకి చొచ్చుకువచ్చేందుకు ప్రయత్నించిన చైనా సైనికులను ఇండియన్ ఆర్మీ దీటుగా ఎదుర్కొంది. లడఖ్ ప్రాంతంలో భారత్, చైనా సైనికుల మధ్య ఘర్షణ జరిగినట్టు ప్రభుత్వం అంగీకరించిన మరునాడే అందుకు సంబంధించిన వీడియో ఒకటి బయటకు వచ్చింది. చైనా సైనికులు రాళ్లతో భారత సైనికులపై దాడి చేస్తున్న విషయం ఈ వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. ఇరు వర్గాల సైనికుల మధ్య ఘర్షణ జరిగిన మాట వాస్తవమేనని, దీని వల్ల శాంతికి విఘాతం కలుగుతుందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రవీష్ కుమార్ పేర్కొన్నారు.

హిందీ బుల్లితెర నటుల మృతి

అహ్మదాబాద్ : హిందీలో ప్రసారం అవుతున్న 'సంకటమోచన్ మహాబలి హనుమాన్' సీరియల్‌లో నటిస్తున్న గగన్ కాంగ్, అర్జిత్ లావానియా ఆదివారం రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. 'మహాకాళి' టీవీ షో షూటింగ్‌లో పాల్గొని వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయారు

సూర్య
హైదరాబాద్
సోమవారం
21 ఆగస్టు 2017

సూర్య స్పోర్ట్స్

స్టువర్ట్ బ్రాడ్ అరుదైన ఘనత

బర్మింగ్‌హామ్ : ఇంగ్లాండ్ పేస్ బౌలర్ స్టువర్ట్ బ్రాడ్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఇంగ్లాండ్ తరవున అత్యధిక టెస్టు వికెట్లు సాధించిన రెండో బౌలర్‌గా నిలిచాడు. వెస్టిండీస్ తో ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన తొలి టెస్టులో బ్రాడ్ ఈ ఘనతను సాధించాడు. వెస్టిండీస్ ఇన్నింగ్స్‌లో బ్రాడ్ మూడు వికెట్లు సాధించి 384వ టెస్టు వికెట్ ను తన ఖాతాలో వేసుకున్నాడు. తద్వారా ఇంగ్లాండ్ మాజీ ఆల్ రౌండర్ సర్ ఇయాన్ బోథమ్ (383) రికార్డును బ్రాడ్ అధిగమించాడు. అయితే జేమ్స్ అండర్సన్ 492 వికెట్లతో తొలి స్థానంలో కొనసాగుతున్నాడు. మూడు రోజుల్లో ముగిసిన తొలి టెస్టులో ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ 209 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. ఫాలో ఆన్ ఆడిన విండీస్ తన రెండో ఇన్నింగ్స్‌లో 137 పరుగుల వద్ద ఆలౌట్ కావడంతో ఇంగ్లాండ్‌కు ఇన్నింగ్స్ విజయం లభించింది. విండీస్ ఆటగాళ్లలో ఓపెనర్ క్రెయిగ్ బ్రాత్ వైట్(40) మినహా ఎవరూ రాణించలేదు. ఇంగ్లండ్ బౌలర్లలో అండర్సన్ మూడు వికెట్లు సాధించగా, అండర్సన్, రోలాండ్ జోన్స్, మొయిన్ అలీలు తలో రెండు వికెట్లు తీశారు.

ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ 514/8 డిక్లేర్డ్.
వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్ 168 ఆలౌట్, రెండో ఇన్నింగ్స్ 137 ఆలౌట్.





శిఖర్ ధావన్
నాటౌట్ 132

ధావన్ ధూం ధాం

శ్రీలంక పర్యటనలో భారత్ అప్రతిహాస విజయ పరంపర కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా ఇప్పటికే టెస్టు సీరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసుకున్న భారత్ ఆదివారం ప్రారంభమైన వన్డేలో అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చింది. సొంతగడ్డపైనే శ్రీలంకను ఘోరంగా దెబ్బ తీసిన కోహ్లి అండ్ కో... వేంగా 9 వికెట్ల తేడాతో కైవసం చేసుకుంది. పూర్తిగా ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత ఓపెనర్ శిఖర్ ధావన్ శ్రీలంకలో వేగవంతమైన శతకం పూర్తి చేసుకున్న తొలి భారతీయ బ్యాట్స్‌మన్‌గా రికార్డులకెక్కాడు. ఈ నేపథ్యంలో మ్యాచ్ విజయంలో కీలక పాత్ర పోషించిన ధావన్ వంటిచేత్తో మ్యాచ్‌ని గెలిపించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును కైవసం చేసుకున్నాడు.

- ఫాస్టెస్ట్ శతకంతో ప్రత్యర్థికి చుక్కలు చూపిన భారత ఓపెనర్
- కేవలం 71 బంతుల్లోనే శతకం పూర్తి చేసిన వైనం
- 217 పరుగుల ఆధిక్యాన్ని కేవలం 28.5 ఓవర్లలో పూర్తి చేసిన భారత్
- ధావన్, కోహ్లిలను కట్టడి చేయడంలో తలలు పట్టుకున్న శ్రీలంక
- సొంతగడ్డపైనే మరో ఘోర పరాభవాన్ని మూటగట్టుకున్న ఆతిథ్య జట్టు
- ఐదు మ్యాచ్‌ల వన్డే సీరీస్‌లో 1-0 తేడాతో భారత్ ముందంజ
- మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్న శిఖర్ ధావన్

దంబుల్లా : సుదీర్ఘ ఫార్మాట్ నుంచి ఒక్కసారిగా వన్డేకు మారినా... తమ ప్రదర్శన అవసరానికి తగ్గట్టుగానే ఉంటుందని నిరూపించుకున్నాడు భారత్ ఓపెనర్ శిఖర్ ధావన్. ధనాధన్ ఇన్నింగ్స్‌తో ప్రత్యర్థి బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టి పరుగుల వరద పారించాడు. మరో ఓపెనర్ రోహిత్‌శర్మ తక్కువ పరుగులకే పెవిలియన్‌కు చేరిన క్రమంలో క్రీజ్‌లోకి వచ్చిన కెప్టెన్ కోహ్లి కిరాక్ షాట్లు బాదేశాడు. ఇంకేముంది దంబుల్లాలో 173 బంతుల్లోనే 220 పరుగుల వరద పారడంతో... ఆ పరుగుల తుఫానులో అభిమానులు చల్లటి వేడుక చేసుకున్నారు. భారత ఇన్నింగ్స్‌లో సాధించిన 217 పరుగుల లక్ష్యానికి గాను కేవలం 120 పరుగులు బౌండరీల ద్వారానే వచ్చేశాయి. వీరిద్దరి ధాటికి శ్రీలంక బౌలర్లకు ఏం చేయాలో పాలుపోలేదు. శిఖర్ పదునైన సిక్సర్లు.. దూకుడైన బౌండరీలకు వారి వద్ద జవాబే లేకుండా పోయింది. అతడి విధ్వంసానికి తోడు కోహ్లి అండగా నిలవడంతో ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా ఆదివారం జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో ఆతిథ్య జట్టుకు పరాజయం తప్పలేదు.

రోహిత్ మళ్లీ విఫలం

శ్రీలంకపై కోహ్లిసేన విజయ పరంపర కొనసాగించింది. తొలి వన్డేలో 217 పరుగుల లక్ష్యాన్ని ఊది పడేసింది. అద్భుతమైన విజయంతో సిరీస్‌లో ఆధిపత్య ధోరణిని ప్రదర్శించింది. తమ ముందున్న లక్ష్యం చిన్నది కావడంతో టీమిండియా పెనర్ శిఖర్ ధవన్ (132 నాటౌట్; 90 బంతుల్లో 20 ఫోర్లు, 3 సిక్స్‌లు) లంక బౌలింగ్‌ను వూచకోత కోశాడు. రోహిత్ శర్మ (4) ఐదో ఓవర్ చివరి బంతికి నాటకీయంగా రనౌట్ అయ్యాడు. అప్పటికి జట్టు స్కోరు కేవలం 23 పరుగులు ఈ నేపథ్యంలో కోహ్లితో కలిసి ధవన్ స్కోరుబోర్డును పరుగులు పెట్టించాడు.

శిఖర్ విధ్వంసం

ంో ిహా త్ నిర్ష్కవ ంణ తో క్రీజులోకి వచ్చిన సారథి విరాట్ కోహ్లి (82 నాటౌట్; 70 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్) అండతో శిఖర్ చెలరేగాడు. 36 బంతుల్లో 50 పరుగులు చేశాడు. సిక్సర్ బాది అర్ధశతకం సాధించిన అతడు ఆ తర్వాత లంక బౌలింగ్‌ను వూచకోత కోశాడు. 71 బంతుల్లోనే శతకం బాది లంకలో అత్యంత వేగంగా శతకం బాదిన భారతీయుడిగా రికార్డు సృష్టించాడు. ఆ తర్వాత భారీ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. అతడిని కట్టడి చేయడం ఎలాగో లంకేయులకు తోచలేదు. అరుదుగా వచ్చిన క్యాచ్‌లను నేలపాలు చేయడంతో ధవన్‌కు తిరుగులేకుండా పోయింది. ఇక మరోవైపు కోహ్లి నిలకడగా ఆడుతూ బంతికో పరుగు చొప్పున చేశాడు. అర్ధశతకం సాధించేంత వరకు కూల్‌గా ఉన్న కోహ్లి తర్వాత గేర్ మార్చి వరుసగా బౌండరీలు బాది గెలుపును మరింత చేరువ చేశాడు. 28.5వ బంతికి శిఖర్ బౌండరీ బాది లాంఛనం పూర్తిచేశాడు.

శ్రీలంకకు అదిరే ఆరంభం

అంతకు ముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంకకు అదిరే ఆరంభం ఇచ్చారు ఓపెనర్లు నిరోషన్ డిక్వెలా (64; 74 బంతుల్లో 8 ఫోర్లు), గుణతిలక (35; 44 బంతుల్లో 4 ఫోర్లు). ఎడాపెడా బౌండరీలు బాదేసి తొలి వికెట్‌కు 74 పరుగుల భాగస్వామ్యం అందించారు. 13.6వ బంతికి గుణతిలకను ఔట్ చేసి ఈ ప్రమాదకర జోడీని విడదీశాడు చాహల్. అయినా డిక్వెలా ఆగలేదు. ధాటిగా ఆడుతున్న కుశాల్ మెండిస్ (36; 37 బంతుల్లో 5 ఫోర్లు) సహకారంతో దూకుడు కొనసాగించాడు. వరుస బౌండరీలు బాది అర్ధశతకం సాధించాడు. మరోవైపు మెండిస్ కూడా ప్రమాదకరంగా మారాడు. ఈ దశలో డిక్వెలాను అద్భుత బంతికి వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు కేదార్ జాదవ్. అప్పుడు స్కోరు 139. ఆ తర్వాత 11 పరుగులకే మెండిస్‌ను అక్షర్ పటేల్ బౌల్డ్ చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు.

66 పరుగుల్లోపే డ్యామేజ్

మెండిస్ పెవిలియన్ చేరిన తర్వాత లంక వికెట్ల పతనం మరింత వేగం అందుకొంది. 11 పరుగుల్లోపే తరంగ (13), కపుగెదర (1), హసరంగ (2) వికెట్లు చేజార్చుకున్నారు. తరంగను జాదవ్, హసరంగను అక్షర్ ఔట్ చేశారు. కవుగెదెరను కోహ్లి అద్భుతంగా రనౌట్ చేసినప్పుడు స్కోరు 176. వరుసగా వికెట్లు పడుతున్నా సీనియర్ ఆటగాడు ఏంజెలో మాథ్యూస్ (36 నాటౌట్; 50 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) ఒంటరి పోరాటం సాగించాడు. అతడికి సహచరుల అండ లభించలేదు. చాపకింద నీరులా అతడు పరుగులు చేస్తున్నా పెరీరా (0), సందకాన్ (5), మలింగ (8), ఫెర్నాండో (0)ను బౌలర్లు పెవిలియన్‌కు పంపించడంతో లంక 43.2 ఓవర్లకు 216కు పరిమితం ఆలౌటయ్యింది. బౌలింగ్‌లో అక్షర్ పటేల్ (3/34) అదరగొట్టాడు. కేదార్ జాదవ్, యజువేంద్ర చాహల్, జస్ప్రీత్ బుమ్రా తలో రెండు వికెట్లు తీశారు.

స్కోరు వివరాలు

శ్రీలంక : నిరోషన్ డిక్‌విల్లా ఎల్బీడబ్ల్యు బి కేదార్ జాదవ్ 64, దనుష్క గుణరత్నే సి రాహుల్ బి ఛావల్ 35, కుశాల్ మెండీస్ బి అక్షర్ పటేల్ 36, ఉపుల్ తరంగా సి ధావన్ బి కేదార్ జాదవ్ 13, ఏంజిలో మ్యాథ్యూస్ నాటౌట్ 36, ఛమర కపుగదెర రనౌట్ (కోహ్లి) 1, వానిదు హసరంగ సి కేదార్‌జాదవ్ బి అక్షర్‌పటేల్ 2, థిసారా పెరెరా బి బుమ్రా 0, లక్షన్ సండకన్ ఎల్బీడబ్ల్యు బి అక్షర్ పటేల్ 5, లసిత్ మలింగా స్టంప్ ధోనీ బి ఛాహల్ 8, విశ్వ ఫెర్నాండో బి బుమ్రా 0. ***అదనం-16. మొత్తం : (43.2 ఓవర్లలో ఆలౌట్) 216.***

వికెట్ల పతనం : 1-74 దనుష్క గుణతికల, 2-139 నిరోషన్ డిక్‌విల్లా, 3-150 కుశాల్ మెండీస్, 4-166 ఉపుల్ తరంగా, 5-169 ఛమర కపుగదెర, 6-176 వనిదు హసరంగ, 7-178 థిసారా పెరేరా, 8-187 లక్షన్ సండకన్, 9-209 లసిత్ మలింగా, 10-216 విశ్వ ఫెర్నాండో.

బౌలింగ్ : భువనేశ్వర్‌కుమార్ 6-0-33-0, హార్ధిక్ పటేల్ 6-0-35-0, జస్ప్రీత్ బుమ్రా 6.2-0-22-2, యుజ్వేంద్ర ఛాహల్ 10-0-60-2, కేదార్ జాదవ్ 5-0-26-2, అక్షర్ పటేల్ 10-0-34-3.

భారత్ : రోహిత్‌శర్మ రనౌట్ (కపుగదెర) 4, శిఖర్ ధావన్ నాటౌట్ 132, విరాట్ కోహ్లి నాటౌట్ 82. ***అదనం-2. మొత్తం : (28.5 ఓవర్లలో 1 వికెట్ నష్టానికి) 220.***

వికెట్ల పతనం : 1-23 రోహిత్‌శర్మ. ***బౌలింగ్ :*** లసిత్ మలింగా 8-0-52-0, విశ్వ ఫెర్నాండో 6-0-43-0, ఏంజిలో మ్యాథ్యూస్ 2-0-9-0, థిసారా పెరెరా 2-0-18-0, లక్షన్ సండకన్ 6-0-63-0, వనిదు హసరంగన 4.5-0-35-0.



దనుష్క గుణరత్నే (35) ఔట్ అయిన తీరు



కుశాల్ మెండిస్ (36)ను స్టంప్ ఔట్ చేస్తున్న ధోనీ



బంతిని ఎదుర్కొనేందుకు నిరోషన్ డిక్‌విల్లా (64) అవస్థలు



వికెట్ తీసిన సందర్భంలో బుమ్రాతో కలిసి సంబరాలు చేసుకుంటున్న టీమిండియా ఆటగాళ్లు

71 బంతుల్లో ధావనం శతకం

53 బంతుల్లో కోహ్లి అర్ధ శతకం

దంబుల్లా : శ్రీలంక పర్యటనలో భాగంగా జరుగుతున్న వన్డే సీరిస్‌లోని తొలి వన్డే మ్యాచ్ ఆదివారం నాడు ఇక్కడి దంబుల్లా మైదానంలో జరిగింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత జట్టు నిర్ణయం మేరకు ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్దే శించిన 217 పరుగుల లక్ష్యాన్ని టీమిండి యా అలవోకగా పూర్తిచేసి 9 వికెట్ల తేడాతో సూపర్ విక్టరీ కొట్టింది. ఈ విజయంలో ప్రధాన పాత్ర పోషించిన భారత జట్టు ఓపెనర్ శిఖర్ ధవన్ (106; 90 బంతుల్లో 20 ఫో ర్లు, 3 సిక్స్‌లు) ఆతిథ్య జట్టుకు చుక్కలు చూపించాడు. ఈ మ్యాచ్‌లో కేవలం 71 బంతుల్లోనే శతకం బాదేసిన ధావన్ ఓ మె రుగైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. శ్రీలంకలో అత్యంత వేగంగా శతకం బాదిన భారతీయుడిగా ధావన్ చరిత్రకెక్కాడు. 88 పరుగుల వద్ద ధవన్ మూడు బౌం డరీలు బాది తనదైన శైలిలో శతకం సాధిం చాడు. అ త ౕ డ ి ద ూ క ు డ ు న ు ఎలా నిలువరించాలో శ్రీలంక బౌలర్లు అర్థం కాక తలలు పట్టుకున్నారు. తొలి 50 పరుగులను 36 బంతుల్లో పూర్తి చేసిన ధవన్ తర్వాతి 50 పరుగులను మరో 35 బంతుల్లోనే పూర్తి చేశాడు. ధవన్‌కు సహకారం అందించిన కెప్టెన్ విరాట్ కోహ్లి (56; 53 బంతుల్లో 7 ఫోర్లు) భారీ షాట్లకు పోకుండా చక్కగా స్ట్రైక్ రొటేట్ చేస్తూ అర్ధశతకం చేశాడు.



శ్రీలంకలో మొక్కను నాటిన కోహ్లి, అనుష్క

సోషల్ మీడియాలో వైరల్ అయిన ఫోటో

శ్రీలంక : ప్రేమికులుగా ప్రచారంలో ఉన్న విరాట్ కోహ్లి, అనుష్క శర్మల జంట ఎక్కడ కనిపించినా, ఏం చేసినా అభిమానులకు అది విశేషమే. ఆ విశేషం మీడియాలో, సోషల్ మీడియాలో కూడా దుమారం రేపుతుంది. సాధారణంగా వీరిద్దరు క్లబ్‌లు, పబ్‌లకు వెల్లినప్పటి ఫోటోలే ఎక్కువగా ప్రచారంలో ఉంటాయి. కానీ ఇటీవలి కాలంలో వృద్ధాశ్రమాన్ని సందర్శించిన సందర్భంలోనివి, అనాధాశ్రమాన్ని సందర్శించిన సందర్భంలోని ఫోటోలు గాని బాగా ప్రచారంలోకి వస్తున్నాయి. అదే క్రమంలో తాజాగా ఈ జంట శ్రీలంకలోని అలియా రిసార్ట్ అండ్ స్పాలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా తీసిన ఫోటోలను ఫ్యాన్స్ క్లబ్ సోషల్‌మీడియాలో పోస్ట్ చేసింది. దీంతో అవి కాస్త మీడియాలో వెరల్‌గా మారింది. ప్రస్తుతం శ్రీలంక పర్యటనలో ఉన్న భారత జట్టు కెప్టెన్ విరాట్ కోహ్లిని కలిసేందుకు అక్కడకు వెళ్లిన అనుష్క... పర్యావరణ పరిరక్షణ అంశానికి మద్దతు తెలుపుతూ మొక్కలు నాటడం పలువురికి స్పూర్తిదాయకంగా మారాయి.



'నా మద్దతు అందరికీ ఉంటుంది'

ముంబై : టీమిండియాకు తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ అన్నారు. టీం సరైనా ప్రదర్శన చేసినా.. లేక ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయిన తన మద్దతు మాత్రం ఉంటుందని ఆయన తెలిపారు. ఐడీబీఐ లైఫ్ ఇన్సురెన్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఇక్కడ హాఫ్ మారథాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సచిన్ జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. భారత జట్టుకు నా మద్దతూ ఎల్లప్పుడు ఉంటుంది. అది వురుషుల జట్టైనా, మహిళల జట్టైనా అందులో ఎలాంటి మార్పు ఉండదు. మా శుభాకాంక్షలు ఎల్లవేళల మీ వెంట ఉంటాయి. కొన్నిసార్లు జట్టు అంచనాలను అందుకోలేకపోయినా మా వైఖరీలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదు. నేను ఎల్లప్పుడు మీతోనే ఉన్నానని భావిస్తూ ఉంటానని ఆయన స్పష్టం చేశారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044